# ప్రజాబలం

RNI No.TELTEL/2005/16755

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers



హైదరాబాద్ 3 ఆగస్ట్ 2025 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:54


## శ్రమదానంలో పాల్గొన్న మీనాక్షి నటరాజన్

### జోగిపేట లోని నెహ్రూ మెమోరియల్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 02 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అందోల్ –జోగిపేట మున్సిపాలిటీ పట్టణంలో ఏఐసిసి, అధ్యక్షురాలు రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి, మీనాక్షి నటరాజన్,01 08 2025, నాడు జనహిత పాదయాత్రలో పాల్గొని అందోల్ నియోజకవర్గంలోని సంఘపేట ఎక్స్ రోడ్ నుండి, జోగిపేట పార్టీ కార్యాలయం వరకు పాదయాత్ర చేసిన ఆమె, రాత్రి జోగిపేటలోనె బస చేసి ఈరోజు ఉదయం 02 08 2025, నాడు, జోగిపేటలోని నెహ్రూ మెమోరియల్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఏఐసీసీ, తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి, అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, గార్లతో కలిసి, శ్రమదానంలో పాల్గొన్న, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, డిగ్రీ కాలేజీలోని పరిసరాలను, విద్యార్థులు, సిబ్బంది, (ఎన్ ఎస్ యు ఐ) యూత్ కాంగ్రెస్ స్థానిక నాయకులతో కలిసి, శ్రమదానంతో పాటు, మొక్కలు నాటిన మీనాక్షి నటరాజన్, మరియు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర్ రాజనర్సింహ, కలిసి మొక్కలు నాటారు, ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ, కాలేజీలో మౌలిక సదుపాయాల కల్పనకు, కృషి చేస్తామని, విద్యార్థులకు తెలిపిన మంత్రి దామోదర్ రాజనర్సింహ....

## హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన త్రిష దామోదర్




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 02 (ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా: జనహిత పాదయాత్ర శ్రమదానం మరియు కార్యకర్తల సమావేశ కార్యక్రమాలకు, వేలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన, కాంగ్రెస్ కార్యకర్తలకు, మహిళలకు, సీనియర్ పార్టీ నాయకులకు, యూత్ కాంగ్రెస్( ఎన్ ఎస్ యు ఐ ) సోషల్ మీడియా మిత్రులందరికీ,, మీ ఆధార అభిమానాలు, ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు...

## ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉంది

**11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించడంలేదు**

**దేశంలో సామాజిక న్యాయం, దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ**

**దేశానికి మార్గదర్శనం కోసం మనుసింఘ్వీ నేతృత్వంలో సదస్సు నిర్వహించడం గొప్పవిషయం**



న్యూ ఢిల్లీ ఆగష్టు 2 స్వాతంత్ర్య సాధన కోసమే కాంగ్రెస్ పార్టీ ఏర్పాటైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆంగ్లేయులను దేశం నుంచి పారద్రోలి దేశానికి స్వాతంత్ర్యం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ప్రశంసించారు. ఢిల్లీలోజరుగుతున్న కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. రెండు చెంప దెబ్బలు కొట్టయినా వక్ర మార్గంలో ఉన్న నేతలను దారిలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోందని పేర్కొన్నారు. బిజెపి, బిఆర్ఎస్, జెడి, బిజెపి, ఆర్‌జెడి, టిఎంసి, డిఎంకె, అన్నాడిఎంకెతో ఏ పార్టీ అయినా స్వాత్రంత్యం తరువాతే వచ్చాయని తెలియజేశారు. దేశంలో సామాజిక న్యాయం, దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో? ఓడితే ఇంట్లో కూర్చుంటాయని, ఎన్నికల్లో ఓడినా, గెలిచినా ప్రజల మధ్యే ఉన్న పార్టీ కాంగ్రెస్ అని రేవంత్ రెడ్డి కొనియాడారు.ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించడంలేదని, దేశానికి మార్గదర్శనం కోసం మనుసింఘ్వీ నేతృత్వంలో సదస్సు నిర్వహించడం గొప్పవిషయమన్నారు. సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శలు చేస్తున్నారని, 140 ఏళ్ల క్రితమే ప్రజల స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ కదం తొక్కిందన్నారు. ఆంగ్లేయులను ఓడించి దేశ స్వాతంత్ర్యానికి కాంగ్రెస్ కృషి చేసిందని తెలియజేశారు. దేశం నుంచి తీవ్రవాదులను పారద్రోలేందుకు దివంగత ప్రధాని ఇందిరా గాంధీ కృషి చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దేశం కోసం మహాత్మా గాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ అమరులయ్యారని ప్రశంసించారు. యుపిఎ 1 సమయంలో సోనియా గాంధీని ప్రధాని కావాలని అందరూ కోరారని, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారన్నారు.





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** కృష్ణా నదిపై సాగునీటి ప్రాజెక్టుల గురించి సమీక్ష చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. పాలమూరు రంగారెడ్డి మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పైన సమీక్షించిన ఉపముఖ్యమంత్రి.

ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, తూడి మేఘారెడ్డి, కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, యెన్నం శ్రీనివాస రెడ్డి, ప్రాజెక్టు సీఈ విజయ భాస్కర్ రెడ్డి తదితరులు.

పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఉద్దండాపూర్ వరకు పొడిగించడంతోపాటు నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని అధికారులు ఆదేశించిన ఉపముఖ్యమంత్రి

## అందోల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో సమావేశం

### ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం

### మంత్రి దామోదర రాజనర్సింహ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 02 (ప్రజాబలం సంగారెడ్డి జిల్లా :** జనహిత పాదయాత్రలో భాగంగా, అందోల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో, 02 8 2025, నాడు ఉదయం 11,గంటలకు సంగుపేట, లక్ష్మీ గార్డెన్స్ లో, సమావేశమైన( ఏఐసీసీ ) తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, (టిపిసిసి )అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ, పాల్గొని నియోజకవర్గంలోని ముఖ్య నాయకుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్యకర్తలకు అండగా ఉంటామని, భరోసా కల్పించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలు, కార్యకర్తల దగ్గర ఉండాలని సూచించారు, ప్రభుత్వం అమలు చేస్తున్న, అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు, 42% బీసీ రిజర్వేషన్లను, అమలుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నామన్నారు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు,( సీఎంఆర్ఎఫ్ ) (ఎల్ వో సి )ల ద్వారా, లబ్ధి పొందిన వారి వివరాలు, ఇందిరమ్మ కమిటీ, గ్రామ కమిటీలు, నిరంతరం లబ్ధిదారులతో, సంబంధాలు పెంచుకోవాలన్నారు , ఎస్సీ, వర్గీకరణ ను సాధించామని, ఎస్సీ,వర్గీకరణ ఫలితాలు , ప్రజలకు అందుతున్నాయని, స్థానిక సంస్థల ఎన్నికల్లో, కార్యకర్తలు సమన్వయం చేసుకొని, మంచి ఫలితాలు సాధించాలని దిశ నిర్దేశం చేశారు,



ఈ కార్యక్రమంలో ఎంపీ,సురేష్ షెట్కర్,ఎమ్మెల్యే,డాక్టర్,సంజీవరెడ్డి, మాజీ మంత్రి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, కాట శ్రీనివాస్ గౌడ్,త్రిష,రాజనర్సింహ, చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఉజ్వల్ రెడ్డి, ఆవుల రాజిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు అంజయ్య, సుహాసిని రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్ పాల్గొన్నారు......

## మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్

### మంత్రిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశం

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ ఆగష్టు 2: మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్ ఇచ్చింది. మంత్రిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు దాఖలు చేసిన పరువు నష్టం కేసులో కోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఫోన్ ట్యాంపింగ్, డ్రగ్స్, టాలీవుడ్ హీరోయిన్ సమంత విడాకుల వ్యవహారంలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు కేటీఆర్ కోర్టును ఆశ్రయించారు. కేటీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి సురేఖపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులను నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రాథమిక సాక్ష్యాలను పరిశీలించిన నేపథ్యంలో నిందితురాలు కొండా సురేఖపై ఆగస్టు 21లోగా క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితురాలికి నోటీసు జారీ చేయాలని స్పష్టం చేసింది. కేటీఆర్‌పైన మంత్రి నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ కేటీఆర్ తరఫున న్యాయవాది వాదనలతో కోర్టు ఏకీభవించింది. ఫిర్యాదుతోపాటు సాక్ష్యుల వాంగ్మూలాలు, డాక్యుమెంట్స్‌ను పరిశీలించిన తర్వాత ఆదేశాలు జారీ చేసింది.

ప్రజాబలం

3 ఆగస్ట్ 2025 ఆదివారం

# మేము ఇందిరమ్మ ఇంటికి అర్హులము కాదా



**ప్రజాబలం కొల్చారం మండలం ఆగస్టు 2.** :-తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని ప్రకటించింది. కానీ కొల్చారం మండల పరిధిలోని అప్పాజీ పల్లి గ్రామంలో అధికార పార్టీకి చెందిన గ్రామ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేము చెప్పిన వారికే ఇల్లు ఇప్పిస్తాం అంటూ ఒంటెద్దు పోకడ పోతున్నారు. గ్రామానికి చెందిన కన్నెబోయిన వినోద మాట్లాడుతూ మా భర్త 10 సంవత్సరాల క్రితం చనిపోయినాడని తనకు ముగ్గురు పిల్లలు అని గత ఐదు సంవత్సరాల క్రితం ఇల్లు కూలిపోవడంతో బతుకుదెరువు కోసం హైదరాబాదు వెళ్లి కూలి నాలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. ఇంకా ఎన్నేళ్లు పట్నం బతుకు బ్రతకగలం మాకు వ్యవసాయం ఆస్తిపాస్తులు ఏమీ లేవు ప్రభుత్వం పక్కా ఇల్లు ఇస్తుంది అంటే దరఖాస్తు పెట్టుకున్నాం ఇటీవల పంచాయతీ కార్యాలయంలో ప్రకటించిన జాబితాలో పేరు వచ్చింది. కానీ మాకు ఇల్లు రాకుండా అధికార పార్టీకి చెందిన గ్రామ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీలోని కొంతమంది మాకు ఇల్లు రాకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరు

# ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమావేశమైన రైతు కమిషన్.

**చెరువులు, కుంటల పరిరక్షణ, గ్రౌండ్ వాటర్ పెంపుకు చేపట్టాల్సిన అంశాలపై చర్చించిన కమిషన్.**

**రైతు కమిషన్ ఆధ్వర్యంలో త్వరలో సమావేశం ఏర్పాటు..**

**సమావేశానికి హాజరుకావాలని మంత్రిని కోరిన కమిషన్**

**సమగ్ర పాలసీ తోనే చెరువులు, కుంటల అభివృద్ధి.**



రాష్ట్ర సచివాయలంలో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో రైతు కమిషన్ భేటీ అయ్యింది. ఈ భేటీలో కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, గడుగు గంగాధర్, భవానీ రెడ్డి వున్నారు. ఇప్పటి వరకు రైతు కమిషన్ చేసిన కార్యక్రమాలను వివరించడంతో పాటు రాష్ట్రంలో చెరువులు, కుంటల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై మంత్రికి కమిషన్ సూచనలు చేసింది. మైనర్ ఇరిగేషన్ కింద ఉన్న చెరువులు, కుంటల పరిరక్షణకు వెంటనే నీటి నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేయాలనీ చెప్పింది. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కూడా నీటి సంఘాలు వున్న అంశాన్ని గుర్తుచేసింది. గ్రామీణ స్థాయిలో రైతులు సంఘటితమై చెరువులను కాపాడుకునే వారని, ఐతే గత పదేండ్ల కాలంలో రాష్ట్రంలో ఉన్న చెరువులు కుంటలు అన్యాక్రాంతమయ్యాయని వివరించింది. కొన్ని చోట్ల కబ్జాదారులు ఆక్రమించి లే ఔట్లు వేయడం, వాటర్ బాడీస్ కు వచ్చే క్యాచ్ మెంట్ ఏరియాల్లో భారీగా కాల్వలు దెబ్బతినడం, మాయమవడం జరిగాయని వివరించింది. ఐతే ప్రధానంగా చెరువులు కుచించుకపోవడం, గ్రౌండ్ వాటర్ లెవల్స్ పడిపోవడం జరిగిందని వివరించింది. రాష్ట్రంలో చెరువులు కాపాడుకుపడానికి సమగ్రమైన పాలసీ ఉండాలని రైతు కమిషన్ తెలిపింది. ఆ పాలసీని కమిషన్ తయారు చేయనున్నట్లు వివరించింది. నిపుణులతో పాలసీ కి సంబంధించి ప్రసెంటేషన్ మీటింగ్ త్వరలో కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు.. ఆ సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరుకావాలని కమిషన్ కోరింది. కమిషన్ ఆహ్వానం కు మంత్రి ఉత్తమ్ సానుకూలంగా స్పందించినట్లు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# యాంటీ లార్వా కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలి కమిషనర్ ఆర్.వి. కర్ణన్





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, ఆగస్టు 02 నగర వాసులు ఆనారోగ్య పాలు కాకుండా యాంటీ లార్వా కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కూకట్‌పల్లి జోన్ పరిధిలోని అల్వాల్ సర్కిల్‌లో గల భూ లక్ష్మీనగర్, మచ్చబొల్లారం, భూదేవి నగర్ ప్రాంతాలలో మాన్సూన్ శానిటేషన్, యాంటీ లార్వా (ALOs) కార్యక్రమాలను కమిషనర్ పరిశీలించారు. నగర వాసులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కోకుండా చర్యలు మరింత ముమ్మరంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కమిషనర్ నివాసితుల తో మాట్లాడి, చెత్త సేకరణ, యాంటీ లార్వా చర్యలు, కాలనీలో ఎదురవుతున్న ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే పరిష్కారం జరగేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వారం రోజుల్లోగా చర్యా నివేదిక (%ూూ=%) సమర్పించాలన్నారు.

వల్నరబుల్ పాయింట్ల వద్ద పేరుకుపోయిన చెత్త లేదా భవన నిర్మాణ వ్యర్థాలు ఉంటే, వాటిని వెంటనే వాట్సాప్ నంబర్ 81259 66586 కు ఫోటో ద్వారా పంపితే తక్షణమే పరిష్కారం చేస్తామని తెలిపారు. దీనిపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి రోజు క్షేత్రస్థాయిలో అధికారులు ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకుని తక్షణ పరిష్కారం అందించాలన్నారు.

కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ.ఎం అండ్ హెచ్ ఓ, ఎస్.డబ్ల్యూ.ఎం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం సహకరించకపోయినా ఇందిరమ్మ ఇండ్లు ఆగవు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ :- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత క్లిష్టంగా ఉన్నాకూడా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనకు అనుగుణంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడలేదని, కేంద్రం అనేక నిబంధనలతో కొర్రీలు వేస్తోందన్నారు. ఒక్కో ఇంటికి గ్రామీణ ప్రాంతాల్లో రూ. 72 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 1.52 లక్షలు కేంద్రం ఇస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం రూ. 5లక్షలు ఇస్తుందని తెలిపారు. కేంద్రం నుంచి అరకొర సహాయంపై ఆధారపడకుండానే రాష్ట్రంలో అనుకున్న ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. కేంద్రం సూచించిన విధంగా రీసర్వే కూడా చేపట్టామని ఇది తుది దశలో ఉందన్నారు. వాస్తవానికి లబ్దిదారుల ఎంపికలో కేంద్ర నిబంధనల కంటే రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలే పకడ్బందీగా ఉన్నాయన్నారు.

ఇండ్ల నిర్మాణ పనులు కూడా ఆశించిన స్థాయిలో పురోగతిలో ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఒక దశ దిశ లేకుండా గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిందని వీటిలో చాలా వరకు అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నాయని కనీస వసతులు కూడా లేవని అన్నారు. వీటన్నింటికీ అవసరమైన మరమ్మతులు చేపట్టి లబ్ధిదారులకు కేటాయించబోతున్నామని తెలిపారు. భూ భారతికి సంబంధించి వచ్చిన దరఖాస్తుల్లో ప్రధానంగా సాదాబైనామాలకు సంబందించినవే ఉన్నాయని ఈ అంశం హైకోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పురాగానే పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్దం చేసి ఉంచామన్నారు.

## తెలంగాణ చరిత్ర, ఉద్యమం, కళలపై పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి పిఎ, డిప్యూటీ తహశీల్దార్ డాక్టర్ పైళ్ల నవీన్‌రెడ్డి రచించిన తెలంగాణ చరిత్ర, ఉద్యమం, కళలు మరియు సాహిత్యం ఐదవ ఎడిషన్‌ను మంత్రిగారు ఆవిష్కరించారు. పుస్తక రచయిత నవీన్ రెడ్డిని ఈ సందర్భంగా మంత్రి గారు అభినందించారు. మూస పద్దతిని వదిలి సరికొత్త ఆలోచనా విధానంతో ప్రస్తుత పోటీ పరీక్షలకు అనుగుణంగా పుస్తకాన్ని రచించడం అభినందనీయమన్నారు

# రైటాఫ్ భారాన్ని భరించేదెవరు?

దేశంలో 2014 తర్వాత ప్రభుత్వ రంగ బ్యాంకులలో పారు బాకీలు పేరుకుపోతున్నాయి. బ్యాంకులలో మొండి బకాయిలను రాబట్టడంలో కేంద్ర ప్రభుత్వం, రిజర్వు బ్యాంకు మీనమేషాలు లెక్కిస్తున్నవి. ప్రభుత్వాధినేతల అండదండలతో కార్పొరేట్ వర్గాలు, సంపన్నులు బ్యాంకుల నుంచి తీసుకున్న వేలకోట్ల రూపాయలు తిరిగి చెల్లించకపోవడంతో మొండి బకాయిలుగా మారుతున్నాయి. అటువంటి వారిపై కఠినచర్యలు తీసుకోవడానికి బ్యాంకు అధికారులు వెనుకాడుతున్నారు. గత పది సంవత్సరాల బిజెపి ప్రభుత్వ పరిపాలన కాలం లో రూ. 12 లక్షల కోట్లకు పైగా మొండి బకాయిలను రద్దు (రైటాఫ్) చేసినట్లు ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి రాజ్యసభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు రుణాల రైటాప్‌కు సంబంధించి లిఖితపూర్వక సమాధానం ఇచ్చాడు. గత పది సంవత్సరాల కాలంలో 2015 -16 నుండి 2024-25 వరకు ప్రభుత్వ రంగ బ్యాంకులు 12,08,828 కోట్ల రూపాయల పారు బాకీలను రైటాఫ్ చేశాయని తెలిపారు. యుపిఎ 1 (2004- 2009), యుపిఎ -2 (2009- 2014) పరిపాలనా కాలంలో ప్రభుత్వరంగ బ్యాంకులు రూ. 1.58,994 కోట్ల మొండి బకాయిలను రైటాఫ్ చేసినట్లు వివిధ గణాంకాలు చెబుతున్నాయి. బిజెపి పరిపాలనా కాలంలో 2014 2024 వరకు ఏకంగా రూ. 12.08 లక్షల కోట్ల పారుబాకీలను రద్దు చేసినట్లు స్వయంగా ఆర్థిక శాఖ సహాయ మంత్రి పార్లమెంటులో వెల్లడించడం జరిగింది. యుపిఎ పరిపాలనా కాలంలో మొండిబకాయిల రద్దు (రైటాప్)తో పోల్చితే మోడీ హయాంలో బడా కార్పొరేట్లు, అత్యంత సంపన్నులకు భారీ స్థాయిలో బ్యాంకు రుణాలు రద్దు (రైటాప్) కావడం నివ్వెరపరుస్తోంది. ప్రభుత్వంలోని పెద్దలకు, కార్పోరేట్ సంపన్నులకు మధ్యనున్న అవినాభావ సంబంధాలే పెద్ద మొత్తంలో పారుబాకీల రద్దుకు కారణమనే కోణంలో విమర్శలున్నాయి.బ్యాంకుల నుండి రుణాలు తీసుకున్న కంపెనీలు, వ్యక్తులు ఆ రుణాలను తిరిగి చెల్లించకపోతే వాటిని బ్యాంకులు మొండి బకాయి (జిఎన్‌పిఎ) లుగా మార్చుతాయి. స్థూల ఎన్‌పిఎ అంటే బ్యాంకులలో చెల్లించని అప్పుల మొత్తాన్ని సూచించడానికి ఉపయోగించే పదం. ఇది నిరర్థక రుణాలుగా వర్గీకరించబడుతుంది. నాలుగేళ్ల కాలవ్యవధి దాటిన ఎన్‌పిఎలను బ్యాంకులు రద్దు (రైటాఫ్) చేసి బ్యాంకుల బ్యాలెన్స్ షీట్‌ల నుంచి తీసివేస్తాయి. బ్యాంకులు మొండి బకాయిలను రైటాఫ్ చేసిన ప్రతిసారి రుణాలను పూర్తిగా రద్దు చేసినట్లు కాదని వాటిని తిరిగి వసూలు చేయడానికి బ్యాంకులు వివిధ పద్ధతుల ద్వారా ప్రయత్నించి వసూలు చేస్తాయని ఆర్థిక మంత్రులు వల్లే వేయటం పరిపాటిగా మారిపోయింది. వివిధ ఆర్థిక సంవత్సరాలలో రికవరీ అయిన పారు బకాయిల మొత్తం చాలా తక్కువ మొత్తాలలోనే ఉంటున్నది. వివిధ నివేదికల ప్రకారం రైటాఫ్ చేయబడిన బకాయిల రికవరీ 16 శాతానికి లోపునే ఉంటోంది. ఆర్‌బిఐ డేటా ప్రకారం 2014 తర్వాత బడా కార్పొరేట్లు, అపర కుబేరులు బ్యాంకులకు రుణాలను ఎగవేయటం స్పష్టంగా కనబడుతోంది. నీరవ్ మోడీ, విజయ్ మాల్యా, లలిత్ మోడీ, మోహిల్ చోక్సి బ్యాంకులను నిండా ముంచి విదేశాలకు పారిపోతున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహించినట్లు విమర్శలు ఉన్నాయి. నేటికీ వారిని తిరిగి దేశానికి రప్పించడంలో ప్రభుత్వ చర్యలు నిరాశాజనకంగా ఉన్నాయి. దేశంలో ఆర్థిక నేరానికి పాల్పడి లండన్ పారిపోయిన విజయ్ మాల్యా ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను దేశం విడిచి వెళ్లే ముందు అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీకి చెప్పి వెళ్లినట్లు ఆరోపించాడు. పార్లమెంటులోనే జైట్లీని కలిసి తన ప్రయాణంపై సమాచారం ఇచ్చినట్లు విజయ్‌మాల్యా పేర్కొనడం సర్వత్ర చర్చకు దారితీసింది.

అనిల్ అంబానీ బ్యాంకు రుణాలకు సంబంధించి ఇటీవల వెలుగులోకి వచ్చిన కథనాలు బ్యాంకింగ్ వ్యవస్థనే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకుల నుంచి తీసుకున్న వేలకోట్ల రూపాయలు మొండి బకాయిలుగా మారిపోయిన వైనం, అనిల్ అంబానీ కంపెనీలు బ్యాంకులను మోసగించిన పరిస్థితి దిగ్భ్రాంతి కలిగిస్తోంది. అనిల్ అంబానీకి సంబంధించిన ఆర్ కామ్, రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థలు 2015 నుంచి ఎస్‌బిఐ, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, యెస్ బ్యాంక్‌ల నుంచి తప్పుడు ధ్రువపత్రాలతో వేలకోట్ల రూపాయల రుణాలు పొందినట్లు వివిధ కథనాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వం ఇప్పుడే నిద్రలేచినట్లుగా నటిస్తూ అనిల్ అంబానీ సంస్థలపై ఇడి దాడులతో విషయాన్ని పక్కదారి పట్టిస్తోందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. సంపన్నుల నుంచి మొండి బకాయిలను వసూలు చేయడంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఉద్దీపన పేరుతో పలు రాయితీలను ఇస్తోంది. పెట్టుబడులను పెంచడమనే సాకుతో 2019లో కార్పొరేట్ పన్నును 30% నుంచి 22 శాతానికి తగ్గించింది. ప్రభుత్వ చర్యలతో పారిశ్రామిక పెట్టుబడులలో ఏమాత్రం పురోగతి లేదు. కార్పొరేట్ పన్ను రాయితీతో కేంద్ర ప్రభుత్వం 1.84 లక్షల కోట్ల రూపాయలను నష్టపోయింది. ఏటా సగటున లక్ష కోట్లకు పైగా సంపన్నుల, ఎగవేతదారుల మొండి బకాయిలను రైటాఫ్ చేసుకుంటూపోతోన్న ప్రభుత్వం, అన్నదాతల బ్యాంకు రుణ బకాయిలపై దృష్టి పెట్టకపోవడం దారుణమైన పరిణామం. బిజెపి ప్రభుత్వం గడచిన పదేళ్లలో ఒక్కసారైనా బ్యాంకులలో రైతు రుణాలను మాఫీ చేసిన దాఖలాలు లేవు. దేశంలో అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు, చీడపీడలు, దిగుబడులు పడిపోవడం, కూలీల ఖర్చు పెరిగిపోవడం, పండిన పంటలకు గిట్టుబాటు ధర లభించకపోవడం లాంటి పరిస్థితులతో వ్యవసాయదారులు తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలవుతున్నారు. రుణభారంతో వేలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) గణాంకాల ప్రకారం 2021లో 10,281, 2022లో 11,290 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రైతుల పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతోన్న క్రమంలో బిజెపి ప్రభుత్వానికి దేశవ్యాప్తంగా రైతులను రుణ విముక్తులను చేయాలనే ఆలోచన రావడం లేదు. 2008లో యుపిఎ- 1 పాలనా కాలంలో సోనియా గాంధీ చొరవతో దేశవ్యాప్తంగా రైతుల రుణమాఫీ జరిగింది. ఆనాడు సుమారు 71 వేల కోట్ల రూపాయలతో రైతులను రుణ విముక్తులను చేయడం జరిగింది. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని వాగ్దానంతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ దిశలో చేసిన ప్రయత్నాలు శూన్యం. సామాన్య, మధ్యతరగతి ప్రజల సొమ్ముతోనే వ్యాపారంచేసే బ్యాంకులు వారికి రుణం కావాలంటే రకరకాల కాగితాలు, షూరిటీలు అడిగి పలు పర్యాయాలు తమ చుట్టూ తిప్పుకొని కొద్దిపాటి రుణాలు మంజూరు చేస్తున్నవి. కార్పొరేట్ పెట్టుబడిదారులకు రాజకీయ ప్రాబల్యంతో పిలిచి మరీ రుణాలు కట్టబెడుతున్నాయి.ఇవి సక్రమంగా వసూలు కాకపోవడంతో లక్షల కోట్ల రూపాయలు ప్రభుత్వ అండదండలతో రైటాఫ్ చేస్తూ వారి పేర్లను కనీసం బయట పెట్టలేకపోతున్నాయి. ప్రజల నుంచి డిపాజిట్ల రూపంలో సేకరించిన డబ్బును కార్పొరేట్ వర్గాలకు పందేరం వేస్తున్న బ్యాంకులు తిరిగి వాటిని వసూలు చేసుకోలేక రద్దు చేస్తుండటంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పేద, మధ్యతరగతి ప్రజలు బ్యాంకుల నుంచి తాము తీసుకున్న కొద్దిపాటి రుణానికి సంబంధించి ఒకటి, రెండు ఇఎంఐలు కట్టకపోతే వారి పేర్లను రచ్చ చేయడం నిత్యం జరిగే పని. మొండి బకాయిలు భారీగా పెరిగిపోవడం, లక్షల కోట్ల రూపాయలు రైటాఫ్ చేయడం వంటి కారణాల వల్ల ప్రభుత్వ రంగ బ్యాంకుల ఆర్థిక పరిస్థితి నానాటికీ దిగజారిపోయి సంక్షోభంలో కూరుకుపోతున్నాయి. బ్యాంకులు తమ నష్టాలను పూడ్చుకునేందుకు రకరకాల మార్గాలను ఎంచుకుంటున్నాయి. బ్యాంకులు కొత్తగా జారీ చేసే రుణాల మీద వడ్డీ రేట్లు పెంచుతున్నాయి. పొదుపు డిపాజిట్ల మీద వడ్డీ రేట్లు తగ్గిస్తున్నాయి. ఖాతాదారుల ఖాతాల నుంచి వివిధ చార్జీల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. వాస్తవంగా వివిధ కంపెనీలు లాభాలు సాధిస్తున్నప్పటికీ దివాలా తీసినట్లు తమ ఖాతా పుస్తకాలలో చూపి బ్యాంకులకు రుణాలు ఎగవేస్తూ, మరలా కొత్త కంపెనీల పేరుతో వందల కోట్ల రూపాయలను రుణాలుగా పొందుతున్నారు.

# లిక్కర్ లింక్స్

## విజయవాడ టూ దుబాయ్..,వయా ముంబై

విజయవాడ, ఆగస్టు 2, ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ ను దర్యాప్తు చేస్తున్న సిట్ బృందం దుబాయ్, ముంబైలకూ వెళ్లినట్లుగా తెలుస్తోంది. దుబాయ్ లో లిక్కర్ స్కామ్ నిందితులు షెల్టర్ తీసుకున్నారు. అదే సమయంలో అక్కడికి పెద్ద ఎత్తున మనీ లాండరింగ్ చేసినట్లుగా గుర్తించారు. వాటి ఆధారాలతో పాటు అక్కడ నిందితులు ఏం చేస్తున్నారో పూర్తి సమాచారం తెలుసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. అదే సమయంలో షెల్ కంపెనీల ద్వారా మనీ లాండరింగ్ కు పాల్పడినట్లుగా గుర్తించారు. ఆ షెల్ కంపెనీల ఆచూకీ, డైరక్టర్ల వివరాలు.. వాటి గురించి పూర్తి సమాచారం సేకరించేందుకు ఓ టీం ముంబై వెళ్లింది. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల సహకారంతో మొత్తం నగదు చెలామణి గుట్టును సిట్ టీములు బయటకు లాగుతున్నాయి. మరో వైపు దర్యాప్తు కీలక దశకు చేరుకోవడంతో.. డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకు..సిట్ దర్యాప్తు బృందం పురోగతిని వివరించింది. తాజాగా బయటపడిన ఆధారాలు.. ఇంకా సోదాలు చేయాల్సిన ప్రాంతాలతో పాటు..మరో పది రోజుల్లో దాఖలు చేయాల్సిన అదనపు చార్జిషీటు గురించి కూడా చర్చించినట్లుగా తెలుస్తోంది. మరో నలుగురు పాత్ర బయటపడిందని.. వారిపై పక్కా ఆధారాలు ఉన్నాయని వారిని ఈ స్కామ్‌లో బలంగా చూపిస్తూ అదనపు చార్జిషీటు దాఖలుచేయాల్సిన అంశంపై చర్చించారు. ఈ అంశంలో ఎలాంటి చిన్న ఆధారాన్ని వదిలి పెట్టకుండా దర్యాప్తు చేయాలని.. సూత్రధారుల్ని కూడా అరెస్టు చేయాలని భావిస్తున్నారు. మరో పది రోజుల్లో దాఖలు చేయబోతున్న అదనపు చార్జిషీట్ లో ఉండబోయే నలుగురు కీలక వ్యక్తులు ఎవరన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పేరు ఎక్కువగా ప్రచారంలోకి వస్తోంది. కారణం ఏదైనా లిక్కర్ స్కామ్ పై ఆయన ఎక్కువగా మాట్లాడటం లేదు. చాలా మంది వైసీపీ నేతలు జైలుకెళ్తున్నారు. వారిని జగన్ వెళ్లి పరామర్శిస్తున్నారు కానీ లిక్కర్ కేసులో అరెస్టు అయిన వారిని మాత్రం పరామర్శించేందుకు వెళ్లడం లేదు. తనకు అత్యంత సన్నిహితులు అయిన మిథున్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి లాంటి వాళ్లు అరెస్టు అయినా వారిని పరామర్శించేందుకు జగన్ వెళ్లకపోవడం అందర్నీ ఆశ్చర్య పరుస్తోంది. ఈ లిక్కర్ కేసులో తన పేరు కూడా వినిపిస్తూండటం వల్లనే జగన్ వెళ్లడం లేదని చెబుతున్నారు. జగన్ అరెస్టు ప్రచారం కారమంగా ఇప్పటికే తన లీగల్ టీమ్ ను అప్రమత్తం చేసినట్లుగా తెలుస్తోంది. చార్జిషీటులో ఇప్పటికే తనపేరు ప్రస్తావించారు. కానీ ఇంకా నిందితుడిగా చేర్చలేదు. ఇలా నిందితుడిగా చేర్చిన వెంటనే ముందస్తు బెయిల్ పిటిషన్లు.. క్వాష్ పిటిషన్లు వేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నట్లుగా చెబుతున్నారు. జగన్ ను నిందితుడిగా చేర్చినా అరెస్టు చేసే అవకాశాలు ఉండవు. ఇతర నిందితులకు.. అన్ని రకాల న్యాయపరమైన అవకాశాలు కల్పించినట్లే జగన్ కూడా సుప్రీంకోర్టు వరకూ వెళ్లే అవకాశాలు కల్పించిన తర్వాతనే అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు. మొత్తంగా వచ్చే పది రోజుల్లో.. లిక్కర్ స్కామ్‌లో సంచలన పరిణామాలు ఉండబోతున్నాయని ఏపీలో గట్టిగా ప్రచారం జరుగుతోంది.

కసిరెడ్డి కంటతడి

పీ లిక్కర్ స్కామ్ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డి కోర్టులో సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ ఫాం హౌస్ లో దొరికిన నగదుకు తనకు సంబంధం లేదని, కావాలని తనపై ఆరోపణలు చేస్తన్నారని అన్నారు. వెంటనే న్యాయస్థానం ఆ దొరికిన కరెన్సీ నోట్ల నెంబర్లను నోట్ చేయాలని కూడా రాజ్ కేసిరెడ్డి చెప్పారు. విజయవాడ న్యాయమూర్తి ఎదుట రాజ్ కేసిరెడ్డి కంటతడి పెట్టుకన్నారు. తనది కాని డబ్బును తనదేనంటూ సిట్ అధికారులు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తనకు సంబంధం లేకపోయినా తనకు అంటగట్టే ప్రయత్నం చేస్తూ తనకు బెయిల్ రాకుండా చేసేందుకు సిట్ అధికారులు చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే ఈ రకమైన ఆరోపణలకు దిగుతున్నారని కూడా రాజ్ కేసిరెడ్డి న్యాయమూర్తికి విన్నవించుకున్నారు. దీంతో న్యాయమూర్తి వెంటనే ఆ నోట్లకు సంబంధించి వీడియోలు, ఫొటోలు తీయాలని సిట్ అధికారులను ఆదేశించారు.

# ఫేస్ రికగ్నైజేషన్ కెమెరాలు

ఏలూరు, ఆగస్టు 2, పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన పాత నేరస్థులను పట్టుకునేందుకు ఏలూరు జిల్లా పోలీసులు ఒక కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చారు. నేరస్థులను గుర్తించేందుకు నగరంలో పలు ప్రాంతాల్లో ఫేస్‌రికగ్నిషన్ ఫీచర్ కలిగిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరా కంటపడిన పాత నేరస్థులు ఇట్టే పోలీసులకు దొరికి పోతున్నారు. నగరంలో ఏర్పాటు చేసిన కెమెరాలకు పాత నేరస్థుల ఫోటోలతో పాటు డేటాను యాడ్ చేసి ఉండడంతో.. నిందితులు ఆ కెమెరా ముందుకు వచ్చినప్పుడు పేస్‌రికగ్నిస్ ద్వారా వాళ్లను గుర్తుపట్టి ఆ కెమెరాలు వెంటనే పోలీసు కమాండ్ కంట్రోల్ రూంకు సమాచారం అందిస్తుంది. దీంతో, పోలీసులు అప్రమత్తమై ఆ ప్రదేశానికి వెళ్లి పాత నేరస్థులను అదుపులోకి తీసుకుంటున్నారు. ఇలానే 24 కేసుల్లో నిందితుడిగా ఉన్న కాకినాడ జిల్లాకు చెందిన పల్లి లక్ష్మణ్‌కుమార్ అనే పాత నేరస్థుడు పోలీసులకు పట్టుబడ్డాడు.కాకినాడ జిల్లాకు చెందిన పల్లి లక్ష్మణ్‌కుమార్‌పై ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఇంటి దొంగతనాలు, ఇతర దొంగతనాలు కలిసి మొత్తం 24 పైగా కేసులు ఉన్నాయి. అయితే జిల్లాలో తనపై కేసులు పెరిగిపోవడంతో పోలీసుల నుంచి తప్పించుకునేందుకు లక్ష్మన్ ఏలూరు జిల్లాకు షిఫ్ట్ అయ్యాడు. గత కొన్ని రోజులుగా అక్కడే ఉంటున్నాడు. ఈ క్రమంలో లక్ష్మణ్ ఒక రోజు పని నిమిత్తం ఏలూరు రైల్వే స్టేషన్‌కు పరిసరాల్లోకి వెళ్లాడు. అక్కడ ఉన్న కెమెరాలు లక్ష్మణ్‌ను గుర్తించి వెంటనే ఏలూరు కమాండ్ కంట్రోల్‌రూంకు సమాచారం అందించాయి. దీంతో పోలీసులు వెంటనే అక్కడికి ఒక కానిస్టేబుల్‌ను పంపించారు. అయితే లక్ష్మణ్ అక్కడ కనిపించలేదు.. దీంతో తమ దగ్గర ఉన్న ఫోన్ నెంబర్‌తో లక్ష్మణ్‌కు ఫోన్ చేసి అడగ్గా అతను మొదట పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినా.. తర్వాత ఏలూరు ఉన్నట్టు తెలిపాడు. దీంతో ఫోన్ సిగ్నల్ ఆధారంగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# మైనింగ్ కు బ్రేక్...

నెల్లూరు, ఆగస్టు 2, నెల్లూరు తెలుగుదేశం పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తీసుకున్న నిర్ణయం రాజకీయమేనని అంటున్నారు. ఇకపై తాను మైనింగ్ నుంచి పూర్తిగా తప్పుకుంటున్నానని వేమిరెడ్డి ప్రకటించారు. క్వార్జ్ ఫ్యాక్టరీ నిర్మాణ ఆలోచన విరమించుకుంటున్నానని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. తనకు మైనింగ్ చేసే ఉద్దేశ్యమే లేదన్నారు. అలాగే క్వార్జ్ ఫ్యాక్టరీ నిర్మాణం చేయాలన్న ఆలోచనను కూడా విరమించుకుంటున్నట్లు తెలిపారు. నెల్లూరు జిల్లాలో బలమైన నేతగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆవిర్భవించారు. 2019 ఎన్నికలకు ముందే జగన్ పార్టీలో ఆయన చేరి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. తర్వాత 2019 నుంచి 2024 వరకూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైసీపీలో కీలకంగానే వ్యవహరించారు.రైతన్నలకు ఒకే రోజు తీపికబురు సేవా కార్యక్రమాలతో... వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సేవా కార్యక్రమాలతో నెల్లూరు జిల్లా ప్రజలకు అందరికీ సుపరిచితులు. ఆయన నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో తాను ఎంపీ కాకముందు నుంచే తాగునీటి పథకాలను ప్రారంభించారు. గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించేవారు. వీపీఆర్ ఫౌండేషన్ పేరుతో ఆయన సేవా కార్యక్రమాలను నిర్వహించుతూ వచ్చారు. కానీ 2019కి ముందు ఆయనకు రాజకీయాల్లోకి రావాలని గుబులు రేగి వైసీపీలో చేరి రాజ్యసభకు ఎన్నికయ్యారు. అయితే 2019 నుంచి 2024 వరకూ నెల్లూరు జిల్లా వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి పొసిగేది కాదు. దీంతో గ్యాప్ పెరిగింది. దీంతో పాటు తాను కోరిన స్థానాలు ఇవ్వకపోవడంతో ఆయన వైసీపీని వీడి టీడీపీలో చేరారు. తెలుగుదేశం పార్టీలో చేరి 2024 లో నెల్లూరు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోవూరు ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు.అయితే ఆయన మీద పదే పదే మైనింగ్ ఆరోపణలు వస్తున్నాయి. సొంత పార్టీ నేతలతో పాటు ప్రత్యర్థిపార్టీ నేతలు కూడా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పై సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుండటం ఆయనను కలసి వేసిందంటున్నారు ప్రతిపక్షాలకు, స్వపక్షంలోని తనకు వ్యతిరేకులైన వారికి అవకాశమివ్వకూడదని పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మైనింగ్ చేయకూడదని నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు. ఇన్నాళ్లు సేవా కార్యక్రమాలతో మంచి పేరు సంపాదించుకున్న తమ కుటుంబం ఇలా అక్రమ వ్యాపారాలు పేరిట తాము బద్నాం కావడం ఇష్టం లేక ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు.

# లారీ, వ్యాన్ ఢీ ఇద్దరు మృతి



ఏలూరు ఇసుక లారీని వెనుకగా వస్తున్న కోళ్ల వ్యాన్ ఢీకొన్న ఘటనలో వ్యాన్ లో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు వారితోపాటు మరొక వ్యక్తి గాయాల పాలయ్యాడు ఈ ఘటన ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్హెచ్ 16 జాతీయ రహదారిలో లైన్ గోపాలపురం వంతెనపై శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఘటన స్థలానికి చేరుకున్న భీమడోలు సిఐ విల్సన్ ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్ వివరాలు సేకరించారు. క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# ఉత్తరాంధ్ర వెలుగులు.

విశాఖపట్టణం, ఆగస్టు2, ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ విమానాశ్రయానికి ముహూర్తం ఖరారయింది. 2026లోనే ఈ విమానాశ్రయం నుంచి విమానాల రాకపోకలు ప్రారంభించేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రిగా ఇదే ప్రాంతానికి చెందిన యువ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ఉండటంతో ఇక ఈ పనులు అనుకున్న సమయానికి పూర్తి చేయడానికి అధికారులు రేయింబవళ్లు కష్టపడుతున్నారు. మంత్రి ఇలాకాలో అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తి చేసి వీలయితే ప్రధాని నరేంద్ర మోదీ చేత ప్రారంభించాలన్న ఆలోచనలో ఉన్నారు. విజయనగరం జిల్లా భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి.అయితే విశాఖపట్నం ఎయిర్ పోర్టు కు ప్రత్యామ్నాయంగా ఈ భోగాపురం విమానాశ్రయం రూపుదిద్దుకోవడం, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుగా మారడంతో విమానల సంఖ్య కూడా భారీగా పెరిగే అవకాశముంది. ఇతరదేశాలకు వెళ్లాలంటే ప్రస్తుతం హైదరాబాద్, ఢిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరుకు వచ్చివెళ్లాల్సిఉంది.కానీ ఇకపై ఈ విమానాశ్రయం నుంచి రద్దీని బట్టి నేరుగా ఇతరదేశాలకు విమానాలను ప్రయివేటు సంస్థలు నడిపే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేరు.దీనివల్లసమయం తగ్గడంతో పాటు ప్రయాణ ఖర్చు కూడా తగ్గుతుందని చెబుతున్నారు. ఇక భోగాపురం విమానాశ్రయం పనులు వేగంగా పూర్తి కావస్తుండటంతో ఆచుట్టు పక్కల ప్రాంతాల్లో భూముల ధరలకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి... అక్కడ భూములు కొనుగోలు చేయలేని పరిస్థితి. అనేక రియల్ ఎస్టేట్ సంస్థలు వెలిశాయి. వెంచర్లు వేయడంతో చకచక అమ్ముడుపోయాయి. దీంతో పాటు తే భోగాపురం విమానాశ్రయం రాకతో చుట్టుపక్కల ప్రాంతాలు కూడా అంతే వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఏపీ స్కూబా డైవింగ్ సంస్థకు చింతపల్లి తీరంలో టూరిజం కాటేజీలను కేటాయించారు. ఈ మేరకు కాటేజీల పునర్నిర్మాణం జరుగుతోంది. నాలుగున్నర ఎకరాల్లో దీనిని చేపట్టారు. ఏపీ ప్రభుత్వం పర్యాటక శాఖకు 80 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ 80 ఎకరాల భూమిలో.. ఒబెరాయ్ సంస్థకు 40 ఎకరాలు.. మై కేర్ సంస్థకు 40 ఎకరాలు చొప్పున ఇచ్చారు. వీటికి తోడుగా ఫైవ్ స్టార్ హోటల్స్ కూడా రానున్నాయి. భోగాపురం, భీమిలి మండలాల్లో ఏర్పాటు అవుతున్నాయి. జీఎంఆర్ సంస్థ 500 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ఆనుకుని ఫైవ్ స్టార్ హోటల్ నిర్మించనుంది.వంద కోట్ల రూపాయలతో ఓ ప్రైవేట్ బీచ్ ఫ్రంట్ రిసార్ట్ నిర్మాణం కూడా మొదలైంది.

దాదాపుగా రూ.150 కోట్లతో ఎయిర్‌పోర్ట్ దగ్గర కన్వెన్షన్ సెంటర్ కూడా ఏర్పాటు కానుంది. ఇప్పటికే తాజ్ హోటల్‌ను భీమిలి మండలంలో నిర్మించాలని నిర్ణయించడంతో ఇక ఇక్కడ అభివద్ధిని ఆపడంఎవరి తరమూ కాదు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు ఒకవైపు 16వ జాతీయ రహదారి ఉండటం, మరోవైపు అందమైన, అందర్నీ ఆకట్టుకునే సముద్రతీరం కూడా ఉండటంతో అదనపు ఆకర్షణగా మారనుంది. వీఎంఆర్‌డీఏతో పాటు ప్రభుత్వ శాఖలు ప్రయాణికులు సులువుగా చేరుకోవడానికి వీలుగా పదిహేను లింక్ రోడ్లు కూడా నిర్మించనున్నారు. విశాఖపట్నం తీర రోడ్డును కూడా ఆరు వరుసలుగా విస్తరించాలని భావిస్తున్నారు.దీంతో పాటు భోగాపురం విమానాశ్రయం దగ్గర వంద ఎకరాల్లో ఐటీ కంపెనీ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది ప్రభుత్వం. భోగాపురంతో పాటుగా ఆనందపురం, భీమిలి, పూసపాటిరేగ, తగరపువలస వంటి ప్రాంతాల్లో టౌన్‌షిప్‌ల నిర్మాణానికి రియల్టర్లు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందడనడంలో అతిశయోక్తి లేదు.

# కమలం పట్టుకోనున్నవెల్లంపల్లి

విజయవాడ, ఆగస్టు2, ఏపీలోరాజకీయాలు ఆసక్తిగా మారుతున్నాయి. రోజుకో మలుపు తిరుగుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలహీనం చేసేందుకు కూటమి ప్రయత్నిస్తోంది. అయితే ఎట్టి పరిస్థితుల్లో 2029 ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తోంది. ఒకవైపు మద్యం కుంభకోణానికి సంబంధించి అరెస్టులు జరుగుతున్నాయి. ఇంకోవైపు జగన్మోహన్ రెడ్డి పరామర్శల పేరిట బల ప్రదర్శనకు దిగుతున్నారు. అయితే అరెస్టు భయంతోనే జగన్మోహన్ రెడ్డి అలా చేస్తున్నారని కూటమి చెపుతోంది. అయితే ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో అయితే ఉంది. పార్టీలో ఉన్న చాలామంది సీనియర్లు సైలెంట్ అయ్యారు. అవకాశం ఉన్నవారు కూటమి పార్టీల్లో చేరారు. ఫలితాలు వచ్చిన తర్వాత చాలామంది నేతలు పార్టీకి గుడ్ బై చెప్పారు. కూటమి పార్టీల్లో చేరారు. ఇప్పుడు మరో నేత పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. భవిష్యత్తును అంచనా వేసుకుని సదరు నేత బిజెపిలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.చాలామంది బిజెపి నేతలు ఈసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. అయితే కేంద్రమంత్రిగా వ్యవహరించిన సుజనా చౌదరి లాంటి నేతలు.. ఈసారి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. కేవలం రాష్ట్ర క్యాబినెట్లో చోటు దక్కుతుందని భావించి ఎమ్మెల్యే పదవివైపు వచ్చారు. అయితే సమీకరణల దృష్ట్యా ఆయనకు అవకాశం దక్కలేదు. ఇటువంటి తరుణంలో కేంద్ర రాజకీయాల్లోకి వెళ్లిపోతే మేలన్న నిర్ణయానికి వచ్చారు. రాజ్యసభకు నామినేటెడ్ అయి కేంద్ర మంత్రివర్గంలో చేరేందుకు ఆయన ఇప్పటినుంచే ప్రయత్నాలు మొదలుపెట్టారు. అదే జరిగితే విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో బిజెపికి సరైన నాయకత్వం అవసరం. ప్రస్తుతం బిజెపి గెలిచిన 8 అసెంబ్లీ స్థానాలను ఆ పార్టీ నిలబెట్టుకోవాలని చూస్తోంది. నియోజకవర్గాల సంఖ్య పెరిగితే పొత్తులో భాగంగా మరికొన్ని సీట్లు అడిగే అవకాశం ఉంది. అయితే భవిష్యత్తు అవసరాల దృష్ట్యా కొత్త నాయకత్వాన్ని తయారు చేసుకునే పనిలో పడింది బిజెపి.అయితే గత కొంతకాలంగా విజయవాడనగరానికి చెందిన మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పార్టీ మారుతారని ప్రచారం నడుస్తోంది. ఆయన గతంలో బిజెపిలో పని చేశారు. ప్రస్తుత అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కు అత్యంత సన్నిహితుడు కూడా. 2009లో ప్రజారాజ్యం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు వెల్లంపల్లి. ఆ ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. అయితే 2014 ఎన్నికలకు ముందు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. 2019 ఎన్నికలకు ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ తరపున పోటీ చేసి గెలిచారు. జగన్మోహన్ రెడ్డి మంత్రివర్గంలో.. దేవాదాయ శాఖ మంత్రిగా వ్యవహరించారు. అయితే 2024 ఎన్నికల్లో శ్రీనివాసరావును తన సొంత నియోజకవర్గాన్ని కాదని.. పక్క నియోజకవర్గానికి పంపించారు. అయినా వెల్లంపల్లి ఓడిపోవాల్సి వచ్చింది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వచ్చారు. అయితే వచ్చే ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి సుజనా చౌదరి తప్పుకుంటారు అన్న ప్రచారం ఉంది. అదే సమయంలో పివిఎన్ మాధవ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. దీంతో భవిష్యత్తు రాజకీయాల దృష్ట్యా.. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సమీకరణల రీత్యా.. వెల్లంపల్లి శ్రీనివాస్ బిజెపిలోకి వస్తారని ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# 67 వేల కోట్లకు చేరిన అన్ క్లెయిమ్డ్ మనీ

ముంబై, ఆగస్టు 2, (న్యూస్ పల్స్) ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 67 వేల కోట్లు.. చాలా సంవత్సరాలుగా అలా మూలిగి పోతున్నాయి. పట్టించుకునే వారు లేరు. వాటిని తీసుకునేవారూ లేరు. ఇంతకీ ఆ నగదు ఎవరిది అనేది బ్యాంకులు బయట పెట్టడం లేదు. వాటిని తీసుకోవడానికి సంబంధిత వ్యక్తులు ముందుకు రావడం లేదు. ఇలా ఒకటి కాదు రెండు కాదు చాలా సంవత్సరాలుగా ఆ నిధులు అలాగే ఉంటున్నాయి. ఈ బ్యాంకు ఆ బ్యాంకు అని తేడా లేదు.. అన్ని బ్యాంకులలో ఆ నగదు ఉంది. కేవలం ప్రభుత్వ రంగబ్యాంకులు మాత్రమే కాదు.. ప్రైవేట్ రంగ బ్యాంకుల్లోనూ దండిగా నగదు నిల్వలు ఉన్నాయి.వాస్తవానికి ఊరు పేరు లేకుండా స్విస్ బ్యాంకులలో నగదు నిల్వలు పోగుపడి ఉండడం మనకు తెలుసు. పైగా అవన్నీ నల్ల దొరలకు సంబంధించిన నగదు నిల్వలు. ఆ నగదు ఎవరికి చెందిందో.. ఎవరు వేశారో స్విస్ బ్యాంకులు చెప్పవు. చెప్పడానికి ఏమాత్రం ఇష్టపడవు. ఎందుకంటే ఆ నగదు వల్ల స్విస్ దేశానికి దండిగా లాభం ఉంటుంది. పైగా ఆ నగదుతో ఆ బ్యాంకులు లావాదేవీలు నిర్వహిస్తుంటాయి. ఇదంతా బయటకు తెలిసిన వ్యవహారమే. అయితే మనదేశంలో మాత్రం అలా కుదరదు. కాకపోతే భారీగా నగదు నిల్వలు నిర్వహిస్తున్న వ్యక్తులకు వివరాలను బయటకు చెప్పడానికి మన దేశ బ్యాంకులో ఒప్పుకోవు. కాకపోతే వేలకోట్ల నగదు నిల్వలు మనదేశంలో కొంతమంది వ్యక్తులకు మాత్రమే ఉంటాయి. ఆ నగదు మీద వారికి సంపూర్ణ అధికారాలు ఉంటాయి. ఆ నగదు ఎలా వచ్చింది? ఏ రూపంలో స్వీకరించారు? దానికి సంబంధించిన ఆధారాలను బ్యాంకుకు ఎప్పుడు ఒకప్పుడు సంబంధిత వ్యక్తులు సమర్పించే ఉంటారు. సమర్పిస్తూనే ఉంటారు.. ఒకవేళ ఆ వ్యక్తులు ఏవైనా అనధికారికంగా.. అసాధారణమైన కార్యకలాపాలకు పాల్పడితే ఆ ఖాతాలను నిలుపుదల చేసే అధికారం అధికారులకు ఉంటుంది.పైన చెప్పుకున్న 67,000 కోట్లకు సంబంధించి ఇంతవరకు వివరాలు తమకు రాలేదని బ్యాంకులు చెబుతున్నాయి. 67,000 కోట్ల నిధులలో ప్రభుత్వ రంగ బ్యాంకులలో 58,330 కోట్లు ఉన్నాయి. ప్రవేట్ రంగ బ్యాంకులలో 8673 కోట్లు ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 19329 కోట్లు ఉన్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకులో 6910 కోట్లు ఉన్నాయి. కెనరా బ్యాంకులో 6278 కోట్లు ఉన్నాయి. ఐసిఐసిఐ బ్యాంకులో 2063 కోట్లు ఉన్నాయి. హెచ్డిఎఫ్సి బ్యాంకులో 1609 కోట్లు ఉన్నాయి. యాక్సిస్ బ్యాంకులో 1360 కోట్ల నిధులు ఉన్నాయి. ఈ నగదుకు సంబంధించి బ్యాంకుల వద్ద కొంతమేర ఆధారాలు ఉన్నప్పటికీ.. ఆధారాల ప్రకారం వెళ్తే సంబంధిత వ్యక్తులు అక్కడ లేనట్టు తెలుస్తోంది. అందువల్ల వీటిని ఆన్ క్లెయిమ్ డ్ నగదు అని కేంద్రం చెబుతోంది. మరి ఈ నగదును వచ్చే రోజుల్లో ఏం చేస్తారు.. ఎవరికి ఇస్తారు.. అనే ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది. ఈ కథనం చదివారు కాబట్టి.. ఆ నగదులో మీకు సంబంధించినవి ఏవైనా ఉంటే.. ఇప్పుడే ఆధారాలు చూపించి తెచ్చుకోండి

# టీచర్లకు ప్రమోషన్ వేళాయెరా

హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభుత్వ ఉపాధ్యాయులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పదోన్నతులు కల్పించాలని నిర్ణయించింది.ఈ మేరకు గురువారం విద్యాశాఖ షెడ్యూల్ ను ఖరారు చేసింది. ఖాళీలను ప్రకటించి అర్హులైన టీచర్లకు పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయనుంది. ఈ మేరకు షెడ్యూల్ ను కూడా ఖరారు చేసింది.టీచర్ల పదోన్నతుల ప్రక్రియను 10 రోజుల్లో పూర్తి చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఆగస్ట్ 2వ తేదీ నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభించనుంది. ఆగస్ట్ 11వ తేదీతో పూర్తి చేయనున్నారు. పదోన్నతుల నిర్ణయంతో 3,867 మంది టీచర్లకు ప్రయోజనం కలనుంది.రాష్ట్రంలోని స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు, పీఈటీలు, లాంగ్వేజ్ పండితులకు ప్రమోషన్లు కల్పించాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ఇందులో భాగంగా విద్యాశాఖగురువారం షెడ్యూల్ ను ఖరారు చేసింది.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో? రాష్ట్రవ్యాప్తంగా 3,867 మంది టీచర్లకు ప్రభుత్వం ప్రమోషన్లు దక్కనున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా 902 మంది స్కూల్ అసిస్టెంట్లు?హెచ్‌ఎంలుగా ప్రమోషన్ పొందనున్నారు.స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందేవారి సంఖ్య 2,324గా ఉంది. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ప్రమోషన్ పొందే వారి సంఖ్య 641గా ఉంది.ప్రమోషన్లలో భాగంగా కౌన్సెలింగ్ ప్రక్రియ ఆగస్ట్ 2వ తేదీన ప్రారంభమవుతుంది. ఆగస్ట్ 11వ తేదీతో ఈ ప్రక్రియంతా ముగుస్తుంది.గెజిటెడ్ హెడ్ మాస్టర్, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు ప్రస్తుత నిబంధనల మేరకు ప్రమోషన్లు చేపట్టనున్నట్లు విద్యాశాఖ తెలిపింది.

# విష్ణుకుమార్ రాజు వ్యూహాత్మక మౌనం

విశాఖపట్టణం, ఆగస్టు2, ఏపీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్‌రాజు.. విశాఖ నార్త్ ఎమ్మెల్యేగా పొత్తుల్లో భాగంగా రెండో సారి గెలుపొందారు. మనిషి ఎప్పుడు నెమ్మదిగా సైలెంట్ గా ఉన్నట్లు కనిపిస్తారు.. నోరు తెరిస్తే చాలు తనలో ఉన్న ఫైర్ ఒక్కసారిగా బయటికి వచ్చి ఎదుటి వ్యక్తికి మాటలతోనే చమటలు పట్టిస్తారు.. అలాంటి ఫైర్ బ్రాండ్ ఎమ్మెల్యే ప్రస్తుతం సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు.. సీరియస్ గా మాట్లాడటం కంటే సన్యాసం బెటర్ అంటూ వైరాగ్యంగా మాట్లాడుతున్నారంట.. అధికారం చేతిలో ఉన్నా ఏమీ చేయలేకపోతున్నామని తెగ ఇదై పోతున్నారంట.. ఇంతకీ వెటకారానికి పరాకాష్ట అయిన ఆయన మనసులో ఏముంది? ఎందుకు అధికారం కంటే సన్యాసమే బెటర్ అనే నిర్ణయానికి వచ్చారు? రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు ఉన్న బీజేపీ ఎమ్మె?ల్యే విష్ణుకుమార్‌రాజు. విశాఖపట్నం రాజకీయం రూటే సపరేటు.. ఇక్కడ రాజకీయాలు ఎప్పుడూ విభిన్నంగానే ఉంటాయి.. అక్కడ రాజకీయాలు ఎలా ఉంటే నాయకులు ఇంకా ఎలా ఉంటారో అర్థం చేసుకోవచ్చు.. రాజకీయాలకే రాజకీయాన్ని నేర్పే విశాఖ నార్త్ ఎమ్మెల్యే బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఒంటరి అయిపోయినట్లు ఫీల్ అవుతున్నారంట ఇప్పుడు.. విశాఖ నార్త్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్న ఆయన గత కొంతకాలంగా సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది. వేదిక ఏదైనా కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడే ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తనలో ఉన్న ఫైర్ ని పక్కన పెట్టేసి సైలెంట్‌గా గడిపేస్తున్నారు. రాజకీయ నాయకుడిగా బ్రహ్మాండమైన ఎమ్మెల్యే పదవి చేతిలో ఉంది.. అధికారం ఉంది కాబట్టి నియోజకవర్గంతో పాటు ప్రభుత్వంలోనూ చక్రం తిప్పొచ్చు.. కానీ విష్ణుకుమార్ రాజు అసలు అధికారమే లేదు అన్నట్లు వైరాగ్యంతో మాట్లాడుతూ కాషాయ పార్టీలోనూ, కూటమి ప్రభుత్వంలో ఉండడం కంటే కాషాయం కట్టేసి సన్యాసిగా మారిపోవడం బెటర్ అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారంట. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న బీజేపీ ఎమ్మెల్యేలు. ప్రస్తుత ఏపీ కూటమి ప్రభుత్వంలో బిజెపి కూడా భాగస్వామి.. 2014 ఎన్నికల్లో టిడిపి, బిజెపి కలిసి పోటీ చేసినట్లే 2024 ఎన్నికల్లో కూడా జనసేనతో కలిసి పోటీ చేయడంతో ప్రభుత్వంలో భాగస్వాములు అయ్యారు బిజెపి ఎమ్మెల్యేలు.. 2014 ఎన్నికల్లో కూటమితో జట్టు కట్టిన సమయంలో విశాఖ నార్త్ నియోజకవర్గం నుంచి విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యేగా గెలిచారు.. తర్వాత కూటమి నుండి చంద్రబాబు బయటికి వచ్చేయడంతో పదవి ఉన్న ప్రయోజనం లేకుండా పోయింది విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకి .. 2019 ఎన్నికల్లో విష్ణుకుమార్ పొత్తులు లేకుండా బీజేపీ నుంచి పోటీ చేసినా విశాఖ నార్త్ నుంచి టిడిపి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు చేతిలో పరాజయం పాలయ్యారు.. అధికారం ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి అనే ధోరణి. 2024 ఎన్నికల్లో మళ్లీ కూటమితో జతకట్టడంతో అధికార పార్టీ ఎమ్మెల్యేగా విష్ణుకుమార్ రాజు అధికారాన్ని నిలబెట్టుకున్నారు.. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన రోజు నుండి అధికారం ఉండి ఏమి లాభం పవర్ చూపించలేనప్పుడు.. అధికారం ఉంటే ఏంటి లేకపోతే ఏంటి అనే ధోరణి విష్ణు కుమార్ రాజులో స్పష్టంగా కనిపిస్తుందంట.. 2019 ఎన్నికల నాటి నుండి ఇప్పటి వరకు విశాఖ నార్త్ నియోజకవర్గం వైసీపీ నాయకుడిగా కొనసాగుతున్న కేకే రాజు మీద తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు ప్రస్తుత ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు.. నిన్న మొన్నటి వరకు కేకే రాజు విశాఖ నార్త్ నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిగా మాత్రమే కొనసాగారు.. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఆ పార్టీలో ప్రమోషన్ పొంది ఇంకో మెట్టు ఎక్కారు.. 2019 ఎన్నికల తర్వాత దూకుడు పెంచిన కేకే రాజుని మళ్లీ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా చేయడంతో కట్టడి చేయాల్సింది పోయి, అధికార కూటమిలోని ఇతర నాయకులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మండిపోతున్నట్లు కనిపిస్తుంది.. కేకే రాజును కట్టడి చేయలేని ఈ పదవి అధికారం ఎందుకు? దీనికంటే కాషాయం తీసుకుని రాజకీయ సన్యాసం తీసుకోవడమే బెటర్ అనే ధోరణిలో బహిరంగ వేదికలపైనే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.. వైసిపి అధికారంలో ఉన్న ఐదేళ్లు విశాఖ నార్త్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న గంటా శ్రీనివాసరావు తర్వాత భీమిలికి షిఫ్ట్ అయి విశాఖ నార్త్‌ను గాలికొదిలేశారు.. ఎమ్మెల్యేగా గెలవకపోయినా విశాఖ నార్త్ నియోజకవర్గం అనధికార ఎమ్మెల్యేగా కేకే రాజు నియోజకవర్గంలో తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రజా సమస్యలను చూస్తూ నియోజకవర్గంలో తన బలమైన ముద్ర వేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.. అప్పట్లో విశాఖ ఎయిర్‌పోర్టులో చంద్రబాబుని అడ్డుకున్న రాజు. కేకే రాజు ప్రస్తుతం అనధికారిక ఎమ్మెల్యేగా కొనసాగుతున్న రాజు వైసిపి అధికారంలో ఉన్న సమయంలోనే విశాఖ పర్యటనకు వచ్చిన టిడిపి అధినేత చంద్రబాబును విశాఖ ఎయిర్పోర్టులో అడ్డుకున్నారు? ఆ ఆందోళనకు నాయకత్వం వహించింది విశాఖ నార్త్ వైసీపీ నాయకుడు కేకే రాజు.. అంతేకాదు 2022లో విశాఖ వచ్చిన పవన్ కళ్యాణ్ ని సైతం వైసీపీ నాయకులు అడ్డుకున్నారు.. ఆ ఆందోళనకు ముందుండి నాయకత్వం వహించింది మళ్లీ కేకే రాజునే.. ఒక మాజీ ముఖ్యమంత్రిని మరో పార్టీ అధ్యక్షుడిని రెండుసార్లు విశాఖలో అడ్డుకుని అధికారాన్ని కోల్పోయిన తర్వాత ఒక పార్టీకి జిల్లా అధ్యక్షుడిగా ప్రమోషన్ తో దూసుకుపోతూ ముందుకు వెళ్తున్న కేకే రాజు మీద ఎందుకు కేసులు పెట్టి అరెస్టు చేయడం లేదని బహిరంగంగానే ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు.. రెండు పార్టీల అధినేతలను అడ్డుకున్న కేసులు ఉన్నా కూడా ఎందుకు ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెగ ఫీల్ అయిపోతున్నట్లు తెలుస్తుంది. కేకే రాజుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న విష్ణుకుమార్. ఈ మధ్యకాలంలో ప్రభుత్వ వేదికలపైన, పార్టీ వేదికల పైన విష్ణుకుమార్ రాజు ఓపెన్ అయిపోతూ కేకే రాజు మీద తీవ్రమైన విమర్శలు గుప్పిస్తున్నారు.. ప్రస్తుతం కూటమికి చెందిన ఇద్దరు అతిరథులకు గతంలో విశాఖ వచ్చినప్పుడు ఇబ్బంది పెట్టడానికి నాయకత్వం వహించిన కేకే రాజును అలా ఎందుకు వదిలేసారంటూ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెగ మధన పడిపోతున్నట్లు తెలుస్తుంది.. ముఖ్యంగా వైసిపి అధికారంలో ఉన్న సమయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌తో పాటు ఇబ్బంది పడిన వారిలో ప్రస్తుత హోంమంత్రి అనిత కూడా ఉన్నారు? ప్రస్తుతం అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర హోం మంత్రి ముగ్గురు కూడా అంతా ఆ దేవుడే చూసుకుంటాడు అనుకుంటూ ఉంటే.. ఇంకా రాజకీయాల్లో అధికారం ఎందుకు అంటూ సన్నిహితులు దగ్గర విష్ణుకుమార్ రాజు వాపోతున్నారంట. విశాఖ నార్త్‌లో తనకు ఇబ్బందులు తప్పవని రాజు ఆందోళన. విశాఖ నార్త్ నియోజకవర్గం ఇన్చార్జిగా ఉన్నప్పుడే అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుని, ఇప్పటి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను అడ్డుకున్న కేకే రాజు 2024 ఎన్నికల తర్వాత విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా నియమించడంతో కేకే రాజు పరపతి, దూకుడు పెరిగితే భవిష్యత్తులో విశాఖ నార్త్ నియోజకవర్గ నుండి ఆయనకు ఎదురు లేకుండా పోతుందని, అప్పుడు తనకు ఇబ్బందులు తప్పవని విష్ణుకుమార్ భావిస్తున్నారంట.. అంతుకే కూటమి భాగస్వామ్యపార్టీలు కేకే రాజును టార్గెట్ చేసి ఇబ్బంది పెట్టాలని డిమాండ్ చేస్తున్నారంట.. ముఖ్యంగా విశాఖ నార్త్ నియోజకవర్గం నుండి తనకు ఎదురు లేకుండా చూసుకోవాలంటే రాజకీయంగా బలంగా ఉన్న వైసిపి నాయకుడు కేకే రాజుని కట్టడి చేస్తే తప్ప భవిష్యత్తు ఉండదని ఆయన భావిస్తున్నారంట.. కేకే రాజు అరెస్ట్‌ని టార్గెట్‌గా పెట్టుకున్న విష్ణుకుమార్ రాజు. ఇప్పటికే లిక్కర్ కేసు తో పాటు ఇతర కేసుల్లో వైసిపి నాయకులను అరెస్టులు చేసి జైలుకు పంపిస్తున్న కూటమి ప్రభుత్వం ఎందుకు కేకే రాజు విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తుంది అని సన్నిహితుల దగ్గర విష్ణుకుమార్ రాజు అంటున్నట్లు సమాచారం.. కేకే రాజు మీద ఉన్న అసంతృప్తిని బాహాటంగానే బయటపెడుతున్న విష్ణుకుమార్ రాజు ఆయన్ని అరెస్టు చేసేంతవరకు ఊరుకునేలాగా లేరు అని లోకల్ నాయకులు మాట్లాడుకుంటున్నారు.. కేకే రాజు విషయంలో కూటమి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో కాని.. అధికారం ఉండి ఏం ప్రయోజనం అధికారం కంటే కాషాయం కట్టి సన్యాసుల్లో కలిసిపోవడం బెటర్ అన్నట్లు విశాఖ నార్త్ బిజెపి సిట్టింగ్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు భావిస్తున్నారంట..

# బయటపడుతున్న అమెరికా అసలు రూపం

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడు చూస్తుంటే అమెరికా అగ్రరాజ్య హోదాకు ఆశలు వదిలేసుకోకతప్పదా అనిపిస్తున్నది. ఆయన వలసదారుల కబంధ హస్తాల నుంచి అమెరికాను విముక్తి చేస్తానంటూ ఎడాపెడా జారీ చేస్తున్న ఉత్తర్వులు, ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు ప్రపంచ దేశాలలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. జన్మతహ పౌరసత్వం విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం కానీ, హెచ్1బి వీసాల విషయంలో అమలు చేస్తున్న ఆంక్షలు కానీ, ఇంకెంత మాత్రం ఇతర దేశాల నుంచి డాలర్ డ్రీమ్స్ తో అమెరికాకు వద్దామనుకునే వాళ్లను ఒకటికి పది సార్లు ఆలోచించేలా చేస్తున్నదనడంలో సందేహం లేదు. ఇక తాజాగా ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికా పౌరులు ఆదాయపన్ను చెల్లించనవసరం లేదనీ, వారి ఆదాయపన్ను రద్దు చేస్తున్నాననీ ప్రకటించారు. అయితే అందువల్ల ఉత్పన్నమయ్యే ఆర్థిక లోటును భర్తీ చేయడానికి ఆయన ఎంచుకున్న మార్గమే.. ఇతర దేశాలు అనివార్యంగా అమెరికాకు దూరం జరగక తప్పని పరిస్థితిలోకి వాటిని నెట్టేస్తున్నది. ఇంతకీ ఆ అమెరికన్లకు ఆదాయపన్ను రద్దు చేసి.. ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు ట్రంప్ తీసుకున్న నిర్ణయమేంటంటే ఇతర దేశాలపై భారీగా సుంకం వసూలు చేయాలని. అమెరిభారత్‌పై సుంకాల యుద్ధానికి దిగిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, దాయాది దేశం పాకిస్థాన్‌తో మాత్రం వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా పాక్‌లో భారీ చమురు నిక్షేపాల వెలికితీతలో అమెరికా సాయపడుతుందని తెలిపారు. భారత నుంచి చేసుకునే దిగుమతులపై 25శాతం సుంకం ప్రకటిస్తూ డెడ్? ఎకానమీగా అభివర్ణించారు ట్రంప్?. రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తాను లెక్కచేయబోనని అంటూనే మన దాయాదితో ఒప్పందంచేసుకున్నారు. ఈ క్రమంలో అసలు పాక్?తో డీల్ వెనుక అమెరికా వ్యూహం ఏంటి? చైనా, భారత్, పాకిస్థాన్ మధ్య సంబంధాలపై ఈ ఒప్పందం ప్రభావం ఉంటుందా? అసలు పాక్?లో ఉన్న ఆయిల్ నిల్వలు ఎంత? ఈ డీల్?తో భారత్ నష్టపోతుందపాకిస్థాన్?తో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్న తర్వాత ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో భారత్?కు పాక్ చమురు విక్రయించొచ్చని అన్నారు. అయితే పాక్ గురించి ట్రంప్ ఎంత గొప్పగా మాట్లాడినా వాస్తవ పరిస్థితులు వేరేలా ఉన్నాయి. పాకిస్థాన్ వద్ద అంతగా చమురు నిల్వలు లేవు. యూఎస్ ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఈఐఏ), వరల్డ్ మీటర్ డేటా ప్రకారం 2016 నాటికి పాకిస్థాన్ వద్ద 353.5 మిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వలు ఉన్నాయి. చమురు నిల్వలు ఎక్కువ కలిగి ఉన్న దేశాల్లో పాక్?ది 52వ స్థానం. ప్రపంచంలోని మొత్తం నిల్వలలో కేవలం 0.021శాతం చమురునే దాయాది దేశం కలిగి ఉంది.ప్రస్తుతం పాక్?కు రోజుకు దాదాపు 5,56,000 బ్యారెళ్ల చమురు అవసరం. అయితే పాకిస్థాన్ రోజువారీ చమురు ఉత్పత్తి దాదాపు 88,000 బ్యారెళ్లు. ఇది జాతీయ వినియోగం కంటే చాలా తక్కువ. దీంతో దాదాపు 85శాతం చమురును పాక్ దిగుమతి చేసుకుంటోంది. అయితే పాక్?లోని సింధూ బేసిన్‌లో ఇటీవలే భౌగోళిక సర్వే జరిగింది. అక్కడి నీటి అడుగున చమురు, గ్యాస్ నిల్వలను గుర్తించినట్లు తెలుస్తోంది. ఒకవేళ అక్కడి చమురు వెలికితీస్తే వెనిజులా, సౌదీ అరేబియా, ఇరాన్ తర్వాత ప్రపంచంలోని ఎక్కువ చమురు నిల్వలు ఉన్న దేశంగా పాక్ ఉండొచ్చని సమాచారం. అందుకే ట్రంప్ దాయాది దేశంతో డీల్ కుదుర్చుకున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.యూఎస్- పాక్ ఒప్పందం కుదరడానికి బీజం ఈ ఏడాది జూన్?లోనే పడింది. పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్?ను ట్రంప్ విందుకు ఆహ్వానించారు. అలాగే 2025 జులై 26న పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ కూడా అమెరికా విదేశాంగ కార్యదర్శ మార్కో రూబియోను కలిశారు. దీంతో నెల రోజుల క్రితమే యూఎస్- పాక్ ట్రేడ్ డీల్?కు బీజం పడిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే పాకిస్థాన్?తో ఈ చమురు ఒప్పందాన్ని ట్రంప్ కుదుర్చుకోవడం వెనుక చాలా కారణాలు ఉన్నాయి. ఎందుకంటే ట్రంప్ ఏదైనా దేశంతో అంత ఈజీగా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోరు. అమెరికా అధ్యక్షుడి నిర్ణయం ఆ దేశ ఆర్థిక ప్రయోజనాలు చేకూరుస్తుందని వాదనలు వినిపిస్తున్నాయి. ప్రాంతీయ, భౌగోళిక రాజకీయాల్లో అనేక లక్ష్యాలను చేధించే వ్యూహం అని చెబుతున్నారు. యూఎస్- పాకిస్థాన్ కలిసి పాక్ లోని విస్తారమైన చమురు నిల్వలను బయటకు తీస్తాయని ట్రంప్ ప్రకటించారు. పాక్?తో వాణిజ్యం ద్వారా ఆ దేశ చమురును కొల్లగొట్టేందుకు ఆయన ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. చమురును వెలికితీసే ప్రాజెక్ట్ అమెరికన్ కంపెనీని అప్పగించనున్నారు.పాకిస్థాన్ పరిమిత సాంకేతిక, ఆర్థిక సామర్థ్యం కారణంగా చమురును వెలికితీయలేకపోతోంది. అటువంటి పరిస్థితిలో పాక్?కు సహాయం చేసేందుకు అమెరికా ముందుకొచ్చింది. ప్రస్తుతం పాక్ 85 చమురు, 29 శాతం గ్యాస్?ను తమ అవసరాల కోసం దిగుమతి చేసుకుంటోంది. అందుకే అమెరికా సాయంలో తమ దేశంలోని చమురు నిల్వలను వెలికితీయాలని యోచిస్తోంది. పాకిస్థాన్?లోని విస్తారమైన వనరులను (6-8 ట్రిలియన్ అమెరికన్ డాలర్లు) విలువైనవిగా అమెరికా అంచనా వేసింది. ఇది ప్రపంచ ఇంధన మార్కెట్‌లో అమెరికా స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఉక్రెయిన్?లోని ఖనిజాలను ఆక్రమించిన తర్వాత, అమెరికా తర్వాత పాకిస్థాన్ అన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అమెరికా మొదటి నుంచి ప్రపంచ ఖనిజ, ఇంధన వనరులపై నియంత్రణను కోరుకుంటున్న విషయం తెలిసిందే.చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ (సీపీఈసీ) కింద పాక్?లో డ్రాగన్ 65 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టింది. గ్వాదర్?లోని చమురు శుద్ధి కర్మాగారాలు, గ్యాస్ పైప్ లైన్లలోనూ చైనా ఇన్వెస్ట్ చేసింది. దీంతో పాకిస్థాన్ చైనాకు వ్యూహాత్మక భాగస్వామిగా మారింది. చైనా నుంచి జేఎఫ్-17 యుద్ధ విమానాలు, నావికాదళ నౌకలు, ఇతర ఆయుధాలను పెద్ద మొత్తంలో కొనుగోలు చేస్తోంది.

పాక్?తో అమెరికా ఎంత స్నేహం చేసినా చైనాలా కుదరట్లేదు. దీంతో చమురు ఒప్పందం ద్వారా పాకిస్థాన్?ను పూర్తిగా చైనా శిబిరంలోకి వెళ్లకుండా నిరోధించాలని ట్రంప్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే పాకిస్థాన్?ను ఈ ఒప్పందం ద్వారా తమ ఆధీనంలో ఉంచుకోవాలని అమెరికా భావిస్తున్నట్లు తెలుస్తోంది.

డొనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి 'అమెరికా ఫస్ట్'అనే విధానానికి కట్టుబడి ఉన్నారు. భారత్?పై సుంకాలు, పాకిస్థాన్?తో చమురు ఒప్పందం ద్వారా ఆయన పలు లక్ష్యాలను పెట్టుకున్నారు. కానీ ప్రతీ సందర్భంలోనూ తమ దేశ ప్రయోజనాలకే పెద్ద పీట వేస్తున్నారు. ఆయన పాకిస్థాన్?తో చేస్తున్న స్నేహం అమెరికా జాతి ప్రయోజనాల కోసమేనని వాదనలు ఉన్నాయి.

# భారీగా పెరిగిన జీఎస్టీ సౌత్ లో ఏపీ ఫస్ట్

ముంబై, ఆగస్టు 2, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్‌లో జులై నెలలో జీఎస్టీ వసూళ్లు పెరిగాయి.. ఈ ఏడాది జులైలో రాష్ట్రం జీఎస్టీ రాబడిలో రికార్డు సృష్టించింది. గతంలో ఎన్నడూ లేనంతగా జీఎస్టీ వసూలు చేసింది. స్థూలంగా చూసినా, నికరంగా లెక్కించినా ఇదే అత్యధికం అని అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నికర ఊు వసూళ్లు జులై నెలలో రూ.2,930 కోట్లు దాటగా, రూ.3,803 కోట్ల స్థూల వసూళ్లు నమోదయ్యాయి.ఇది గత ఏడాది కంటే 12.12 శాతం ఎక్కువ.. అలాగే 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత ఇదే అత్యధిక వసూలు. ఏప్రిల్ నుంచి జులై వరకు జీఎస్టీ పెరుగుతూ వస్తోంది.. వసూళ్ల పెరుగుదలలో ఆంధ్రప్రదేశ్ దక్షిణాదిలో మొదటి స్థానంలో, దేశంలో మూడవ స్థానంలో ఉంది. ఎస్‌జీఎస్టీ వసూళ్లు కూడా 14.47శాతం వృద్ధి చెందాయి. ఇది గతేడాది జులై కంటే 10.69 శాతం ఎక్కువ. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జీఎస్టీ వసూళ్లు తగ్గిపోయాయి.. చంద్రబాబు సమీక్షలు కూ?డా నిర్వహించారు. గత రెండు నెలలుగా జీఎస్టీ వసూళ్లు పెరిగాయి.. చంద్రబాబు అనుకున్నది సాధించారు.ఈ ఏడాది జులైలో జీఎస్టీ వసూళు బాగా పెరిగాయి.. 2024 జులైతో పోలిస్తే 12.12% ఎక్కువ వసూళ్లు వచ్చాయి. జీఎస్టీ మొత్తం వసూళ్లలో 14% వృద్ధి కనిపించింది. వస్తువులు, సేవలు ఎక్కువగా కొనడం వల్ల, పన్నుల శాఖ బాగా చూసుకోవడం వల్ల ఇది సాధ్యమైందని అధికారులు చెబుతున్నారు. గత జులైతో పోలిస్తే ఈ జులైలో ఎస్‌జీఎస్‌టీ వసూళ్లు రూ.1,226 కోట్లు ఎక్కువ వచ్చాయి. ఇది 14.47% పెరుగుదల. వాణిజ్య పన్నుల శాఖ ఈ ఫలితాలను విశ్లేషిస్తోంది. రాష్ట్రానికి ఐజీఎస్‌టీ సర్దుబాటు తర్వాత రూ.1,704 కోట్లు వచ్చాయి. గతేడాది జులైతో పోలిస్తే ఇది 10.69% ఎక్కువ. అంటే, పన్నుల ద్వారా రాష్ట్రానికి ఆదాయం బాగా పెరిగిందని చెప్పవచ్చు.పన్ను ఎగవేతలను అరికట్టడం, ఐజీఎస్‌టీ సర్దుబాట్లు మెరుగుపరచడం, పెట్రోలియం ఉత్పత్తులపై రాబడి పెరగడం వల్ల ఇది సాధ్యమైందని వాణిజ్య పన్నుల శాఖ తెలిపింది. పన్నులు ఎగ్గొట్టకుండా నిఘా పెంచడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయని వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు అన్నారు. ఐజీఎస్‌టీ సర్దుబాట్లను సరిచేయడం, పెట్రోలియం ఉత్పత్తులపై రాబడి పెరగడం కూడా కలిసొచ్చాయని వివరించారు. వృత్తి పన్నులో 55% వసూళ్లు సాధించామని ఆయన తెలిపారు.

# వరి నాట్లు వేసిన మంత్రి అనిత

విజయనగరం, ఆగస్ట్ 2 ఆమె రాష్ట్రానికి మంత్రి. విజయనగరం జిల్లాకు ఇన్చార్జి మంత్రి కూడా. అయినప్పటికీ తన హోదాను పక్కన పెట్టి రైతుల సమస్యలను తెలుసుకునేందుకు స్వయంగా పొలంలోకి దిగారు. బురదలో అడుగులు వేస్తూ, స్వయంగా తన చేతితో వరి నాట్లు నాటారు. వ్యవసాయ కూలీలతో ఉబాల్లో పాలు పంచుకున్నారు. వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఆమే రాష్ట్ర హోమ్ శాఖా మంత్రి వంగలపూడి అనిత. గజపతినగరం మండలం బంగారమ్మ పేట వద్ద ఈ అరుదైన సంఘటన శనివారం జరిగింది. మోకాళ్ల వరకు కూరుకుపోయే దమ్ము మడిలో మంత్రి అనిత కూలీల చేయి పట్టుకొని అడుగుతీసి అడుగు వేస్తూ, వారి కష్టాలను తెలుసుకుంటూ స్వయంగా వరినాట్లను వేయడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఒక ఎకరం పొలంలో నాట్లు వేయడానికి ఎంత సమయం పడుతుంది, ఎంత మంది పని చేస్తారు, రోజుకు ఎంత కూలీ సంపాదిస్తారు... తదితర విషయాలను మంత్రి ఆరా తీశారు.

# దానం.... ఇక నిదానం



హైదరాబాద్, ఆగస్టు 2, బీఆర్ఎస్ నుంచి గెలిచి పార్టీ మారి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిపై అనర్హత కత్తి వేళ్లాడుతుంది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. స్పీకర్ కూడా దీనిపై స్పందిస్తూ పార్టీని ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇస్తామని తెలిపారు. దీనిపై వారితో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అయితే ఇప్పుడు పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలలో తొమ్మిది మంది పరిస్థితి వేరు. ఒక్కరి పరిస్థితి వేరుగా ఉంది. అందులో ముఖ్యంగా ఒకరికి మాత్రం అనర్హత వేటు పడే అవకాశం ఎక్కువగా ఉందని న్యాయనిపుణులు కూడా చెబుతున్నారు. అందుకే అందిరి వేళ్లూ ఆయన వైపు చూపుతున్నాయి. శాసనసభ ఎన్నికల్లో... 2023 లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో గెలిచిన వారిలో మొత్తం పది మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు అప్పటి కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి సమక్షంలో పార్టీ కండువాను కూడా కప్పుకున్నారు. వీరంతా కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరకపోయినా వారికి మద్దతుదారుగా నిలిచారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహీపాల్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే ఎం. సంజయ్ కుమార్, రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ లు బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికై కాంగ్రెస్ పార్టీలో చేరారు... అయితే ఈ పది మందిలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పరిస్థితి మాత్రం అనర్హత విషయంలో ఒకింత సీరియస్ గానే కనపడుతుంది. ఎందుకంటే మిగిలిన ఎమ్మెల్యే లందరూ కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పార్టీ కండువాను మాత్రమే కప్పుకున్నారు. అది పక్కన పెడితే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాత్రం బీఆర్ఎస్ గుర్తుపై ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిచి 2024 లోజరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. దీంతో దానం నాగేందర్ మాత్రం అడ్డంగా దొరికపోయినట్లయింది. ఎందుకంటే ఎంపీ ఎన్నికల్లో అధికారికంగా పోటీ చేయడంతో ఆయనపై అనర్హత వేటు పడుతుందని అంటున్నారు. దానం మాత్రం వేటు నుంచి తప్పించుకోలేరని న్యాయనిపుణులు చెబుతున్నారు. మరి స్పీకర్ నిర్ణయం ఎలా ఉంటుందన్నదానిపై ఉత్కంఠ నెలకొంది.

# కేసీఆర్ వరుసభేటీలు
# పక్కా వ్యూహంతో దళపతి



హైదరాబాద్, ఆగస్టు 2, తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో కేసీఆర్ స్టైల్ చాలా భిన్నమైంది. చాలా కాలంగా సైలెంట్‌గా ఉంటూ ఒక్కసారి జనంలోకి వచ్చి సంచలనంగా మారుతారు. ఇప్పుడు అదే జరుగుతోందా అనే చర్చ బీఆర్‌ఎస్‌లో నలుగుతోంది. వివిధ కారణాలతో చాలా కాలంగా సైలెంట్‌గా ఉంటున్నారు కేసీఆర్. పార్టీ ఆవిర్భావం సందర్భంగా వరంగల్‌లో పెట్టిన సమావేశం తర్వాత మరోసారి జనంలోకి వచ్చింది లేదు. కానీ తరచూ పార్టీ నేతలతో మాత్రం సమావేశం అవుతున్నారు. కానీ గత వారం పది రోజుల నుంచి ఏకధాటిగా మంతనాలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. రాబోయే రోజుల్లో ఏదో పెద్దగానే ప్లాన్ చేస్తున్నారని పార్టీనేతలు చెబుతున్నారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లోనే కేటీఆర్ , హరీషరావు, జగదీష్ రెడ్డితో కేసీఆర్ సుదర్ఘంగా సమావేశమయ్యారు. దాదాపు పది గంటల పాటు సమావేశం సాగింది. ఇవాళ కూడా కంటిన్యూగా సమావేశం జరుగుతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అసలు కేసీఆర్ సమావేశాలు వెనుక ఉన్న అసలు ఉద్దేశం ఏంటీ? ఒకసారి చూద్దాం. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్‌కు సుప్రీంకోర్టు మూడు నెలల గడువు ఇచ్చింది. దీనిపై ఎలాంటి వ్యూహాన్ని అనుసరించాలి. వారిపై ఎలా అనర్హత వేటు వేయించాలనే విషయాలపై కూడా మంతనాలు సాగిస్తున్నారు. స్పీకర్ అనుకూలంగా నిర్ణయం తీసుకునేల ఎలా ఒత్తిడి తీసుకురావాలనే చర్చకూడా పార్టీలో జరుగుతోంది. వరంగల్ సమావేశం తర్వాత తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చాలా మార్పులు వచ్చాయి. బీఆర్‌ఎస్ పార్టీలో కూడా చాలా అప్‌డేట్స్ మనం చూశాం. కానీ ఏ విషయంపై కూడా కేసీఆర్ అటు ఇంటర్నెల్‌చర్చల్లో కానీ, వేరే ఎక్కడ కూడా స్పందించలేదు. ముఖ్యంగా కవిత విషయంలో సైలెంట్‌గా ఉంటూ వస్తున్నారు. ఒకటిరెండుసార్లు కేటీఆర్ స్పందించారే తప్పా అధినేత నుంచి వేరే ఏ వ్యక్తి కూడా స్పందించలేదు. ఇప్పటికి కూడా ఆ వివాదం ఇంకా కొలిక్కి రాలేదు. కవిత ఎక్కడా బీఆర్‌ఎస్ ప్రమేయం లేకుండానే తన కార్యక్రమాలు చేసుకుంటూ పోతున్నారు. బీఆర్‌ఎస్ పార్టీలోనే కాకుండా తెలంగాణ రాజకీయాల్లో కూడా చాలా అప్‌డేట్స్‌చూశాం. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై పెను దుమారమే రేగుతోంది. దీనిపై విచారణ చేసిన కమిటీ తన నివేదికను సిద్ధం చేసింది. ఇందులో ఏం ఉందనే ఆసక్తి యావత్ తెలుగు రాష్ట్రాల్లో ఉంది. ఇది కూడా పార్టీని టెన్షన్ పెడుతోంది. ఈ విచారణకు కేసీఆర్, హరీష్‌రావు, ఈటల రాజేందర్ హాజరై తమ వాదనలను వినిపించారు. ఇప్పుడు ఫైనల్ రిపోర్టులో ఏం ఉంది. అది రాజకీయంగా ఎంత సంచలనం కలిగించబోతోంది అనే విషయాలపై చర్చ జరుగుతోంది. ఈ రిపోర్టులో తమకు వ్యతిరేకంగా విషయాలు ఉంటే ప్రజల్లోకి ఎలా వెళ్లాలి, ప్రభుత్వ ప్రచారాన్ని ఎలా తిప్పికొట్టాలనే విషయాలపై దృష్టి పెట్టారుతెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడిగా వచ్చిన రామచందర్రావు జిల్లాలను చుట్టేస్తున్నారు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామేనంటూ చెప్పుకుంటున్నారు. బీఆర్‌ఎస్ పని అయిపోయిందని అంతర్గత కుమ్ములాటలతో ప్రజల తరఫున పోరాడే శక్తి ఆ పార్టీకి లేదని ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు చూసి ఓటేసిన ప్రజలు మోసపోయారని ఇప్పుడు బీజేపీవైపు ప్రజల చూస్తున్నారని ఆయన ప్రచారం చేస్తున్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటాలని ఊరూరా తిరుగుతున్నారు. ఇది కూడా బీఆర్‌ఎస్‌ను పరుగులు పెట్టించేలా చేస్తుంది. తెలంగాణలో మరికొన్ని రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రారంభంకానున్నాయి. పార్టీ బలోపేతానికి ఆయువుపట్టుగా భావించే ఈ ఎన్నికల్లో సత్తా చాటాలని అన్ని పార్టీలు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో భాగంగానే కాంగ్రెస్ పాదయాత్రతో ప్రజలను కలుస్తుంటే, జిల్లా యాత్రలపేరుతో బీజేపీ జనంలో ఉంటోంది. ఇక్కడ బీఆర్‌ఎస్ మాత్రం కాస్త వెనకబడిందనే చెప్పాలి. ఇప్పుడు ఈవిషయంపై కూడా వ్యూహరచన చేస్తున్నారు కేసీఆర్. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి అయ్యే వరకు కేడర్ అంతా ప్రజల్లో ఉంటూనే ప్రచారం చేయాల్సిన అంశాలపై దృష్టి పెట్టబోతున్నారు. బీసీ రిజర్వేషన్ అంశంపై బీఆర్‌ఎస్ ఇప్పటి వరకు పెద్దగా పట్టించుకున్నది లేదు. కానీ అన్ని పార్టీలు బీసీ జపం చేస్తున్న వేళ ఇప్పటికైనా స్పందించాలనే ఉద్దేశంతో భారీ స్కెచ్ వేసినట్టు తెలుస్తోంది. దీనిపై చర్చించేందుకు కరీంనగర్‌లో బీసీ సభ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. దీన్ని విజయవంతం చేసి కాంగ్రెస్ బీజేపీకి షాక్ ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటి వరకు ప్రత్యర్థులు చేస్తున్న ప్రచారం ఏంటీ, దాన్ని ఎలా కౌంటర్ చేయాలనే అంశాలపై ఫోకస్ పెట్టినట్టు సమాచారం. ఇలా పార్టీలోని అంతర్గత సమస్యలు, రాజకీయ ప్రత్యర్థలను ఢీ కొట్టే వ్యూహాలను కేసీఆర్ సిద్ధం చేస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# ఇందిరమ్మ జాబితాలో అనర్హులు..

అదిలాబాద్, ఆగస్టు 2, తెలంగాణ ప్రభుత్వం పేదవారి సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అందరికీ తెలిసిందే..! తొలి విడతలో ప్రతి నియోజకవర్గం నుంచి 3,500 మందికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారు. ప్రస్తుతం ఈ ఇళ్లన్నీ నిర్మాణ దశలో ఉన్నాయి. వచ్చే ఆగస్టు 15 నాటికి పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి, ఒకేసారి భారీ స్థాయిలో గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధతలో ఉన్నారు.అయితే తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ఒక కీలక అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. హౌసింగ్ వెరిఫికేషన్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో 1,950 మంది అనర్హులు ఈ పథకం ద్వారా ఇళ్లు పొందినట్లు గుర్తించారు. దీంతో అధికారుల నిర్ణయంపై చర్యలు తీసుకుంటూ, వారి ఇళ్లను రద్దు చేశారు. మరోవైపు శాఖపరమైన చర్యలకు సిద్ధమవుతున్నారు అధికారులు.ప్రభుత్వం అర్హులకే ఇళ్లు అందించాలనే ఉద్దేశంతో పక్కగా చర్యలు తీసుకుంటున్నా.. కొన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంతో అనర్హులకూ ఈ పథకం కింద ఇళ్లు మంజూరయ్యాయి. వారు అప్‌లోడ్ చేసిన ఫొటోల ఆధారంగా, ముందుగానే బేస్‌మెంట్ వరకు నిర్మాణం చేసిన వారికి కూడా అప్రూవల్స్ లభించాయి. ఈ విషయంపై హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ సీరియస్‌గా తీసుకున్నారు. బేస్‌మెంట్ పూర్తయిన తరువాత తొలి విడతలో రూ. లక్ష చెల్లించే సమయంలో ఈ అనర్హులను గుర్తించినట్లు ఎండీ గౌతమ్ తెలిపారు. వెంటనే వీరికి మంజూరు చేసిన ఇళ్లను రద్దు చేసి, వారి స్థానంలో కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని ఆయన చెప్పారు. అంతేకాక, దీనికి బాధ్యులైన పంచాయతీ సెక్రటరీలను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు.మొదటి విడతలో సొంత భూమి ఉండి, ఇల్లు లేని వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నామని గౌతమ్ స్పష్టం చేశారు. కానీ తనిఖీల్లో బయటపడిన 1,950 మంది గతంలోనే ఇంటి నిర్మాణం ప్రారంభించి బేస్‌మెంట్ వరకూ నిర్మించారని పేర్కొన్నారు. అధికారుల తనిఖీల ప్రకారం, పథకం కింద దశల వారీగా అనేక స్థాయిల్లో పరిశీలన, అనంతరం కలెక్టర్ ఆమోదం ద్వారా లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ తెలిపారు. అయినప్పటికీ కొన్ని చోట్ల గల అలసత్వం వల్ల అనర్హులకు కూడా ఇళ్లు మంజూరయ్యాయని వివరించారు. ఈ అంశంపై అధికారులు తగిన చర్యలు తీసుకుంటూ, పథకం నిజమైన అర్హుల చేతికి చేరేలా చర్యలు ముమ్మరం చేశారు.

# స్పాంజ్ పార్కుల ఆవశ్యకత..

వరంగల్, ఆగస్టు 2, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వరద నీరు వృథాగా పోకుండా అధికారులు చర్యలు చేపట్టారు.

ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లోని ముంపు సమస్య అధికంగా ఉండటంతో.. రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రతిపాదనలు పంపినట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో.. వరద నీరు వృథాగా పోకుండా అధికారులు కీలక చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు 'స్పాంజ్ పార్కులను' ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ముంపు సమస్య ఎక్కువగా ఉన్నందున, రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడానికి ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశాలు జారీ చేశారు.స్పాంజ్ పార్కులు అనే ఆలోచన చెన్నై నగరం నుంచి ప్రేరణ పొందింది. సుమారు 11 ఏళ్ల క్రితం చెన్నై నగరాన్ని వరదలు తీవ్రంగా ముంచెత్తాయి. రహదారులు, కాలనీలు, విమానాశ్రయం పూర్తిగా నీట మునిగి ఐదు, ఆరు రోజుల పాటు జనజీవనం స్తంభించింది. ఈ అనుభవం నుంచి పాఠాలు నేర్చుకొని, వరద ముంపును తగ్గించడానికి చెన్నైలో 57 స్పాంజ్ పార్కులను ప్రతిపాదించగా, ప్రస్తుతం 21 పార్కులు నిర్మాణ దశలో ఉన్నాయి.స్పాంజ్ పార్కులు అనేక ప్రయోజనాలను అందిస్తాయి.. వాటిలో వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా వరదల తీవ్రతను గణనీయంగా తగ్గిస్తాయి.

ఈ పార్కులలో నిల్వ ఉన్న నీరు భూమిలోకి ఇంకి, భూగర్భ జలాల మట్టాన్ని పెంచుతుంది, తద్వారా వేసవిలో ఎదురయ్యే నీటి ఎద్దడిని అధిగమించవచ్చు. ఈ పార్కులను పచ్చదనంతో నిండిన ప్రాంతాలుగా అభివృద్ధి చేయవచ్చు.. ఇది నగరంలో పచ్చదనాన్ని పెంచడానికి దోహదపడుతుంది. అంతే కాకుండా.. ఈ పార్కుల నిర్మాణం తక్కువ ఖర్చుతో కూడుకున్నది.. కానీ ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది.గ్రేటర్ వరంగల్ పరిధిలో 45 లోతట్టు ప్రాంతాలు.. అలాగే వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో 25 ప్రధాన రహదారులకు తరచుగా వరద ముంపు సమస్య ఉంది. ఇలాంటి ప్రాంతాల్లోనే స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ సంచాలకురాలు ఆదేశించారు. వరంగల్, హనుమకొండలోని కొన్ని కీలక ప్రాంతాలు, ఇక్కడ స్పాంజ్ పార్కులను ఏర్పాటు చేయాలని ఇంజినీర్లు సూచిస్తున్నారు.

కాజీపేట ఎన్ఐటీ, హనుమకొండ వడ్డేపల్లి సెంటర్, అదాలత్ సెంటర్, నక్కలగుట్ట, కేయూసీ కూడలి, హనుమకొండ చౌరస్తా, అలంకార్, వరంగల్‌లో ములుగురోడ్, ఎంజీఎం సెంటర్, కాశీబుగ్గ, వరంగల్ అండర్‌బ్రిడ్జి, హంటర్‌రోడ్, పాపయ్యపేట వంటి ప్రాంతాల్లో వీటిని నిర్మించున్నట్లు తెలుస్తోంది.నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఇప్పటికే స్పాంజ్ పార్కు తరహాలో భారీ ఇంకుడు గుంత నిర్మాణం జరుగుతోంది. ఇది 9/5 అడుగుల పొడవు, 6/4 అడుగుల వెడల్పుతో 228 క్యూబిక్ మీటర్ల లోతు ఉంటుంది. ఇలాగే హసన్‌పర్తి, చింతగట్టు, టేకులగూడెం, తరాలపల్లి విలీన గ్రామాల్లో కూడా ఇలాంటి ప్రాజెక్టులు మొదలయ్యాయి. ఈ నమూనాను అనుసరించి, వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో స్పాంజ్ పార్కుల ఏర్పాటుకు తగిన స్థలాలను గుర్తించాలని కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. ఈ చర్యలతో వర్షాకాలంలో ప్రజలకు వరద కష్టాలు తీరుతాయని అధికారులు ఆశిస్తున్నారు.

# పోస్టాఫీసు ముందు మహిళలు

హైదరాబాద్, ఆగస్టు 2, వికారాబాద్ జిల్లాలో విచిత్ర సంఘటన చోటు చేసుకుంది. పరిగిలోని స్థానిక మహిళలు ఒక్కసారిగా పోస్టాఫీసు వద్ద పెద్ద ఎత్తున బారులు తీరారు. తెలంగాణ ప్రభుత్వం అందించే భాగ్యలక్ష్మి స్కీం ద్వారా రూ. 2,500 నగదు జమ అవుతోందని స్థానికంగా వదంతులు రావడంతో.. వందలాది మహిళలు ఆ డబ్బులు తీసుకుందామని.. పోస్టాఫీసులో అకౌంట్‌లు తెరిచేందుకు ఉదయాన్నే అక్కడికి చేరుకున్నారు. చిన్న పిల్లల్ని సైతం పట్టుకుని లైన్‌లో నిల్చున్నారు.అయితే ఇదంతా వట్టి పుకార్లు మాత్రమేనని.. భాగ్యలక్ష్మి స్కీంకు సంబంధించిన ఎలాంటి సర్క్యులర్ కూడా తపాలాశాఖకు రాలేదని.. సరైన సమాచారం కోసం ప్రజలు ప్రభుత్వ వెబ్‌సైట్లు, అధికారిక ప్రకటనలు ఫాలో అవ్వాలని తపాలా శాఖ సిబ్బంది కోరారు. అయితే తమ శాఖలో ఇలా అకౌంట్ల సంఖ్య పెరగడంతో సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పుడు ఈ అసత్య ప్రచారాల గురించే ఎందుకు చెప్పుకుంటున్నామంటే తాజాగా, తెలంగాణలోని మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు నెలకు రూ.2500 నగదును ఖాతాల్లోకి జమ చేస్తామని శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్? పార్టీ హామీ ఇచ్చింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత త్వరలో ఈ పథకం అమలుపై నిర్ణయం తీసుకొని అర్హులైన ప్రతి మహిళకు ఈ నగదును వారి ఖాతాల్లో జమ చేస్తామని చెప్పింది. అయితే ఈ పథకం అమలుపై ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన రాకపోయినా రాష్ట్రంలో ఓ పుకారు మాత్రం వేగంగా విస్తరించింది. ప్రభుత్వం పోస్టాఫీసులో ఖాతా ఉన్న వారికే మహాలక్ష్మి డబ్బులు ఇస్తుందన్నదే ఈ పుకారు. ఇంకేముంది ఆ సమాచారం నోటా ఈనోటా చేరి జనాలు పోస్టాఫీసులకు క్యూ కట్టేలా చేసింది. ఇది వికారాబాద్? జిల్లా పరిగిలో జరిగిందమహాలక్ష్మి పథకం ఆశిస్తున్న మహిళలు వందలాదిగా పోస్టాఫీసు వెళ్లి కొత్త ఖాతాలను తెరవడానికి బారులు తీరారు. ఉదయం నుంచి పోస్టాఫీసు ప్రాంగణం అంతా జనసందోహంతో మారిపోయింది. ఆధార్ కార్డులు, జీరాక్సులతో పోస్టాఫీస్? తెరవకముందే అంతా క్యూ కట్టారుఒకరికొకరు చెప్పుకోవడం వల్లే తాము ఇక్కడకు వచ్చామని సమాధానం ఇచ్చారు. ఇదే విషయం అడిగితే పోస్టల్ సిబ్బంది దీనిపై తమకు ఎలాంటి సమాచారం లేదన్నారని మహిళలు చెబుతున్నారు. ఖాతా తెరవడానికి పొద్దున్నే అన్ని పనులు మానుకొని వచ్చామని, గంటల తరబడి క్యూలైన్లో నిలబడాల్సి వచ్చిందని వాపోయారు.మాకే సమాచారం లేదు : పోస్టాఫీసు మేనేజర్?ను ఈ విషయంపై వివరణ కోరగా, తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సర్క్యులర్? లేదా ఆదేశాలు రాలేదని స్పష్టం చేశారు. అయితే వచ్చిన వారందరికి పొదుపు ఖాతాలు ఓపెన్ చేయిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, నగదు బదిలీలకు సంబంధించిన అధికారిక సమాచారం కోసం ప్రజలు ప్రభుత్వ వెబ్?సైట్లు, అధికారిక ప్రకటనలు, విశ్వసనీయ వార్తా సంస్థలను మాత్రమే అనుసరించాలని అధికారులు సూచిస్తున్నారు.హనుమకొండలోనూ సేమ్?సీన్ : ఇలాగే కొన్ని రోజుల క్రితం హనుమకొండలోనూ మహిళలు నిజమేనని పోస్టాఫీసులకు భారీగా క్యూ కట్టారు. వారు వారం రోజులుగా పోస్టాఫీసు చుట్టూనే పడిగాపులు కాశారు. పుకార్లు నమ్మి ఇలా ఖాతా తెరవడానికి వచ్చామని చెప్పారు.

# బీటెక్ రెండేళ్లు చదివాక బయటికి వెళ్లే అవకాశం

హైదరాబాద్, ఆగస్టు 2, బీటెక్ కోర్సులు, సిలబస్ నవీకరణకు సంబంధించిన జేఎన్‌టీయూ రెగ్యులేషన్-25 ముసాయిదా సిద్ధం అయింది. ఈ సంవత్సరం సిలబస్‌లో మార్పులు, కోర్సు అమరిక (స్ట్రక్చర్)పై ఇప్పటికే బీవోఎస్ (బోర్డ్ ఆఫ్ స్టడీస్) సమావేశాలు ముగిసిన విషయం తెలిసిందే.కాలేజీల ప్రిన్సిపాళ్ల నుంచి సూచనలు, సలహాలు : యూనివర్సిటీ అధికారులు, గుర్తింపు పొందిన కాలేజీల ప్రతినిధులతో పాటు ఐఐటీ, ఎన్ఐటీ, వివిధ పరిశ్రమల నిపుణుల సూచనల మేరకు వర్సిటీ అకడమిక్ అండ్ ప్లానింగ్ (డీఏపీ) అధికారులు గురువారం ముసాయిదాను సిద్ధం చేశారు. ఉపకులపతి టి.కిషన్‌కుమార్ రెడ్డి ఆమోదం మేరకు డీఏపీ డైరెక్టర్ వి.కామాక్షి ప్రసాద్ దీన్ని డీఏపీ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకుని వచ్చారు. ఈ ముసాయిదాపై కాలేజీల ప్రిన్సిపాళ్ల నుంచి సూచనలు, సలహాలకు శనివారం రాత్రి వరకు అవకాశం అచ్చారు. అనంతరం ఆర్-25 తుది నివేదిక తయారవుతుంది.ఇప్పటివరకు నాలుగు సంవత్సరాల బీటెక్ కోర్సులో 160 క్రెడిట్లు ఉండేవి. ప్రతి స్టూడెంట్?కు తప్పనిసరిగా 160 రావాల్సిందే. అప్పుడే యూజీ పట్టా వస్తోంది. దీనిలో మార్పు చేస్తూ మొత్తం క్రెడిట్లను 164కు పెంచుతూ అందులో 4 క్రెడిట్లకు మినహాయింపును ఇచ్చారు. అంటే 164లో 160 క్రెడిట్లు వస్తే పట్టా సాధించవచ్చు.పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ద్వితీయ, తృతీయ ఏడాదిలో ఉండే 4 నైపుణ్యాభివృద్ధి శిక్షణ సబ్జెక్టులకు ఒక్కోదానికి ఒక క్రెడిట్ ఇస్తారు.బీటెక్ రెండు సంవత్సరాలు చదివిన తరువాత కోర్సు నుంచి బయటికి వెళ్లాలని అనుకుంటే అవకాశం కల్పిస్తూ, రెండు సంవత్సరాలకు డిప్లొమా సర్టిఫికెట్ ఇస్తారు. తరువాత స్టూడెంట్? బీటెక్‌లో తిరిగి చేరాలని అనుకుంటే మొదట ప్రవేశించిన సంవత్సరం నుంచి ఎనిమిది సంవత్సరాలలోపు ఎప్పుడైనా మూడో ఏడాది నుంచి ఇంజినీరింగ్ కోర్సును పూర్తి చేసే అవకాశం కల్పించారు.మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సుల (మూక్స్)ను స్టూడెంట్స్? ముందస్తుగానే పూర్తి చేసుకునే అవకాశం ఇచ్చారు. పర్యావరణశాస్త్రం, భారతీయ జ్ఞాన పద్ధతులు, భారత రాజ్యాంగం కోర్సులకు క్రెడిట్ ఇస్తున్నారు.ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో ఒక సెమిస్టర్ ఎగ్జామ్? రాయలేకపోయిన స్టూడెంట్స్? తిరిగి పరీక్ష రాసుకునేందుకు సీబీటీ (కంప్యూటర్ ఆధారిత పరీక్ష)ను ప్రవేశపెట్టనున్నారు.ప్రతి కోర్సులో మైనర్ ప్రోగ్రామ్‌లు జత చేశారు. ఇంజినీరింగ్ రెండో సంవత్సరం నుంచే పరిశ్రమల స్థాపన దిశగా స్టూడెంట్స్?ను ప్రోత్సహించేలా స్టార్టప్‌లతో పాటు ఆంత్రప్రెన్యూర్‌షిప్ అవకాశాలను కల్పిస్తారు. గణిత ప్రయోగశాలలు సైతం ఏర్పాటు చేయనున్నారు.విదేశీ యూనివర్సిటీలతో ఒప్పందం : తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల హైదరాబాద్?లోని జేఎన్?టీ యూనివర్సిటీ అద్భుతమైన అవకాశం కల్పిస్తోంది. జర్మనీలో ఇంజినీరింగ్, ఎం.ఎస్. చేయడానికి, డ్యూయల్ డిగ్రీ, ఇంటిగ్రేటెడ్? ఇంజినీరింగ్ కోర్సులను అందించేందుకు జర్మనీలోని రెండు విశ్వవిద్యాలయాలతో జూన్ 20 న జేఎన్?టీయూ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకున్నారు.బాడెన్ ఊటెన్ బర్గ్‌లోని కేఎఫ్‌ఆర్ యూనివర్సిటీ, హాసెన్ రాష్ట్రంలోని కాసెల్ యూనివర్సిటీ ప్రతినిధులతో జేఎన్టీయూ ఉపకులపతి టి.కిషన్ కుమార్ రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇంజినీరింగ్, ఎంటెక్ కోర్సుల్లో అడ్మిషన్లు పొందేందుకు జేఈఈ మెయిన్స్, ఎప్‌సెట్‌లలో మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థులు, సీబీఎస్‌సీ 12వ తరగతిలో అత్యుత్తమ జీపీఏ కలిగిన విద్యార్థులే అర్హులని రిజిస్ట్రార్ డాక్టర్ కేవీరావు ఈ మేరకు వెల్లడించారు.

# జిఓ నెంబర్ 33ని తప్పనిసరిగా అమలు చేయాలి

## -ప్రభుత్వానికి నీట్ పరీక్ష రాసిన విద్యార్థుల తల్లిదండ్రుల మొర

హైదరాబాద్ తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేసే లక్ష్యంతో గత ఏడాది తీసుకువచ్చిన జీవో నెంబర్ 33 ఈ ఏడాది తప్పనిసరిగా అమలు చేసి ఇక్కడి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి నీట్ పరీక్ష రాసిన విద్యార్థుల తల్లిదండ్రులు మొరపెట్టుకున్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తల్లిదండ్రులు ఎస్ ఎన్ చారి, అంజయ్య, మధు సంధ్య తదితరులు మాట్లాడారు. జీఓ సక్రమంగా అమలు కాకపోతే ఇక్కడి విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 9వ తరగతి నుంచి 12వ తరగతి పూర్తి చేసిన వారు మాత్రమే స్థానికులుగా గుర్తించి సీట్లు కేటాయించే వెసులుబాటు ఇచ్చారని అన్నారు. అందుకు విరుద్ధంగా గత ఏడాది కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ప్రభుత్వం జీవోను సక్రమంగా అమలు చేయలేదని తెలిపారు. ఇక్కడి స్థానికత లేని విద్యార్థులు తప్పుడు సర్టిఫికెట్లతో అడ్మిషన్లు పొందారని ఆరోపించారు. దీంతో ఇక్కడి విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం ఎంబిబిఎస్ సీట్లకే పరిమితం కాదని పీజీలో కూడా అన్యాయం కొనసాగుతుందని అన్నారు. గత ఏడాది తరహాలో ఈ ఏడాది కూడా వైద్య విద్యలో సీట్లను కొల్లగొట్టే ప్రయత్నాలను ప్రభుత్వం అడ్డుకోవాలని కోరారు. జీవో 33 కఠినంగా అమలు కాకపోతే ఇక్కడ విద్యార్థులకు ఒక్క సీటు కూడా వచ్చే అవకాశం లేదని అన్నారు.

# మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య



హైదరాబాద్ మీర్పేట్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మనీషా (28) ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు 2020 బ్యాచ్ కి చెందిన కానిస్టేబుల్ . గత ఐద సంవత్సరాలుగా మీర్ పెట్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మనీషా, కుటుంబ కలహాల నేపథ్యంలో వారం రోజుల క్రితం నంది హీల్స్ లోని తన ఇంట్లో పురుగుల మందు తాగి అపస్మార్క స్థితికి చేరుకుంది. చికిత్స పొందుతూ నాంపల్లి కేర్ ఆస్పత్రిలో మరణించింది. మనీషా కుటుంబ సభ్యులు ఆస్పత్రి వద్ద ఆందోళన కు దిగారు. తన భర్త వేధింపుల కారణంగానే ఆత్మహత్య చేసుకోవచ్చని బంధువులు అనుమానిస్తున్నారు. మీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బీజేపీలో వ్యక్తిగత నిర్ణయాలుండవ్

### సొంత నిర్ణయాలను నాయకత్వంపై రుద్దబోం
### పదవుల కోసం ఏనాడూ పాకులాడబోం
### పార్టీ ఆదేశాలను శిరసావహిస్తాం
### దయచేసి పత్రికల్లో తప్పుడు వార్తలు రాయొద్దని కోరుతున్నా
### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వివరణ



కరీంనగర్ ఆగష్టు 2 భారతీయ జనతా పార్టీలో వ్యక్తిగత నిర్ణయాలు ఉండబోవని, ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలనేది పార్టీ నాయకత్వమే నిర్ణయిస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. "మాకు ఈ పదవి కావాలి? ఆ పదవి కావాలంటూ సొంత నిర్ణయాలను ఎన్నడూ పార్టీ నాయకత్వంపై రుద్దబోం. ఎందుకంటే బీజేపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ. నాయకత్వం ఏది చెబితే అది శిరసావహించి పనిచేస్తాం. పార్టీ నాయకత్వం తీసుకునే నిర్ణయాలను అమలు చేయడమే కార్యకర్తలుగా, నాయకులుగా మా బాధ్యత"అని పేర్కొన్నారు. ఈరోజు కరీంనగర్ జిల్లా చొప్పదండిలో కిసాన్ సమ్మాన్ నిధి, సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై వెళుతుండగా ఓ పత్రికలో తనను మంత్రి పదవి నుండి విముక్తి చేయాలంటూ వస్తున్న వార్తలపై మీడియా అడిగిన ప్రశ్నకు పైవిధంగా బదులిచ్చారు. భారతీయ జనతా పార్టీలో వ్యక్తిగత నిర్ణయాలు ఉండవు. ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలనేది పార్టీ నాయకత్వం ఆలోచిస్తుంది. పదవుల కోసం మేం ఎన్నడూ పాకులాడబోం. అంతేగానీ పార్టీ వద్దకు పోయి మాకు ఈ పదవి కావాలి? ఆ పదవి కావాలని సొంత నిర్ణయాలను పార్టీ నాయకత్వంపై రుద్దబోం. ఎందుకంటే బీజేపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ. పార్టీ ఆదేశాలను శిరసా వహిస్తాం. ఏది చెబితే అది చేస్తాం. దయచేసి ఇలాంటి తప్పుడు వార్తలు రాయొద్దని కోరుతున్నా. కాంగ్రెస్, బీఆర్ఎస్ ను చూసి బీజేపీ కూడా అట్లనే అని భావిస్తున్నారమో... అట్లా కాదు. బీజేపీలో సమష్టి నిర్ణయాలుంటాయి. వాటిని అమలు చేసే బాధ్యత కార్యకర్తలుగా మాపై ఉంటుంది. కమిట్ మెంట్ కలిగిన నాయకుడిగా భావిస్తాం.

# కామారెడ్డి డిక్లరేషన్ ను తుచ తప్పకుండా అమలు చేయాలి

### బిజెపి ఆద్వర్యం లో ఇందిరాపార్క్ వద్ద బారి ధర్నా
### బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు డిమాండ్

హైదరాబాద్ ఆగష్టు 2 ;2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీలకు అనేక హామీలు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను తుచ తప్పకుండా అమలు చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు డిమాండ్ చెసారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీలను మభ్యపెట్టే కాంగ్రెస్ కపట నాటకానికి వ్యతిరేకంగా, బీసీల హక్కుల కోసం శనివారం ఇందిరాపార్క్ ధర్నాచౌక్ లో జరిగిన బిజెపి ధర్నా లో పాల్గొని ప్రసంగించ్జరు. వవ సందర్భంగా రామ చంద్ర రావు మాట్లాడుతూ కామారెడ్డి సభకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో భారీ ఎత్తున ప్రకటనలు చేశారు. కానీ బీసీలకు ఇచ్చిన హామీలేవీ అమలు చేయలేదు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రకటించారు. బీసీల పేరుతో అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా కుట్ర చేస్తున్నారు.బీసీ సంక్షేమానికి ఏడాది రూ.20 వేల కోట్లు, ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు ఆ హామీని పూర్తిగా మరిచిపోయారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. బిజెపి ఆ బిల్లుకు భేషరతుగా మద్దతు తెలిపింది. ఆ తర్వాత ఆ బిల్లు అసెంబ్లీలో పాస్ అయింది. అయితే దాదాపు ఐదారు నెలలు గడిచినా ఎటువంటి కార్యాచరణ చేపట్టలేదు. హైకోర్టు మూడు నెలల్లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలంటూ చివాట్లు పెట్టిన తర్వాతనే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ సుకొచ్చింది.243ఆ(6) క్లాజ్ ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్లను నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉంది. అయినా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించకుండా, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కేంద్రంపై నిందలు వేస్తోంది.42% బీసీ డిక్లరేషన్ అనే హామీని కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. అప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా డిక్లరేషన్ను విడుదల చేశారు. ఇప్పుడు ఆ బిల్లును అమలు చేయాల్సిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానిదే. కానీ కేంద్రంపై నెపం మోపడం ఏమిటి? దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.42% బీసీ రిజర్వేషన్ల విషయంలో బీసీలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. కానీ అసలు నిజం ఏమిటంటే... అందులో కేవలం 32 శాతం మాత్రమే బీసీలకు ఇవ్వాలనుకుంటున్నారు. మిగతా 10 శాతం మాత్రం ఎంఐఎం చెప్పినట్టు, ఓవైసీ సోదరుల ఒత్తిడితో ముస్లింలకు కేటాయించాలని చూస్తున్నారు. మతపరమైన రిజర్వేషన్లను బీసీ రిజర్వేషన్ పేరిట తేవడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తోంది.బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే... 42% రిజర్వేషన్లలోని ముస్లింలకు కేటాయించిన 10% రిజర్వేషన్లను ఎత్తివేయాలి.బీసీ సామాజిక వర్గానికి చెందిన నరేంద్ర మోదీ గారిని ప్రధానమంత్రిగా చేసిన పార్టీ బిజెపి. బీసీ కమిషన్ను తీసుకొచ్చి, దానికి రాజ్యాంగబద్ధత కల్పించినది కూడా బిజెపియే.కేంద్ర కేబినెట్లో 27 మంది బీసీ మంత్రులు ఉన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఐదుగురు ముఖ్యమంత్రులు బీసీలు.1947 నుంచి ఇప్పటివరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గానీ, తెలంగాణలో గానీ ఒక్క బీసీని కూడా ముఖ్యమంత్రిగా చేయని పార్టీ కాంగ్రెస్.రాష్ట్రంలోని 9 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించగా.. అందుకో కేవలం ఒక్కరే బీసీ కావడం కాంగ్రెస్ వైఖరిని చూపిస్తోంది. కాంగ్రెస్ కేబినెట్లో కేవలం ముగ్గురు బీసీ మంత్రులే ఉన్నారు.గత ఉఊఓఆ ఎన్నికల్లో 50 బీసీ డివిజన్లలో 35 డివిజన్లు మజ్లిస్కు కేటాయించారు.

దీనివల్ల బీసీల హక్కులను కాలరాశారు. ఇప్పుడు బీసీలను మరోసారి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలి.బీఆర్ఎస్ హయాంలో ఎంబీసీ కార్పొరేషన్ను ఏర్పాటు చేశారు. కానీ ఎంబీసీల సంక్షేమం కోసం తగిన విధంగా పనిచేయలేదు. సంచార జాతుల సహా అనేక బీసీ కులాల అభివృద్ధిపై దృష్టి పెట్టలేదు.బీసీలకు పెద్దపీట వేస్తున్న బిజెపికి బీసీ సమాజం అండగా ఉంది. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బీసీలను భారతీయ జనతా పార్టీ నుంచి దూరం చేయాలనే కుట్ర చేస్తోంది.కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే 42% బీసీ రిజర్వేషన్లను పక్కాగా అమలు చేయాలి. దానికి బిజెపి మద్దతు తెలుపుతుంది. కానీ అందులో 10% ముస్లింలకు రిజర్వేషన్లు కేటాయించడం సరికాదు.దత్తాత్రేయ గారిని గరవర్నర్ గా, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్ గారిని రాజ్యసభ సీటు కేటాయించింది.

అనేకమంది బీసీలకు ఇతర పదవులు, హోదా కల్పించింది బిజెపి మాత్రమే. మరి కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఏ పదవులు ఇచ్చింది?కాంగ్రెస్ పార్టీలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. అందువల్ల బిజెపిని ప్రశ్నించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు.ఈ మహాధర్నాకు వచ్చిన బీసీలను చూసైనా సీఎం రేవంత్ రెడ్డి కళ్లు తెరువాలి. స్థానిక సంస్థల్లో 42% బీసీ రిజర్వేషన్లను తక్షణం అమలు చేయాలి.సీఎం రేవంత్ రెడ్డి 50 సార్లు ఢిల్లీకి వెళ్లినా... అక్కడ కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి అపాయింట్మెంట్ దొరకడంలేదు. అందుకే జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ల ధర్నా పేరుతో నాటకమాడుతున్నారు.బిజెపి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ. అత్యధికంగా బీసీ ఎంపీలు, మంత్రులు బిజెపిలో ఉన్నారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధికే బిజెపి విధానాలు కేంద్రీకృతమై ఉన్నాయి. ముద్ర లోన్లు, స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా వంటి పథకాలు బీసీల సంక్షేమం కోసం తీసుకురావడం జరిగింది. యూపీఏ హయాంలో కేంద్రంలో చిదంబరం మంత్రి పదవిలో ఉన్నప్పుడు, 2011లో సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ, కుల స్థితిగతులపై కులగణన జరిపారు. అయితే ఆ గణాంకాలను ఎందుకు బుట్టదాఖలుచేశారు? ఆ రిపోర్టును ఎందుకు బయటపెట్టలేదు?బీసీ రిజర్వేషన్ల విషయమై మాట్లాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం... మరి కర్ణాటకలో ఎందుకు అమలు చేయడం లేదు? అక్కడ కూడా మీ ప్రభుత్వమే కదా? కర్ణాటకలో మాదిరిగానే తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోంది.బీసీలకు పెద్దపీట వేసి న్యాయం చేసేది బిజెపియే.. రాబోయే ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని కోరుతున్నాం.

# ఆకట్టుకున్న ఏఐ ఎక్స్ పో ప్రదర్శన

విశాఖపట్నం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఈ రోజుల్లో అనేక విధాలుగా ప్రజల జీవితాల్లోకి ప్రవేశిస్తోంది. ఈ క్రమంలోనే సాంకేతిక నిపుణుల తో పాటు నేటి తరం విద్యార్థులు కూడా వారి మెదస్సుకు పదును పెట్టి కొత్త ఆవిష్కరణలు ప్రవేశపెడుతున్నారు.విశాఖలో ఓ పాఠశాల యాజమాన్యం నిర్వహించిన ఏఐ రోబోట్ ఎక్స్ పో ప్రదర్శనకు విశేష స్పందన వచ్చింది.ఈ ఎక్స్ పోలో విద్యార్థులు రూపొందించిన రోబోట్ పరికరాలను విద్యార్థులు ఆశక్తిగా తిలకించారు.వాటి పని తీరు,రూపొందించిన విదానాన్ని తెలుసుకున్నారు.ఈ ఎక్స్ పోలో ఏఐ శునకం.. అందరినీ ఆకట్టుకుంది.అచ్చం సాధారణ శునకంలాగే ప్రవర్తించడంతో అక్కడివారందరినీ ఆకర్షించింది.

# తొలి ఎఫ్ఎల్ఓ జాబ్ ఫెయిర్ ప్రారంభం

### పాల్గొన్న35 కంపెనీలు.. 1200 మంది ఉద్యోగార్థులు హాజరయ్యారు




హైదరాబాద్, ఆగస్ట్ 2 దేశంలోని ప్రముఖ మహిళల వ్యాపార సంస్థ ఎఫ్ఎల్ఓ ఆధ్వర్యంలో మొట్టమొదటి ఎఫ్ఎల్ఓ జాబ్ ఫెయిర్ హైదరాబాద్లోని అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్, సికింద్రాబాద్ లో శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ కలెక్టర్ హరి చందన దాసరి, ఎఫ్ఎల్ఓ మాజీ జాతీయ అధ్యక్షురాలు పింకీ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఎఫ్ఎల్ఓ జాతీయ వైస్ చైర్పర్సన్ కామిని సరాఫ్ కూడా ఈ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు.ఇది ఎఫ్ఎల్ఓ చరిత్రలోనే ప్రథమ జాతీయ స్థాయి జాబ్ ఫెయిర్గా నిలిచింది. దీని ద్వారా దేశవ్యాప్తంగా మహిళలకు, యువతకు నేరుగా ఉద్యోగ అవకాశాలు మరియు స్కిల్లింగ్ అవకాశాలు లభించేలా చేస్తోంది. దీన్ని తెలంగాణ డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ మద్దతుతో నిర్వహించారు.×ఊఆఈఅ బ్యాంక్, ఖజీఒఓ, ఏబీబబి ఆతిజీశ్రీ, ఉతీజీనిబీశ్రీవబ, అతీవజీఎబబీనీనివ, ఖీజీటప్ట్రజీ ఽఓ, ఎతిబతినీనివని, ఆతీ. ఖీజీనీ'బ ఇఔ, ఎనిబబీతీజీనిఞవ ఽజీజీబిష్ట్రత్తి, ఖనీశ్రీఎనీని లాంటి ప్రముఖ 35 కంపెనీలు ఇందులో పాల్గొన్నాయి. అకౌంట్స్, సేల్స్, డిజిటల్ మార్కెటింగ్, మైక్రోబయాలజీ, అడ్మిన్, డిజైన్ వంటి విభాగాల్లో ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 1,200 మంది ఉద్యోగార్థులు హాజరయ్యారు.ఈ సందర్భంగా హరి చందన దాసరి మాట్లాడుతూ "ఈఓా చేసిన ఈ ప్రయత్నం ఎంతో ప్రశంసనీయమైనది. యువత, ముఖ్యంగా మహిళలకు నేరుగా ఉద్యోగ అవకాశాలను కల్పించడం ద్వారా తెలంగాణలోని ఉపాధి వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయి.""నల్గొండలో ఇదే తరహా కార్యక్రమం చేసినప్పుడు 40 పోస్టులకు 10,000 మంది వచ్చారు. ఈ గ్యాప్ను తగ్గించాల్సిన అవసరం ఉంది. ఇది ఉద్యోగులు మరియు ఉద్యోగదారుల మధ్య మ్యాచ్ మేకింగ్ ? సమయోచిత ఆవశ్యకత," అని ఆమె పేర్కొన్నారు."ఉద్యోగులను నిలబెట్టుకోవాలంటే, సంస్థలు వారికి తామే ఈ సంస్థకు యజమానులమనే భావన కలిగించే వాతావరణాన్ని కల్పించాలి," అన్నారు. అలాగే, ×తెలంగాణ ప్రభుత్వం 65 ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చేందుకు ప్రణాళికలు వేస్తోందని× పేర్కొన్నారు.×పింకీ రెడ్డి×, ఈఓా మాజీ జాతీయ అధ్యక్షురాలు మాట్లాడుతూ: "ఈఓా 43 ఏళ్ల ప్రయాణంలో ఇది ఒక మైలురాయి. ఉద్యోగ అవసరాలు మరియు ఆశయాలను సమన్వయం చేస్తూ దేశవ్యాప్తంగా విస్తరించే స్థిరమైన వేదికను సృష్టించగలిగాం."ఈఓా హైదరాబాద్ చైర్పర్సన్ ప్రతిభా కుందా మాట్లాడుతూ: "హైదరాబాద్లో ఈ జాతీయ ఉద్యమాన్ని ప్రారంభించడం గర్వకారణం. ఇది మొదటివిడత మాత్రమే."ఆఇఖ డైరెక్టర్ జె. రాజేశ్వర్ రెడ్డి ఇప్పటివరకు 90,000 మంది ఉద్యోగార్థులు, 1500 కంపెనీలు ఆఇఖ పోర్టల్లో నమోదు అయ్యారు 2500 ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదలయ్యాయి× ప్రస్తుతం 10,000 ఖాళీలు అందుబాటులో ఉన్నాయి5 సంవత్సరాలలో 20 లక్షల మంది ఉద్యోగార్థులు, 10,000 కంపెనీలు, 2500 సంస్థలు మరియు లక్ష స్కిల్ అప్గ్రేడేషన్లు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు అన్నారు

# కూటమి ప్రభుత్వం - రైతు సంక్షేమ ప్రభుత్వం :

### ఎమ్మెల్యే చదలవాడ
### నరసరావుపేట నియోజకవర్గంలో రైతుల ఖాతాల్లో రూ.14.30 కోట్ల అన్నదాత సుఖీభవ నిధులు జమ
### ఇస్సపాలెం లో చెక్కు పంపిణీచేసిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట, రైతులు బాగుంటేనే అన్ని వర్గాల ప్రజలు బాగుంటారని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శనివారం నరసరావుపేట మండలం ఇస్సాపాలెం గ్రామంలో అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యఅతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ముందుగా రైతులకు నరసరావుపేట నియోజకవర్గంలో విడుదలైన రూ. 14.30కోట్ల చెక్కును పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోరుకునే ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సూపర్ సిక్స్ పథకాల అమలు గురించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ (ట్రాన్స్ఫర్) పద్ధతిలో నగదు జమ చేయబడిందన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల కింద మొత్తం రూ. 14.30 కోట్ల నిధులను విడుదల చేసినట్లు ప్రకటించారు. ఈ నిధులను చెక్కుల రూపంలో అర్హులైన రైతులకు అందజేశారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలవుతున్న ఈ పథకాల ద్వారా ఒక్కో రైతుకు రూ. 7,000 నగదు జమ చేయబడినట్లు ఆయన తెలిపారు. ఈ మొత్తంలో పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ. 2,000 మరియు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ. 5,000 అందిస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిన్న, సన్నకారు మరియు కౌలు రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రవేశపెట్టిన ఒక ప్రధాన సంక్షేమ కార్యక్రమంఅని అన్నారు. ఈ పథకం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజనతో అనుసంధానం చేయబడి, రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడం ద్వారా వారి జీవనోపాధిని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ నిధులు రైతులు ఖరీఫ్, రబీ పంటల సాగు కోసం విత్తనాలు, ఎరువులు, పంటల సంరక్షణ ఖర్చులు మొదలైన వాటికి ఉపయోగపడతాయని తెలిపారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. "రైతులు దేశానికి వెన్నెముక. వారి ఆర్థిక భరోసా కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. పీఎం కిసాన్ పథకంతో కలిపి ఈ నిధులు రైతులకు పెట్టుబడి సాయంగా ఉపయోగపడతాయి," అని ఆయన అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో ఈ పథకం కింద 20,425 మంది రైతులు లబ్ధి పొందినట్లు తెలిపారు. ఈ రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 7,000 చొప్పున జమ చేయబడినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మొత్తం రూ. 20,000 ను మూడు విడతలుగా సంవత్సరానికి రైతులకు అందజేయడం జరుగుతుందని, ఈ మొత్తంలో పీఎం కిసాన్ ద్వారా రూ. 6,000 మరియు అన్నదాత సుఖీభవ ద్వారా రూ. 14,000 రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# కేంద్ర రోడ్లు మరియు భవనాల శాఖ నితిన్ గట్కరి కి ఘనంగా వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి తిరుపతి పర్యటన నిమిత్తం విచ్చేసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని తిరిగి వెళుతున్న సందర్భంగా కేంద్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి నితిన్ గట్కరి ని రేణిగుంట విమానాశ్రయం నందు వీడ్కోలు పలికిన జిల్లా కలెక్టర్, శ్రీకాళహస్తి ఆర్డీఓ తో కలిసి శ్రీకాళహస్తి కే ప్రసిద్ధి చెందిన కలంకారి శాలువాతో సన్మానించి,శ్రీ కాళహస్తీశ్వర స్వామి అమ్మవారి చిత్రపటం అందించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. అలాగే నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించి కేంద్రమంత్రికి గడ్కరీకి వినతి పత్రం అందించారు.

# అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 2025 -26 మొదటి విడత నిధులు విడుదల

పత్తికొండ మండలంలో చక్రాల గ్రామంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 2025 - 26 మొదటి విడత నిధులు విడుదల చేసే కార్యక్రమానికి పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు ముఖ్యఅతిథిగా హాజరైనారు పత్తికొండ నియోజకవర్గం పరిధిలోని పత్తికొండ మద్దికేర తుగ్గలి క్రిష్ణగిరి వెల్దుర్తి ఐదు మండలాలలో 54774 మంది రైతు కుటుంబాలకు 37.83 కోట్ల రూపాయలు ఈరోజు ప్రభుత్వం నిధుల ను రైతుల ఖాతాలోకి జమ చేయబడును అలాగే పత్తికొండ మండలంలో 10081 మంది రైతు కుటుంబాలకు 6.91 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలోకి జమ జమవుతున్నాయి అదేవిధంగా చక్రాల గ్రామంలో 632 రైతులకు గాను 42.24 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగినది పత్తికొండ శాసనసభ్యులు మాట్లాడుతూ ఇది రైతు ప్రభుత్వం రైతులకి చెప్పిన దాని ప్రకారంగా సూపర్ సిక్స్ అమలులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ను అమలు చేయబడింది రైతులు పెట్టుబడి సాయం కింద తమ పంట పొలాలలో ఎరువులు పురుగుమందులు మరియు ఇతర వ్యవసాయ అవసరాల కోసం ఈ యొక్క జమైనటువంటి డబ్బులు రైతులకు ఉపయోగపడుతుందని అన్నారు అలాగే మండలంలో మొదటగా పత్తికొండ చెరువుకి నీళ్లు నింపుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు చెరువులకు నీళ్లు కచ్చితంగా విడుదల చేసి రైతులకి పంట పొలాలకు అవసరానికి వాడుకునే విధంగా తీసుకువస్తామని తెలిపారు అలాగే పత్తికొండ మండలంలో కిసాన్ డ్రోన్ పథకం కింద శ్రీ గరుడ కిసాన్ డ్రోన్ గ్రూపు మరియు స్వయంకృషి రైతు మిత్ర గ్రూపు సభ్యులకి డ్రోన్ల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు

# సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ

# కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు

**నాలుగు జిల్లాల్లో 9 ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ భవనాలు**
**త్వరలో గచ్చిబౌలిలో భవన శంకుస్థాపనకు ఏర్పాట్లు**
**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ : ఇప్పటికే స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నస్టంప్స్ %౮% రిజిస్ట్రేషన్ శాఖ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ఒకే చోట సేవలను అందించడానికి వీలుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించడం (రీఆర్గనైజేషన్)తో పాటు కార్పోరేట్ స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మించాలని నిర్ణయించింది.

దీనిపై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిగారు శనివారం రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా, పరిపాలనకు ఇబ్బంది లేకుండా సబ్%-%రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. అంతిమంగా ప్రజల సంతృప్తే ప్రధానమనే అంశాన్ని దృష్టిలో పెట్టుకొని పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలినవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో నాలుగు లేదా ఐదు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఒకే చోట ఇంటిగ్రేటెడ్ కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను రెండు చోట్ల, రంగారెడ్డి జిల్లాలో 14కు గాను మూడు చోట్ల , మేడ్చల్ జిల్లాలో 12కు గాను మూడు చోట్ల, సంగారెడ్డి , పఠాన్‌చెరువు కలిపి ఒకటి మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో కార్పోరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాలను నిర్మించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని ఇందుకు అవసరమైన భూమిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు.

ఇంటి గ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు.

మొదటగా హైదరాబాద్‌లోని గండిపేట, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, బాలానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను, గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటుందన్నారు.

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి ఈ బిల్డింగ్ నమూనాకు తుది రూపునిస్తామని, వీలైనంత త్వరితగతిన ఈ భవనానికి శంకుస్థాపన చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## 2036 ఒలింపిక్స్ కు రాష్ట్ర క్రీడాకారులను సిద్ధం చేయటమే ప్రభుత్వ సంకల్పం: మంత్రి వాకాటి శ్రీ హరి

### HICC Sports Conclave ను ప్రారంభించిన మంత్రి





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** యువతను క్రీడల వైపు మళ్ళిస్తూ , అంతర్జాతీయ స్థాయి క్రీడాకారు లుగా తీర్చి దిద్దు ట కు తెలంగాణ క్రీడల పాలసీని తీసుకురావడం జరిగిందని రాష్ట్ర క్రీడల యువజన సర్వీసుల పశుసంవర్ధక శాఖ మంత్రి వాకటి శ్రీహరి పేర్కొన్నారు.

శనివారం హెచ్ఐసీసీలో ఫస్ట్ ఎడిషన్ తెలంగాణ స్పోర్ట్స్ కన్ క్లేవ్ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసులు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోనే కొత్తగా స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తూ అన్ని క్రీడలకు సముచిత స్థానం కల్పిస్తూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తీసుకువచ్చిన ఈ పాలసీ ద్వారా క్రీడలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయని అన్నారు. క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ వాటి ప్రాముఖ్యతను పెంచే విధంగా నూతన క్రీడా విధానం అమలు చేస్తూ అమలు చేయుటలో పని చేస్తామని మంత్రి తెలిపారు. ఈ పాలసీ అమలులో గతంలో క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు, దీర్ఘకాలంగా క్రీడల్లో ఉన్న వారు, క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించే వారికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ప్రారంభిస్తున్న క్రీడల పాలసీ క్రీడల అభివృద్ధి కొరకు క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయుటకు దోహదపడుతుందని మంత్రి తన అభిప్రాయాన్ని తెలిపారు.

ఈ పాలసీలో పొందుపరిచిన జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహకుల సహాయ సహకారాలు తీసుకొని ఆస్థాయిలో క్రీడల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. 2036లో జరిగే ఒలింపిక్స్ ను లక్ష్యంగా చేసుకొని క్రీడాకారులకు ఆయా క్రీడలలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని, తమ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచే విధంగా క్రీడాకారులకు విధి విధానాలను కల్పిస్తూ ఈ పాలసీకి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపారని మంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం బడ్జెట్లో క్రీడలకు ఎక్కువ నిధులు కేటాయించిందని, క్రీడల స్టేడియాలకు, క్రీడాకారుల వసతులకు, వసతులకు క్రీడాకారులకు కల్పించే మౌలిక వసతులకు అధిక నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, అడ్వైజర్ జితేందర్ రెడ్డి, మాజీ మంత్రి వేణుగోపాల చారి, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేశ్ రంజన్, %ూూ% వైస్ ఛైర్మన్ మరియు ఎం.డి. సోనీ బాల, గోపిచంద్ అకాడమీ ఫౌండర్ పుల్లెల గోపీచంద్, ప్రముఖ క్రీడాకారులైన గగన్ నారంగ్, అంజు బాబి జార్జ్, సుమిత్ పాండే, అభినవ్ బింద్రా, రవికాంత్ రెడ్డి, నీలం బాబర్ దేశాయ్, తతగత ముఖర్జీ, సబనాయకన్ విశ్వనాథ్, అడిళ్ళ సుమరివాల, తదితరులు పాల్గొన్నారు.

## హస్తిన యాత్రలో అర్ధ శతకం సాధించిన సీఎం రేవంత్ రెడ్డి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు



హైదరాబాద్ ఆగష్టు 2 : హస్తిన యాత్రలో సీఎం రేవంత్ రెడ్డి అర్ధ శతకం సాధించారు.. 50 ట్రిప్స్.. జీరో రిజల్ట్స్ అని పేర్కొంటూ సీఎంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఫైల్స్‌తో కాకుండా%౫% ఫ్లైట్ బుకింగ్స్‌తో రేవంత్ రెడ్డి నడిపిస్తున్నారు. రేవంత్ ఢిల్లీ యాత్రలకు.. తెలంగాణకు ఏ సంబంధం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.కాంగ్రెస్ పాలన చేపట్టాక రేవంత్ చేసిన మూడు పనులు ఇవే.. మొదటి పని ఫ్లైటు టికెట్ బుక్ చేయడం! రెండో పని %-% ఢిల్లీకి పోవడం! మూడో పని ఖాళీ చేతులతో తిరిగి రావడం! అని కేటీఆర్ పేర్కొన్నారు. రైతన్నలు ఇబ్బందులను తట్టుకుని పండించిన పంటలకు మార్కెట్లో మద్దతు ధర లేదు.. రైతులు పొలాల్లో జల్లడానికి యూరియా లేదు.. సాగునీళ్లు రావు.. తాగునీళ్లు లేవు.. కాళేశ్వరం ఎత్తిపోతల మరమ్మతు పనులు జరగకుండా అడ్డుకుంటూ తెలంగాణకు ద్రోహం చేస్తున్నామన్న సోయి లేదు. బనకచర్ల నిర్మాణంతో తెలంగాణ శాశ్వతంగా నష్టపోతుందన్న ఆలోచన లేదు అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు.రెండు లక్షల ఉద్యోగాల ఊసు లేదు.. జాబ్ క్యాలెండర్ల జాడ లేదు. రుణమాఫీ కాలేదు %-% రైతు భరోసా రాలేదు. తులం బంగారం ఊసు లేదు.. రూ.4 వేల ఫించన్ జాడ లేదు. గురుకులాల గోడు పట్టదు %-% గురుకుల విద్యార్థుల ఆకలి కేకలు వినపడడం లేదు. కానీ రేవంత్ రెడ్డి 3 రోజుల్లో 3 ఫ్లైట్‌లు ఎక్కుతున్నాడు.. దిగుతున్నాడు. “ఒక్కసారి కాదు.. రెండు సార్లు కాదు.. 50 సార్లకు చేరిన హస్తిన యాత్ర. కానీ తెచ్చింది ఏమీ లేదు! శుష్కప్రియాలు.. శూన్య హస్తాలు. అయిననూ పోయి రావలె హస్తినకు అని పేర్కొంటూ రేవంత్‌పై కేటీఆర్ ధ్వజమెత్తారు.కానీ ఢిల్లీ యాత్రలతో మన రాష్ట్రానికి వచ్చిందేమిటి?? నో ప్రాజెక్ట్, నో ఫండింగ్, నో ప్యాకేజీ.. దానికి బదులు దక్కింది మాత్రం%౫% ఫోటో షూట్లు, వీడియోలు. విందు రాజకీయాలు! అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి కావాలి. ఢిల్లీకి యాత్రలు చేసే టూరిస్ట్ సీఎం కాదు! అని కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

## పార్లమెంట్ సాక్షిగా తప్పుడు లెక్కలు చెప్పడం శోచనీయం

**– రాష్ట్రానికి ఖరీఫ్ 2025కి కేటాయించిన యూరియా 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే –**
**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల**



హైదరాబాద్ ఆగష్టు 2: పార్లమెంట్ సాక్షిగా యూరియా సరఫరాపై తప్పుడు లెక్కలు చెప్పడం శోచనీయమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారు అన్నారు. రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించి, పార్లమెంట్ లో మాత్రం 20.20 లక్షల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని చెప్పడం వలన రాష్ట్ర రైతులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉందని మంత్రిగారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో యూరియా పరిస్థితులపై కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయమంత్రి అనుప్రియ పటేల్ గారికి కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల విభాగం రాష్ట్రానికి కేటాయించిన ఎరువుల లేఖను జతపరిచి మంత్రి తుమ్మల లేఖ రాశారు. ఖరీఫ్ 2025 కోసం రాష్ట్రానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేటాయించిందని, కేటాయించిన దానిలో కూడా నెలవారి సరఫరా చేయాల్సిన దానికంటే తక్కువగా సరఫరా చేయడం వలన రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని లేఖలో పేర్కొన్నారు. ఎప్రిల్ నుండి జులై వరకు కేటాయింపుల ప్రకారం 6.60 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా చేయాల్సి ఉండగా, కేంద్రం 4.36 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసిందని, దీంతో రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈ పరిస్థితులు ఉన్నాయని గుర్తుచేశారు. యూరియా కొరతపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జెపి నడ్డాగారికి లేఖలు కూడా రాయడం జరిగిందని లేఖలో పేర్కొన్నారు. పార్లమెంట్ లాంటి వేదికలలోకూడా తప్పుడు లెక్కలు సమర్పించడం రాష్ట్రాల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని, జులై మాసం వరకు కేటాయింపుల ప్రకారం సరఫరా కాని 2.24 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కలుపుకొని, ఆగస్టు నెలకు కేటాయించిన యూరియాను త్వరగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారు లేఖలో కోరారు.

# విద్య,వైద్య రంగాల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు

# రాష్ట్ర కార్మిక,ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 : రాష్ట్రంలో విద్య,వైద్య రంగాలను బలోపేతం చేసి అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక,ఉపాధి,గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.శనివారం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్లోని కాకతీయ కాలనీలో ఆధునీకరించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డి.సి.పి.ఎ. భాస్కర్,జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య లతో కలిసి ప్రారంభించి విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు అందించిన అనంతరం పాఠశాల ఆవరణలో వన మహోత్సవం -2025 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రేషన్కార్డుల పంపిణీ కార్యక్రమంలో మండల తహశిల్దార్ సతీష్ కుమార్, క్యాతన్పల్లి మున్సిపల్ కమీషనర్ రాజు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...మనిషి జీవితంలో విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉందని,ప్రతి ఒక్కరు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్,మూత్రశాలలు ఇతర సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యా రంగ అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలోని ఒక్కొక్క నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని,చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని సోమనపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ను ఏర్పాటు చేయం జరిగిందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని,సొంత స్థలం కలిగి ఉండి అర్హత గల వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేసి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు అందించడం జరుగుతుందని,ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుందని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని,ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించామని తెలిపారు.ఆరోగ్యశ్రీ పథకంలో 5 లక్షల రూపాయల పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడంతో మరిన్ని రకముల వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్దిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్,ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులందరికీ 3 నెలలకు సరిపడా సన్నబియ్యం ను ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు.రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమచేసి పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వెనుకబడిన తరగతుల వసతి గృహం, పలు పాఠశాలలలో భోజనశాల, వంట శాల ఏర్పాటు కొరకు అందిన ప్రతిపాదనలు పరిశీలించి త్వరలోనే అనుమతించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య,వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని,జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రస్తుతం 70 శాతం మంది విద్యార్థులు తరగతులకు హాజరవుతున్నారని, విద్యార్థుల హాజరు శాతాన్ని 100 శాతానికి పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 3 వేల నుండి 3 వేల 500 మంది విద్యార్థులు పాఠశాలలలో చేరుతుండగా,ఈ విద్యా సంవత్సరంలో 7 వేల మంది పిల్లలు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలను కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నామని, ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఉప కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని,అవసరమైన మందులను అందుబాటులో ఉంచడంతో పాటు ఆసుపత్రులలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. రేషన్కార్డుల కొరకు అందిన 3 వేల 967 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత కలిగిన 3 వేల 220 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని తెలిపారు.అనంతరం అర్హత గల లబ్దిదారులకు రేషన్కార్డుల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో జిల్లా క్రీడాకారుల ప్రతిభ అభినందనీయం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 :జూలై 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు హైదరాబాద్ లోని షేక్ పేటలో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో జిల్లా క్రీడాకారుల ప్రతిభ అభినందనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి, ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్ రాజేష్ లతో కలిసి క్రీడాకారులను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో ఖేలో ఇండియా బాక్సింగ్ క్రీడాకారులు బి.అనురాగ్ -బంగారు పతకం,ఎం. అశ్వద్ -వెండి పతకం,బి. రుత్విక్ కుమార్,జి.శ్రీనాథ్ లు కాంస్య పతకాలు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఈ నెల 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్ లోని నోయిడా లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన బి. అనురాగ్,రాష్ట్ర టీమ్ కోచ్ గా ఎంపికైన ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్ సిహెచ్.రాజేష్ లు జాతీయస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## హరి చందన మరియు పింకీ రెడ్డి చేత తొలి ఎఫ్ఎల్ఓ జాబ్ ఫెయిర్ ప్రారంభం

### పాల్గొన్న35 కంపెనీలు.. 1200 మంది ఉద్యోగార్థులు హాజరయ్యారు




హైదరాబాద్, ఆగస్ట్ 2 : దేశంలోని ప్రముఖ మహిళల వ్యాపార సంస్థ ఎఫ్ఎల్ఓ ఆధ్వర్యంలో మొట్టమొదటి ఎఫ్ఎల్ఓ జాబ్ ఫెయిర్ హైదరాబాద్లోని అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్, సికింద్రాబాద్ లో శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ కలెక్టర్ హరి చందన దాసరి, ఎఫ్ఎల్ఓ మాజీ జాతీయ అధ్యక్షురాలు పింకీ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఎఫ్ఎల్ఓ జాతీయ వైస్ చైర్పర్సన్ కామిని సరాఫ్ కూడా ఈ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు.ఇది ఎఫ్ఎల్ఓ చరిత్రలోనే ప్రథమ జాతీయ స్థాయి జాబ్ ఫెయిర్గా నిలిచింది. దీని ద్వారా దేశవ్యాప్తంగా మహిళలకు, యువతకు నేరుగా ఉద్యోగ అవకాశాలు మరియు స్కిల్లింగ్ అవకాశాలు లభించేలా చేస్తోంది. దీన్ని తెలంగాణ డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ మద్దతుతో నిర్వహించారు. ఎణఖీజ బ్యాంక్, ౹ఖుఎవీ, జీబర్ ణఖుశ్రీ, +తీఖుఅబశ్రీవం, జతీఖుఎర్శీఅవ, ఝఎస్త్ఖు ఎమీ, ఎఅంఅశీఉవని, ణతీ. ఝశీ ' ం జుచీ, ×అంబతీఖుఅఎవ ౹ఖుఫ్ష్టఅ,ౣశీశ్రీఎశీఅ లాంటి ప్రముఖ 35 కంపెనీలు ఇందులో పాల్గొన్నాయి. అకౌంట్స్, సేల్స్, డిజిటల్ మార్కెటింగ్, మైక్రోబయాలజీ, అడ్మిన్, డిజైన్ వంటి విభాగాల్లో ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 1,200 మంది ఉద్యోగార్థులు హాజరయ్యారు.ఈ సందర్భంగా హరి చందన దాసరి మాట్లాడుతూ " ఖీూ చేసిన ఈ ప్రయత్నం ఎంతో ప్రశంసనీయమైనది. యువత, ముఖ్యంగా మహిళలకు నేరుగా ఉద్యోగ అవకాశాలను కల్పించడం ద్వారా తెలంగాణలోని ఉపాధి వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయి.""నల్గొండలో ఇదే తరహా కార్యక్రమం చేసినప్పుడు 40 పోస్టులకు 10,000 మంది వచ్చారు. ఈ గ్యాప్ను తగ్గించాల్సిన అవసరం ఉంది. ఇది ఉద్యోగులు మరియు ఉద్యోగదారుల మధ్య మ్యాచ్ మేకింగ్ సమయోచిత ఆవశ్యకత," అని ఆమె పేర్కొన్నారు."ఉద్యోగులను నిలబెట్టుకోవాలంటే, సంస్థలు వారికి తామే ఈ సంస్థకు యజమానులమనే భావన కలిగించే వాతావరణాన్ని కల్పించాలి," అన్నారు. అలాగే, లితెలంగాణ ప్రభుత్వం 65 ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చేందుకు ప్రణాళికలు వేస్తోందనిలి పేర్కొన్నారు.లిపింకీ రెడ్డిలి, ఖీూ మాజీ జాతీయ అధ్యక్షురాలు మాట్లాడుతూ: ఖీూ 43 ఏళ్ల ప్రయాణంలో ఇది ఒక మైలురాయి. ఉద్యోగ అవసరాలు మరియు ఆశయాలను సమన్వయం చేస్తూ దేశవ్యాప్తంగా విస్తరించే స్థిరమైన వేదికను సృష్టించగలిగాం. ఖీూ హైదరాబాద్ ఛైర్పర్సన్ ప్రతిభా కుందా మాట్లాడుతూ: "హైదరాబాద్లో ఈ జాతీయ ఉద్యమాన్ని ప్రారంభించడం గర్వకారణం. ఇది మొదటివిడత మాత్రమే. ణజుజు డైరెక్టర్ జె. రాజేశ్వర్ రెడ్డి ఇప్పటివరకు 90,000 మంది ఉద్యోగార్థులు, 1500 కంపెనీలు ణజుజు పోర్టల్లో నమోదు అయ్యారు 2500 ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదలయ్యాయిలి ప్రస్తుతం 10,000 ఖాళీలు అందుబాటులో ఉన్నాయి5 సంవత్సరాలలో 20 లక్షల మంది ఉద్యోగార్థులు, 10,000 కంపెనీలు, 2500 సంస్థలు మరియు లక్ష స్కిల్ అప్గ్రేడేషన్లు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు అన్నారు

## బీజేపీలో వ్యక్తిగత నిర్ణయాలుండవ్

### సొంత నిర్ణయాలను నాయకత్వంపై రుద్దబోం
### పదవుల కోసం ఏనాడూ పాకులాడబోం
### పార్టీ ఆదేశాలను శిరసావహిస్తాం
### దయచేసి పత్రికల్లో తప్పుడు వార్తలు రాయొద్దని కోరుతున్నా
### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వివరణ



కరీంనగర్ ఆగష్టు 2 : భారతీయ జనతా పార్టీలో వ్యక్తిగత నిర్ణయాలు ఉండబోవని, ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలనేది పార్టీ నాయకత్వమే నిర్ణయిస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. "మాకు ఈ పదవి కావాలి? ఆ పదవి కావాలంటూ సొంత నిర్ణయాలను ఎన్నడూ పార్టీ నాయకత్వంపై రుద్దబోం. ఎందుకంటే బీజేపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ. నాయకత్వం ఏది చెబితే అది శిరసావహించి పనిచేస్తాం. పార్టీ నాయకత్వం తీసుకునే నిర్ణయాలను అమలు చేయడమే కార్యకర్తలుగా, నాయకులుగా మా బాధ్యత"అని పేర్కొన్నారు. ఈరోజు కరీంనగర్ జిల్లా చొప్పదండిలో కిసాన్ సమ్మాన్ నిధి, సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై వెళుతుండగా ఓ పత్రికలో తనను మంత్రి పదవి నుండి విముక్తి చేయాలంటూ వస్తున్న వార్తలపై మీడియా అడిగిన ప్రశ్నకు పైవిధంగా బదులిచ్చారు. భారతీయ జనతా పార్టీలో వ్యక్తిగత నిర్ణయాలు ఉండవు. ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలనేది పార్టీ నాయకత్వం ఆలోచిస్తుంది. పదవుల కోసం మేం ఎన్నడూ పాకులాడబోం. అంతేగానీ పార్టీ వద్దకు పోయి మాకు ఈ పదవి కావాలి? ఆ పదవి కావాలని సొంత నిర్ణయాలను పార్టీ నాయకత్వంపై రుద్దబోం. ఎందుకంటే బీజేపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ. పార్టీ ఆదేశాలను శిరసా వహిస్తాం. ఏది చెబితే అది చేస్తాం. దయచేసి ఇలాంటి తప్పుడు వార్తలు రాయొద్దని కోరుతున్నా. కాంగ్రెస్, బీఆర్ఎస్ ను చూసి బీజేపీ కూడా అట్లనే అని భావిస్తున్నారమో... అట్లా కాదు. బీజేపీలో సమష్టి నిర్ణయాలుంటాయి. వాటిని అమలు చేసే బాధ్యత కార్యకర్తలుగా మాపై ఉంటుంది. కమిట్ మెంట్ కలిగిన నాయకుడిగా భావిస్తాం.

## అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 10133 రైతులకు లబ్ధి:

## ఏ.ఓ మల్లేష్ కుమార్

సి.బెళగల్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పెట్టుబడి సాయం కింద అందించే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద సి.బెళగల్ మండలంలోని 10133 మంది రైతులకు లబ్ధి చేకూరిందని సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ అన్నారు. సి.బెళగల్ మండలానికి అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా ఆరు కోట్ల 51 లక్షల రూపాయలు పెట్టుబడి సాయం కింద రైతులకు ఖాతాలలో ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి సంవత్సరం అర్హత కలిగిన ప్రతి రైతుకు 20వేల రూపాయలను ప్రభుత్వం విడుదల చేస్తుందని తెలిపారు.శనివారం మొదట విడత పీఎం కిసాన్ 2000 రూపాయలు, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఐదు వేల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసిందని తెలిపారు. అలాగే కౌలు రైతులకు కూడా త్వరలో ఈ పంట నమోదు అయిపోయిన వెంటనే వారికి కూడా రెండు విడతల్లో అన్నదాత సుఖీభవ, పి.ఎం కిసాన్ డబ్బులను వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

# దళిత బందు సాధన సమితి పేరు వాడుకున్న పైరవి దారులను వదిలిపెట్టం ఖబర్దార్

## దళిత బంధు సాధన సమితి ఇన్చార్జ్ కోలుగూరి సురేష్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 02**దళితబందు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలుగూరి సురేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం మొదటి విడత ఇచ్చిన తర్వాత రాష్ట్రంలో సాధారణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దళిత బంధు పథకాన్ని కొనసాగించకుండా ఈ పథకాన్ని పట్టించుకోకుండా ఉన్న సందర్భంలో రెండో విడత రావలసిన లబ్ధిదారులు ఎంతమంది నిధులను విడుదల చేయాలని అధికారులను కలుస్తున్న క్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం లోని లబ్ధిదారులందరూ మాకు సహకరించడం జరిగింది ఈ క్రమంలోనే దళిత బంధు సాధన సమితిని స్థాపించి నియోజకవర్గంలోని ప్రతి దళితుల్ని ఏకం చేసి ప్రభుత్వం మీద అనేక కార్యక్రమాలు చేయడం జరిగింది . ఇలా దళిత బంధు సాధన సమితి అనేకసార్లు ముందస్తు అరెస్టులు ఇంకా ఎన్నో కేసులు చాలా ఇబ్బందులకు గురైన తర్వాత ఈ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 27న రెండో విడత నిధులను ఇస్తున్నట్లు ఒక ప్రకటన చేసింది ఇది మొదలుకొని చాలా మంది సామాన్య లబ్ధిదారులను మధ్యవర్తిత్వం చేస్తూ మేము కూడా పోరాటం చేసిన వాళ్లమే అంటూ వాళ్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారు అంతేకాకుండా నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులను సాధన సమితి పేరు చెబుతూ మాకు పని చేయాలంటూ దౌర్జన్యంగా ఇబ్బందులు చేస్తూ ఉన్నారు కాబట్టి ఈ విషయాన్ని అటు లబ్ధిదారులు ఇటు ప్రభుత్వ అధికారులు స్పందించి అలాంటి వ్యక్తులు చేత మోసపోకుండా ఇబ్బంది పడకుండా ఉండాలని దళిత బంధు సాధన సమితి ఒక ప్రకటనలో తెలియజేసింది అదేవిధంగా వీణవంక మండల ఇన్చార్జి అయిన మహంకాళి రమేష్ మరియు గాజుల కుమార్ ఆ మండలంలోని అన్ని గ్రామ కమిటీలను కలుపుకొని అనేక కార్యక్రమాలు సాధన సమితిగా చేయడం జరిగింది అదేవిధంగా జమ్మికుంటలో కోలుగూరి నరేష్ మరియు కోడెపాక రక్షిత్ లు ఈ మండలంలోని అన్ని గ్రామ కమిటీలను వేసుకొని సాధన సమితి సభ్యులుగా ఉన్నారు అలాగే ఇల్లంతకుంట మండలంలో రామంచ రాకేష్ మరియు ఇనుగాల బిక్షపతి అన్ని గ్రామ కమిటీలను కలుపుకొని అనేక పోరాటాలకు సహకరించిన వ్యక్తులు అదే విధంగా హుజురాబాద్ లో ఆకినపల్లి ఆకాష్ మరియు ఉదయ్ లు సాధన సమితి సభ్యులుగా అనేక కార్యక్రమాలు చేసాము కాబట్టి ఇకనుండి సాధన సమితి పేరు చెప్పుకొని ఎవరు ఎలాంటి చర్యలకు పాల్పడ్డా వారిపై దళిత బంధు సాధన సమితి కఠినమైన చర్యలలో భాగంగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరుగుతుంది కాబట్టి లబ్ధిదారులు మరియు ప్రభుత్వ అధికారులు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని దళితబందు సాధన సమితి కమిటీ తరుపున తెలియజేస్తున్నాం

# మర్పల్లిలో రేషన్ కార్డు పంపిణీ

## ప్రజల క్షేమం కొరకు కార్యక్రమాలు నిరంతరం ఉంటాయి

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 2 ( ప్రజాబలం )** వికారాబాద్ జిల్లా:మర్పల్లి/మండల కేంద్రంలో కొత్త రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ కార్యక్రమాలు ప్రజల క్షేమం కొరకు నిరంతరం ఉంటాయని తెలిపారు,రేషన్ కార్డు అనేది సామాజిక భద్రత భద్రత కలిగించేది అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు ప్రతి పేదవాడు కడుపునిండా సన్న బియ్యం తింటున్నాడు అంటే కేవలం తెలంగాణ సర్కార్ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంత మంచి సంక్షేమ పథకాన్ని ప్రారంభించడం అదృష్టంగా భావించాలని తెలిపారు రానున్న రోజుల్లో మర్పల్లి మండలానికి పరిశ్రమలు తేవడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు,మన మండల పరిధిలోని ఘనపూర్ కనుకోడ్ పరిసరాల ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు,వికారాబాద్ డివిజన్ అంటే ప్రసాద్ కుమార్ కు ఎనలేని అభిమానం ప్రేమ మరి అందులో మర్పల్లి మండల్ అంటేనే గడ్డం ప్రసాద్ కుమార్ కు గుండెకాయ లాంటిదని తెలిపారు,నిరుపేద కుటుంబాలకు ఆసరాఅని తే లీపారు కరక్రమంలోరాష్టనాయకులు రాంలుయాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి తాసిల్దార్ పురుషోత్తం మండల్ ప్రెసిడెంట్ తుమ్మల సురేష్ కుమార్ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ కృష్ణారెడ్డి సహకార సంఘం వైస్ చైర్మన్ పసియోద్దీన్ జిల్లా ఉపాధ్యక్షులు గణేష్ సీనియర్ నాయకులు రామేశ్వర్ ప్రభాకర్ సురేష్ సాయి గోపాల్ రాజు పెద్దలు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సదుపాయాలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 :** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజల కోసం మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.శనివారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు,పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఆసుపత్రులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని,అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వైద్యులు,సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని,ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. మండల తహశిల్దార్ సతీష్కుమార్ తో కలిసి మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాలను సందర్శించి వంటశాల,మూత్రశాలలు, తరగతి గదులు, హాజరు పట్టికలు, పరిసరాలను పరిశీలించారు.ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు.విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను తెలుసుకున్నారు. అనంతరం మండల తహశిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన భూ సమస్యల సంబంధిత దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వివిధ రకాల ధృవపత్రాల మంజూరు కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు. అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంట సాగుకు పటిష్ట చర్యలు

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## ఈ ఏడాది సాగు లక్ష్యం రెండు వేల ఎకరాలు

## సబ్సిడీ పై డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, రైతులకు నాలుగు ఏండ్ల పాటు ప్రోత్సాహకం అందజేత

## ఐడీఓసీలో వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏవో, ఏఈఓలకు అవగాహన సమావేశం





**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు - 02 (ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగుకు పటిష్ట చర్యలు తీసుకుని పక్కా ప్రణాళిక ప్రకారం లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం 2025-26లో ఆయిల్ పామ్ సాగు పెంచేందుకు అవగాహన సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వ్యవసాయ శాఖ,
ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సంయుక్త సమావేశాన్ని ఏవో, ఏఈఓలకు శనివారం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పెంచేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆయిల్ పామ్ మొక్కలు సరఫరా చేసేందుకు ప్రీ యూనిక్యూ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కేటాయించిందని తెలిపారు. ఆయిల్ పామ్ నర్సరీని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్ద బోనాల వద్ద రెండు ఎకరాల్లో ఏడాది వయసు ఉన్న మొక్కలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. నీటి పారుదల సౌకర్యం ఉన్న రైతులకు మొక్కలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలాల వారిగా ఎంత టార్గెట్ ఇచ్చారు? ఎంత పూర్తి చేశారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సరీ ఎక్కడ ఉంది? దానిలో ఎన్ని మొక్కలు? ఏ విత్తనం వాడుతున్నారని మొక్కలు సరఫరా చేసే కంపెనీ బాధ్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఆయిల్ పామ్ సాగు కోసం డ్రిప్ ఇరిగేషన్ అందుబాటులో ఉందని వెల్లడించారు. జనరల్ కేటగిరీ రైతులకు 80 శాతం, సన్న, చిన్న కారు రైతులకు 90 శాతం, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందిస్తామని తెలిపారు.జిల్లాలో 772 మంది రైతులు 2280 ఎకరాల్లో సాగు చేస్తున్నారని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం మరో రెండు వేల ఎకరాలు లక్ష్యంగా నిర్ణయించినట్లు కలెక్టర్ వెల్లడించారు. రెండు శాఖల అధికారులు సమన్వయంతో ఆయిల్ పామ్ సాగుతో కలిగే ప్రయోజనాలు వివరించాలని తెలిపారు. దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారని వివరించారు. అధికారులు నిర్ణయించిన లక్ష్యం తప్పకుండా పూర్తి చేయాలని సూచించారు. అర్హత, ఆసక్తి ఉన్న రైతులు తమ పరిధిలోని వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు.

ప్రతి వారం వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని, నిర్ణయించిన లక్ష్యం ఎంత వరకు పూర్తి చేశారో ఆరా తీయాలని అధికారులను. అసైన్డ్ భూముల సాగు చేస్తున్న రైతుల పై దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ సాగు పెంచేలా చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ డి డి శేఖర్, జిల్లా ఉద్యానవనఅధికారి లత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# 42 శాతం రిజర్వేషన్లు సాధించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తాం

## బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేస్తున్న బిజెపి నేతలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్

హైదరాబాద్ ఆగష్టు 2: 42 శాతం రిజర్వేషన్లు సాధించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తా మని మంత్రి పొన్నం ప్రబాకర్ స్పష్టం చేసారు.ప్రజా పాలన ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ నుండి మొదలు కుల గణన చేసి న్యాయపరమైన చిక్కులు లేకుండా బీసీలకు రాజకీయ విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ శాసనసభ ద్వారా చట్టం చేసి గవర్నర్ కి పంపించి అక్కడినుండి రాష్ట్రపతికి పంపించడం వరకు మేము చిత్తశుద్ధితో పనిచేస్తున్నాంరాష్ట్రపతి ఆమోదం పొందాల్సిన ఈ బిల్లు పై బిజెపి కడుపులో కత్తులు పెట్టుకొని అలుముకునే ప్రయత్నం చేస్తున్నారుశాసన సభ లో బీసీలకు రిజర్వేషన్లపై మద్దతు ఇచ్చి ముస్లింల పేరు మీద అడ్డుకుంటున్నారుకేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తప్పులు ఉంటే సవరించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆమోదింపజేయాలిబీసీ లకు న్యాయం చేయాలిబలహీన వర్గాల వ్యతిరేకి రామచంద్రరావు చేసే ధర్నాలు మీరు పాల్గొని మీరు కూడా బలహీన వర్గాల వ్యతిరేకి గా మారుతున్నారుబిజెపి నేతలు బీసీలు రిజర్వేషన్లు సాధించాలనుకుంటే ఈ ధర్నా ఢిల్లీలో చేయాలి ప్రధాని మోడీని ఒప్పించండిఈ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు సాధించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని భావిస్తుందితెలంగాణ ఉద్యమంలో జేఏసీ ఏర్పాటు చేసుకొని రాష్ట్రాన్ని సాధించుకున్నామో ఇప్పుడు బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయడానికి బీసీ సంఘాలు మేధావులు కదలాలిరేపు 4 తారీఖు అందరం ఢిల్లీ వెళ్దాం రండి మన రిజర్వేషన్లు సాధించుకుందాంబీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు ధర్నా చేయాల్సింది హైదరాబాద్ లో కాదు ఢిల్లీ లో చేయాలికేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధర్నా చౌక్ లో కూర్చుంటున్నారుమీరు ప్రధాన మంత్రి కి ఒక్క మాట చెప్తే తెలంగాణ లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయిబీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు పక్కా బీసీ ల వ్యతిరేకికామారెడ్డి డిక్లరేషన్ నుండి కుల గణన , బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్టం చేసి గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతి పంపేవరకు మేము మా చిత్తశుద్ధి నిరూపించుకున్నాంముస్లిం ల పేరు చెప్పి రిజర్వేషన్లు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారుకడుపులో కత్తులు పెట్టుకొని అలుముకున్న విధంగా బీజేపీ నేతలు చూస్తున్నారుతెలంగాణ యావత్ బీసీ నేతలు,కుల సంఘాలు ఐక్యం కావాలి మన

# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలు

## బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టించాలి

## ఐసీడీఎస్ సూపర్ వైజర్ వాణి







**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఆగస్టు 02 :** ప్రతి తల్లి బిడ్డ పుట్టిన గంటలోపు పాలు పట్టించాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ వాణి పేర్కొన్నారు.శనివారం మంచిర్యాల జిల్లాలోని వెంకట్రావుపేట సెక్టార్, వెంకట్రావుపేట 2 వ అంగన్వాడీ సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...తల్లి పాల ప్రాముఖ్యత,పుట్టిన గంట లోపే తల్లి పాలు పట్టించాలని,6 నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని,7 నెలల నుండి 2 సంవత్సరాల పిల్లలకీ అనుబంధ పోషకాహారం తో పాటు తల్లి పాలు కొనసాగించాలని, పిల్లలకి ఇవ్వ వలసిన పౌష్టికాహారం గురించి చెప్పారు. అలాగే అంగన్వాడీ సెంటర్ లో ఫుడ్ నీ, సేవలను సధ్విని యోగం చేసుకోవాలన్నారు. తల్లి పాలు,ముర్రు పాల ప్రాముఖ్యత గురించి అంగన్వాడీ టీచర్స్ పాట రూపం లోపాడి వినిపించారు.అనంతరం పిల్లలకి సామూహిక అన్న ప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకట్రావుపేట స్థానిక పాఠశాల హెడ్మాస్టర్ తిరుపతి ఉపాధ్యాయులు మమత,ఉదయ్, ఎఎన్ఎమ్ సరస్వతి, వెంకట్రావుపేట జీపీ అంగన్వాడీ టీచర్స్ సుగుణ, శారద,వసంత,స్వప్న, ప్రతిభ,అలాగే గర్భిణి, బాలింతలు,పిల్లలు లబ్ధిదారుల, తదితరులు పాల్గొన్నారు

# 13,22 తేదీలో యూఐడిఐ(సదరం)క్యాంప్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 02(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/** యూఐడిఐ (సదరం) శిబిరం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆగస్టు 13,22వ తేదీలలో నిర్వహించటం జరుగుతుంది,యూఐడిఐ పోర్టల్ పునరుద్ధరణ మరియు కొత్త దరఖాస్తు కొరకు స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని,యూఐడిఐ పోర్టల్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకున్న తరువాత ఫోన్ కాల్ లేదా మెసేజ్ వచ్చిన వారు మాత్రమే యూఐడిఐ (సదరం) శిబిరం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని జిల్లా వైద్య అధికారులు ప్రకటనలో తెలిపారు,క్యాంప్ కు వచ్చేవారు స్లాట్ బుకింగ్ పేపర్,ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ ఫోటో, మెడికల్ సర్టిఫికెట్, తప్పనిసరి తీసుకురావాలని అన్నారు

# ఢిల్లీ కాంగ్రెస్ లీగల్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వేములవాడ లీగల్ టీం.

## కాన్ఫరెన్స్లో ప్రసంగించిన రాహుల్, మల్లికార్జున కార్గే, రేవంత్ రెడ్డి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ జాతీయ సదస్సులో శనివారం రోజున వేములవాడ లీగల్ సెల్ టీం సభ్యులు ఒద్యారపు వేణు కుమార్, బీమా మహేష్ బాబు, భగవాన్ పాల్గొన్నారు. రాజ్యాంగం పై సవాళ్లు దృక్పదాలు, పరిష్కారలు అనే అంశం పైన ఢిల్లీ విజ్ఞాన భవన్ వేదికగా జరిగిన జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా జాతీయ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య, ప్రముఖ కాంగ్రెస్ నేతలు చిదంబరం, సింగ్వి, డీకే శివకుమార్, అశోక్ గెహ్లాట్, రేణుక చౌదరి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, పలువురు మంత్రులు జాతీయ నాయకులు పాల్గొని ప్రసంగించినట్లు వారి పేర్కొన్నారు

# అభివృద్ధే ధ్యేయంగా ప్రజా సమస్యలపై శ్రద్ధ చూపుతానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు



**సనత్ నగర్ ( ప్రజాబలం ప్రతినిధి నరేష్) ఆగస్టు 2** ఎన్నికల సమయంలో మాత్రమే తాను రాజకీయాలు ఆలోచిస్తానని, ఆ తర్వాత అభివృద్ధి, ప్రజా సమస్యలపై శ్రద్ధ చూపుతానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం అమీర్ పేట డివిజన్ లోని బల్కంపేట లో గల శ్రీ వీర హనుమాన్ వ్యాయామశాలకు ధాతల సహకారంతో 10 లక్షల రూపాయల విలువైన పరికరాలను వ్యాయామశాలకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా నిర్వాహకులకు అందజేసి ప్రారంభించారు. అనంతరం దాతలు గౌతమ్, వెంకట రాజు, శ్రీహరి, సుబ్బరాజు, అనంత రెడ్డి, సుభాష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి తదితరులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనత్ నగర్ నియోజకవర్గం నుండి తన కంటే ముందు ప్రాతినిధ్యం వహించినవారు ఉన్నారని, కానీ 2014 లో తాను వచ్చిన తర్వాతనే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించామని చెప్పారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలను ఒకే విధంగా అభివృద్ధి చేసి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. చేసిన అభివృద్ధి పనులు కండ్ల ముందే కనిపిస్తున్నాయని తెలిపారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని చెప్పారు. అమీర్ పేట లోని కనకదుర్గమ్మ దేవాలయం నుండి ఫతే నగర్ ఫ్లై ఓవర్ వరకు రహదారి ఇరుకుగా ఉండి వాహనదారులు,



ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, తాను వచ్చిన తర్వాత విశాలమైన రోడ్డు, డివైడర్ ల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసిన విషయాన్ని వివరించారు. భక్తులు అందరు అమ్మవారి కళ్యాణాన్ని వీక్షించే విధంగా ఆలయం ముందు ధాతల సహకారంతో భారీ రేకుల షెడ్లను నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. అమ్మవారి కళ్యాణం, రథోత్సవం ను తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఎంతో ఘనంగా, వైభవంగా నిర్వహించామని, గడిచిన రెండు సంవత్సరాల నుండి ఎలా ఉందో చూస్తున్నారు కదా అని పేర్కొన్నారు. ఆలయం వద్ద వివిధ రకాల పూజా సామగ్రి, పూలు, పండ్లు అమ్ముకునే చిరు వ్యాపారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ధాతల సహకారంతో షాపులను నిర్మించి ఉచితంగా కేటాయించగా, కాంగ్రెస్ ప్రభుత్వం వారి నుండి అద్దెలు వసూలు చేయాలని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆలయం కు వచ్చే భక్తుల సౌకర్యార్థం మల్టీ లెవెల్ పార్కింగ్ భవన నిర్మాణం తమ ప్రభుత్వ హయాంలో చేపట్టగా, కాంగ్రెస్ ప్రభుత్వం పనులను కొనసాగించడం లేదని అన్నారు. ఎస్సార్ నగర్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు 80 శాతం కి పైగా పూర్తయ్యాయని, మిగిలిన పనులు పూర్తి చేసే విషయంలో ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఫతే నగర్ ఫ్లై ఓవర్ పై వాహనాల రద్దీ కి తగినట్లుగా విస్తరణ పనుల కోసం కెసిఆర్ ప్రభుత్వం 100 కోట్ల రూపాయలు మంజూరు చేయగా, పనులకు శంఖుస్థాపన కూడా చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఫతే నగర్ ఫ్లై ఓవర్ విస్తరణ పనులను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వస్తున్నానని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతున్నానని చెప్పారు. తాను అడగగానే వ్యాయామశాల కు అండగా నిలిచిన ధాతల కు అభినందనలు తెలిపారు. యువత చెడు వ్యసనాల భారిన పడకుండా తమ ఆరోగ్యపరిరక్షణకుప్రతిరోజూ వ్యాయామం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామశాల నిర్వాహకులు రాజేశ్వర్, భిక్షపతి, అమీర్ పేట, సనత్ నగర్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు హన్మంతరావు, కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు

## మహిళా యోగ పోటీ కార్యక్రమమం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట పట్టణం లో విపంచి కళానిలయం లో జరిగిన మహిళా యోగ పోటీ కార్యక్రమమం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతుకరోనా ప్రజల జీవితాల్లో అనేక మార్పులను తెచ్చింది. మన రోజూవారి దినచర్యలో మార్పు ఉండాలి, ఆరోగ్యం పట్ల క్రమశిక్షణ ఉండాలని కరోనా ప్రపంచానికి నేర్పించింది. అభివృద్ధి అంటే నాలుగు కాలేజీలు, నాలుగు రోడ్లు, నాలుగు స్టేడియంలు కట్టడం కాదు ప్రజల జీవన ప్రమాణాలు మారాలి. ఆరోగ్య సిద్ధిపేటే..అభివృద్ధి సిద్ధిపేట ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే అది అభివృద్ధి ప్రజలు ఆరోగ్యంగా ఉండటం కూడా అభివృద్ధిలో భాగమే. పెద్దలు ఆరోగ్యమే మహా భాగ్యం అన్నారు. లక్షలు ఖర్చుపెట్టి హాస్పిటల్లో నయం చేసుకునే కన్నా స్వీయ క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని కాపాడుకోండి. పిల్లలు ఫిజికల్ గేమ్స్ ఆడటం మానేసారు. ఆన్లైన్ గేమ్స్ మొదలు పెట్టారు. ఇవ్వాళ తల్లులు కూడా పిల్లలకు స్మార్ట్ ఫోన్ ఇవ్వడం పిల్లలకు అన్నం తినిపించడం ఈజీ అయ్యింది కానీ అది మంచిది కాదు.యోగా మనలో మానసిక ఒత్తిడిని దూరం చేస్తుంది యోగా చేయడం ద్వారా మన ఆరోగ్యాన్ని, మన శరీరాన్ని బాగా ఉంచుకోవచ్చు మంచం మీద పడ్డాక ఎంత బాధ పడ్డా ఎం కాదు అందుకే తప్పకుండా అందరూ యోగా చేయడం నేర్చుకోవాలి ప్రతిరోజూ అవుట్ డోర్స్ గేమ్స్ ఆడాలి.జంక్ ఫుడ్ తినవద్దు మితమైన ఆహారం అమితమైన ఆరోగ్యం వాకింగ్ యోగా లాంటివి అవసరం పిల్లలకు చదువుతో పాటు ఆరోగ్యం కూడా అవసరం కాబట్టి గేమ్స్ లాంటివి ఆడించాలి. జీవితంలో ఒడిదొడుకులు నేర్చుకుంటారు యోగా, గేమ్స్ వల్ల ఓటమిని జీర్ణించుకునే శక్తి వస్తుంది ఆన్ లైన్స్ గేమ్స్ ఆడకండి. సిద్ధిపేట ఈరోజు జాతీయ స్థాయిలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉంది ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమైన వారిని అభినందిస్తున్నాను మీకు నా సహకారం ఎల్లపుడూ ఉంటుందిఎందుకంటె ఆరోగ్యం ఉంటె అందరూ బాగుంటారు.

# ఎల్లారెడ్డిపేట అంగన్వాడి కేంద్రం వద్ద వ్యక్తి మృతి.

## మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట, ( ప్రజాబలం ),** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రం వద్ద ఒక వ్యక్తి మృతి చెందాడు. మృతుడు ఒగ్గ మల్లయ్య (60), కుమారుడు దుర్గయ్య ఉపాధి కోసం రోజువారి హమాలీ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. మల్లయ్య ఈనెల 1వ తేదీ ఉదయం 9 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. శనివారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో గ్రామానికి చెందిన రేస్ గణేష్ అనే వ్యక్తి లక్ష్మీనరసింహ వైన్స్ సమీపంలోని అంగన్వాడీ కేంద్రం వద్ద మల్లయ్య అనుమానాస్పదంగా పడుకొని ఉన్నాడని సమాచారం అందించడానికి తెలిపింది. తన చిన్న కొడుకు శివకుమార్ తో కలిసి సంఘటన స్థలానికి వెళ్లిన ఎల్లవ్వ, మల్లయ్య అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడి మృతికి గల కారణాలు తెలియకపోవడంతో పోలీసుల చట్టపరమైన విచారణ చేపట్టాలని ఆమె కోరారు.

ఈ మేరకు మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు

# మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో ఆన్లైన్ డిజిటల్ విద్యకు శ్రీకారం.

## నీట్, ఐఐటి ఫౌండేషన్, జేఈఈ శిక్షణ తరగతులకు ఉచిత ఆన్లైన్ క్లాసులు ప్రారంభం.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాల - కళాశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆన్లైన్ డిజిటల్ విద్యా కార్యక్రమాన్ని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నీట్, మెడిసిన్, ఐఐటీ ఫౌండేషన్, జేఈఈ కోర్సులకు ఉచితంగా శిక్షణ తరగతులు అందించనున్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను స్వయంగా చూసుకుంటూ బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు న్యాణ్యమైన విద్య అందించాలని దృష్టితో అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. జిల్లాలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రత్యేక రూపకల్పనతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారని, మహిళా శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో అన్ని పాఠశాలలకు ఇది విస్తరించబడుతుందని పేర్కొన్నారు. ఆన్లైన్ శిక్షణలో ఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థల విద్యావేత్తలు, శిక్షకులు విద్యార్థులకు బోధన అందించనున్నారు అని తెలిపారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులను భవిష్యత్తు ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ రోజా, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ప్రిన్సిపల్ శ్యామల, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములవాడలో 144 మంది పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ.

## సొంతంటి కలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.

## పట్టణ అభివృద్ధికి 150 కోట్లు.

## వేములవాడ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శనివారం రోజున వేములవాడ పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన ఒక కార్యక్రమంలో 144 మంది అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. వేములవాడ బస్సు డిపో ప్రక్కన ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలంలో ఈ ఇంటి పట్టాలు లబ్ధిదారులకు అందించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించి ఖాళీగా ఉన్న ఇండ్లను ఇప్పుడు పేదలకు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదల కలలు నిజమవుతున్నాయి. కాంగ్రెస్ అంటే పేదల ప్రభుత్వం. గత పది సంవత్సరాల లో పేదలకు ఇల్లు ఇవ్వని పాలకులు, ఇప్పుడు విమర్శలు చేయడం శోచనీయమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 144 ఇండ్ల నిర్మాణానికి మిగిలిన రూపాయలు5.63 కోట్లను విడుదల చేసి పనులు పూర్తి చేస్తుంది అన్నారు. వేములవాడ పట్టణ అభివృద్ధి పై మాట్లాడుతూ రాజన్న ఆలయానికి 150 కోట్లు, అన్నదాన సత్రానికి 35 కోట్లు, భీమన్న ఆలయానికి మూడు కోట్ల మంజూరు చేశామని చెప్పారు. మూల వాగు పై మూడవ వంతన నిర్మాణానికి డబ్బులు మంజూరు అయ్యాయని తెలిపారు. వేములవాడ పట్టణంలో 2000 మందికి ఇంకా ఇండ్లు అవసరమయ్యే పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అందరికీ ఇండ్లు కల్పించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళల కోసం ఉచిత బస్సు సేవలు, 500 రూపాయలకు ఉచిత గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. మీ ఆశీర్వాదాలు గెలిచిన నేను మీ బిడ్డగా ముందుకు వెళ్తా, మీ సమస్యలు చెప్తే పరిష్కారానికి సహాయపడతా అని ప్రజలకు విన్నవించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, గృహ నిర్మాణ శాఖ అధికారులు, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు న్యాత నవీన్, మాజీ కౌన్సిలర్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కోతులు బాబోయ్ కోతులు.

## ఇల్లంతకుంట మండలంలో కోతులతో ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలు.




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాలలో కోతుల బెడద విపరీతంగా పెరిగింది. గుట్టలు పోయి, అడవి పోయి, కోతులు ఇండ్లలోకి చొరబడి తినే ఆహార పదార్థాలతో పాటు, బియ్యం, వంటి వస్తువులను తింటూ, తినగా మిగిలిన వస్తువులను ఇల్లంతా చిందరవందరగా సామాన్లను పడేస్తూ, కరెంటు వైర్లు, డిష్ వైర్లపై ఆటలాడుతూ వైర్లను తెంపివేయడం వల్ల గ్రామాలలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రేపాక గ్రామంలోని ఇంటి పైకప్పు నుంచి మట్టి గునలను, రేకులను తీసివేసి ఇంట్లోకి చొరబడి ఇంట్లోని వస్తువులను పనికిరాకుండా చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ, మరియు మండల పరిషత్ అధికారులు కోతుల బెడద పై దృష్టి సారించి, కోతుల వల్ల ప్రజలకు రక్షణ కల్పించాలని ఇల్లంతకుంట మండల ప్రజలు వేడుకుంటున్నారు





# కోనరావుపేటలో బ్రిడ్జి పనులు ప్రారంభం.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, కోనరావుపేట, ( ప్రజాబలం ),** కొనరావుపేట మండల కేంద్రంలోకి వెళ్లే దారిలో ఉన్న కల్వర్టుపై శనివారం రోజున బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో ఇట్టి బ్రిడ్జి పనులు ప్రారంభం కావడంతో కొనరావుపేట గ్రామస్తులతోపాటు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కోనరావుపేట మండల కేంద్రానికి వచ్చే ప్రజలు, వాహనదారులు బ్రిడ్జి పనులు ప్రారంభం కావడంతో ఇట్టి రోడ్డును మూసి వేయడం జరిగినందున, నిమ్మపెల్లి వెళ్లే దారివైపు నుండి కోనరావుపేట మండల కేంద్రానికి చేరుకోవాల్సిందిగా అధికారం తెలిపారు.

గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఈ బ్రిడ్జి పనులు పూర్తయ్యాక ప్రజలకు శాశ్వత రవాణా సౌకర్యం కలగని ఉందని అధికారులు పేర్కొన్నారు

# బోయిన్పల్లి మండల గ్రామాలలో ని అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు.

## వేములవాడ సిడిపిఓ సౌందర్య ఆదేశాల మేరకు వారోత్సవాలు.







**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం బూరుగుపల్లి, స్తంభంపల్లి, నర్సింగాపూర్ గ్రామాలలో ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య ఆదేశాల మేరకు సూపర్వైజర్ నిర్మల ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్ల పర్యవేక్షణలో జరిగిన తల్లిపాల వారోత్సవలను కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

తల్లులు పాలిచ్చే స్త్రీలు మరియు యుక్త వయసు బాలికలకు తల్లిపాల ప్రాముఖ్యతను చెప్పడం కొలెస్ట్రామ్ మొదటి పాలు యొక్క వివరణ మరియు దానిలో విటమిన్లు ( ఏ డి ఈ కే ) మరియు రోగ నిరోధక శక్తి కోసం ప్రతి రోదకాల సమృద్ధిగా ఉంటుంది. శిశువులకు మొదటి ఆరు నెలలు నీరు లేదా ఇతర ద్రవాలు ఇవ్వకుండా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచన. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు శ్రీకాంత్, శేఖర్, ఏఎన్ఎం శ్యామల, వరలక్ష్మి, పుష్పలత, రాజేశ్వరి, శంకరమ్మ, విజయ, నీలమ్మ, ఆశా వర్కర్స్ భారతి, తల్లులు, గర్భిణీ స్త్రీలు వారి భర్తలు మరియు అత్తమామలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# ఫీల్డ్ అసిస్టెంట్లకు తీపి కబురు.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** ప్రజా పాలన ప్రజల ప్రభుత్వంలో ప్రజలతో మమేకమైన ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల జీవితాలలో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపుతున్నందున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కలకు మరియు తెలంగాణ రాష్ట్ర మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నామని తెలంగాణ రాష్ట్ర ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధ్యక్షులు మంద రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తెచ్చిన సర్కిల్ నెంబర్ 4779 ను పూర్తిగా రద్దు చేసి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, విధి నిర్వహణలో చనిపోయిన ఫీల్డ్ అసిస్టెంట్లకు పది లక్షల ఎక్స్ గ్రేషియా ఇచ్చుట మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరు నమోదు చేయుటకు కొత్త సెల్ ఫోన్, లేదా ట్యాబు, ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు పెంచడం మరియు పిక్స్ టెన్యూర్ ఎంప్లాయ్ గా చేసి పే స్కేల్ వర్తింప చేయటం వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూసిన డాక్టర్ జి. సంజీవరెడ్డి, ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు మరియు ఆర్ది చంద్రశేఖర్, ఎర్రగాన్ నాగన్న గౌడ్ లకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు

# మహిళలకు ప్రత్యేకంగా జిమ్ ఏర్పాటుకు స్థల పరిశీలన ముస్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 2**నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి ఆరోగ్యమే మహా భాగ్యం అన్న స్థాయిలో జమ్మికుంట మున్సిపాలిటీ ముందడుగు వేస్తున్నది. అందులో భాగంగానే 100 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల పక్కన మహిళలకు ప్రత్యేక జిమ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అయిదు జిమ్ములను మరమత్తులకు, మరియు మహిళలకు ప్రత్యేక జిమ్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, వారు ఆమోదించినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని, వాకర్స్ కు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అయిదు జిమ్ములకు టెండర్లు పిలిచి, వాటి పనులు ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపల్ %ణతీ దీ% రమేష్, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈలు నరేష్, వికాస్,ఈ ఈ శ్రీకాంత్ లతో పాటు పాల్గొన్నారు.



## పెన్నా నదిలో ఈతకు వెళ్లి మేకల సురేష్ అనే యువకుడు మృతి

నెల్లూరు స్నేహితులతో సరదాగా ఈతకు వెళ్లి ఓ యువకుడు గల్లంతైన సంఘటన కోవూరు మండలం పోతిరెడ్డి పాలెం గ్రామ సమీపంలో పెన్నా నదిలో చోటుచేసుకుంది.. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి.. ఏడు మంది స్నేహితులతో కలిసి శుక్రవారం పోతిరెడ్డి పాలెం సమీపంలో పల్లిపాలెం వద్ద పెన్నా నదిలో సరదాగా ఈతకు వెళ్లారు. ఈతకు వెళ్లిన యువకులలో ఒక యువకుడు గల్లంతయ్యాడు.. స్థానికులు గాలించిన ఎంతటి దొరకపోవడంతో.... శనివారం తెల్లవారుజామున డోన్ కెమెరాల ద్వారా గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని గుర్తించారు.. మృతి చెందిన యువకుడు పోతిరెడ్డి పాలెం ఐ టిడిపి గ్రామ అధ్యక్షుడు మేకల సురేష్ (25)గా పోలీసులు గుర్తించారు.. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోవూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

# నైతిక విలువలు లేని మనుషులు మాట్లాడటం సిగ్గు సిగ్గు...

పాదయాత్ర అట్టర్ ప్లాప్.
ఫోటోలకు ఫోజులు తప్ప చేసింది ఏమీ లేదు.
తెలంగాణ సాగునీటి రంగంపై కాంగ్రెస్ పార్టీకి తెలిసింది గాడిద గుడ్డు.
పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి పాదయాత్ర చేసి చిప్ దొబ్బినట్టుంది.
అజ్ఞానంలో రేవంత్ రెడ్డితో పోటీ పడుతున్నాడు.
బిఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి**/జనహిత పాదయాత్ర సభలో మాజీ మంత్రి హరీశ్ రావు పై టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన బిఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్,సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడిన ఎమ్మెల్యే గత బిఆర్ఎస్ పాలనలో హరీష్ రావు చేసిన అభివృద్ధి పనులు ప్రజలు ముందు ఉన్నాయి దానికి నిదర్శనమే గత అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ్డి ప్రజలు ఇచ్చిన తీర్పు.హరీష్ రావుని అనే నైతిక విలువలు లేని మనుషులు మాట్లాడం సిగ్గుచేటు,హరీష్ రావు విలువలతో కూడిన రాజకీయాలు చేస్తారు తప్ప మీ లాగా చిల్లర రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని చూడరు,బనకచర్ల ప్రాజెక్ట్ ఇంకా మొదలువ్వక ముందే నిర్మాణం పూర్తయినట్టు బహిరంగంగా మాట్లాడడం సిగ్గుచేటు,తెలంగాణ సాగునీటి రంగంపై కాంగ్రెస్ పార్టీకి తెలిసింది గాడిద గుడ్డు,బనకచర్ల నిర్మాణానికి రేవంత్ రెడ్డి మార్గం సుగమం చేస్తుంది నిజం కాదా? బనకచర్లపై మీరు మొద్దు నిద్ర వీడేలా చేసింది హరీష్ రావు కాదా? బనకచర్లతో గోదావరి నీటి విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని చెప్పింది బీఆర్ఎస్ నాయకులు కాదా? మీ ముఖ్యమంత్రి తన గురువు చంద్రబాబు మెప్పు కోసం ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకరించడం రాష్ట్ర అవసరాలను ఫనంగ పెట్టడం కాదా? బనకచర్ల కోసమే మేడిగడ్డకి రిపేర్లు చేయకుండా నీళ్లు వదిలింది వాస్తవం కాదా? మీ రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ నీటి వాటాను ఆంధ్రప్రదేశ్ కి తాకట్టు పెట్టడం సిగ్గుచేటు మీకు చిత్తశుద్ధి ఉంటే మేడిగడ్డకు వెంటనే మరమ్మత్తులు చేయండి అదీ చేతకాకపోతే కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లు స్టార్ట్ చేసి రైతులకు నీళ్ళివ్వండి మీరు చేస్తున్న దొంగ పాదయాత్రలను ప్రజలు నమ్మడం లేదని, ఎక్కడ వెళ్లినా వ్యతిరేకత,అవమానాలు ఎదురవుతుండడంతో మతి భ్రమించి మాట్లాడుతున్నారని అర్ధమైంది,సంగారెడ్డిలో మీ నాయకుల మధ్య సమన్వయం లేక పాదయాత్ర అట్టర్ ప్లాప్ అయ్యింది,ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప మీరు చేసింది ఏమీ లేదు పాదయాత్రలు చేసే ముందు మీరు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలు ఎప్పుడు చేస్తారో చెప్పండి రెండేళ్లు గడుస్తున్నా ఏ ఒక్క హామీ అమలు చేయలేదు,మహిళలకు 2500 ఇస్తామని మోసం, ఆసరా పెన్షన్లు 4 వేలు చేస్తామని మోసం, దివ్యాంగులకు 6000 ఇస్తామని మోసం, రైతుబంధు 15000 ఇస్తామని మోసం, పూర్తి రుణమాఫీ చేస్తామని మోసం, రైతు బీమా ప్రీమియం కట్టకుండా మోసం, సన్న వడ్లకు బోనస్ అని చెప్పి మోసం చేసి ఇప్పుడు ఏ మొఖం పెట్టుకుని పాదయాత్ర చేస్తున్నారు మహేష్ కుమార్ గౌడ్ తులం బంగారం ఇస్తున్నారని చెప్పుకోవడానికి పాదయాత్ర చేస్తున్నారా? అధికార పార్టీ పాదయాత్ర చేసినట్లు చరిత్రలో లేదు ప్రజల్లో మీకున్న వ్యతిరేకతను గ్రహించే ఈ పాదయాత్ర చేపట్టినట్టు తెలుస్తుంది,కామారెడ్డి డిక్లరేషన్ సంగతేంది మీరు బీసీలకు చేస్తున్న మోసాన్ని చరిత్ర క్షమించదు,బనకచర్ల నిర్మాణం కోసం టీడీపీకి సహకరించాలనుకుంటే ఊరుకునేది లేదు,బనకచర్ల కి వ్యతిరేకంగా,తెలంగాణ నీటి హక్కుల కోసం పోరాడేది కేవలం బిఆర్ఎస్ పార్టీనే. బనకచర్లను అడ్డుకొని తీరుతం,తెలంగాణ ప్రజల ప్రయోజనాలు ఆకాంక్షలను గౌరవించే పార్టీ బిఆర్ఎస్ మాత్రమే.కృష్ణ, గోదావరి నదుల్లో తెలంగాణ హక్కులను కాపాడింది కేసీఆర్, రాష్ట్రానికి శ్రీరామరక్ష కేసీఆర్ అని అన్నారు.

# యూత్ వర్క్ షాప్ ఆన్ ఫ్లాగ్ షిప్ స్కీమ్స్




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 2:** ఉప్పల్ జిహెచ్ఎంసి సర్కిల్ ఆఫీస్ నందు "మేరా యువభారత్" రంగారెడ్డి జిల్లా విభాగం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య పథకాలపై వర్క్ షాప్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వేణుగోపాల్ సెట్వీన్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ డిగ్రీ చదువుతున్న విద్యార్థులు, మరియు పూర్తి చేసినటువంటి విద్యార్థులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు చేపడుతున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సుచించారు. సెట్వీన్ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలను వివరిస్తూ తద్వారా వారికి కావలసిన ఉపాధి అవకాశాలను సులభంగా పొందవచ్చునని, అదేవిధంగా యువతకు ఉపయోగపడే వివిధ రకాల పథకాలను గురించి వివరించారు, జిల్లా యువజన అధికారి టి. ఐజయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వివిధ ముఖ్య పథకాలను మరియు వాటి యొక్క ఉపయోగాలను యువతకు వివరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధికారులు డిఆర్డిఎ దపియం ఆనంద్. సెర్పు ద్వారా యువత కిషోర సంఘాలను ఏర్పాటు చేసుకోవలని సుచించారు. ఎల్డిఎం శివ ప్రసాద్ ఎంఎస్ఎంఇ ల గురించి, మరియు పై చదువులు, ఉద్యోగం, స్వయంఉపాదుల అవగాహనా విషయాన్ని వివరించారు. ఎం మాధురి డిఐసి ద్వారా జరుగుతున్న




కార్యక్రమాలు వివరించారు. రమేష్ కేంద్ర ప్రభుత్వ పథకాలపై యువతకి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెడికల్ సూపర్వైజర్ వెంకట రావు. అక్షయ్ డిఐసి. దివాకర్ డిఆర్డిఏ. ఉప్పల్, ఘట్కేసర్. మల్కాజిగిరి. వివిధ కళాశాలల విద్యార్థులు. యువకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు విశ్వనాథ్ కుమార్, మరియు మై భారత్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు

# లోతట్టు ప్రాంతాలు నీట మునగకుండా పలు చర్యలు

## మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్.



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 2** మ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో గల లోతట్టు ప్రాంతాలు హౌసింగ్ బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ, కృష్ణ కాలనీ లాంటి పలు కాలనీలలో నీటి ఉధృతి పెరిగినప్పుడు ఏర్పడ్డ చెత్తను 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శనివారం ముందస్తుగా చెత్తను తొలగించినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ జమ్మికుంట - ఆబాదీ జమ్మికుంట పోయే మార్గంలో గల రోడ్ డ్యాము మత్తడి కాల్వ ను చెట్ల పొదలు తొలిగించి శుభ్రం చేయడం జరిగినది. గతంలో ఏర్పడ్డ చెత్త వల్ల లోతట్టు ప్రాంతాలకు అధిక వర్షం వచ్చినప్పుడు చాలా ఇండ్లు నీట మునుగుతున్నాయని ఆయన అన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని అందులోని చెత్తను తొలగించే పనులు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో నీరు చేరకుండా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ ఈ లు నరేష్ , వికాస్ ,ఈ ఈ శ్రీకాంత్ , సానిటరీ ఇనస్పెక్టర్ సదానందం , ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇమాంపూర్ లో నూతన సీసీ కెమెరాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ




**తూప్రాన్ ఆగస్టు -02:** -తూప్రాన్ మండలం ఇమాంపూర్ లో ఏర్పాటు చేసిన సీసీ కమాండ్ కంట్రోల్ కెమరాలను జిల్లా ఎస్పీ శ్రీనివాస రావ్ మరియు అడిషనల్ ఎస్పీ మహేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక్కొక్క సీసీ కెమరా వంద మంది పోలీసులతో సమానం అని సీసీ కెమెరాల ప్రాధాన్యత గూర్చి వివరించారు. ఇమాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల అమరికలు చాలా అద్భుతంగా ఉన్నాయని ఇంత చక్కగా సీసీలను తీర్చిదిద్దిన తూప్రాన్ డీఎస్పీ,సీఐ,ఎస్ఐ,మున్సిపల్ కమిషనర్ లను జిల్లా ఎస్పీ ప్రశంసించారు. మండలంలోని ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు కలసికట్టుగా వారి సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీని ఆహ్వానించి వారి చేతుల మీదుగా ప్రారంభించారు. వారు ఈ సమావేశం మాట్లాడుతూ ఈమధ్య కాలంలో చాలా మట్టుకు క్రైమ్ పెరిగిపోవడం జరిగింది. దీనికీ అనుకూలంగా సీసీ లు ఉపయోగపడతాయని అర్ధరాత్రుల్లో అపరిచిత వ్యక్తులు ఏ ప్రాంతములో తిరిగిన సీసీలో రికార్డు అవుతాయని దీని బట్టి చౌరికి పాల్పడిన వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం సులువుగా ఉంటుదని ఎస్పీ తెలిపారు. ఇందులో అడిషనల్ ఎస్పీ మహేందర్ డీఎస్పీ నరేందర్ గౌడ్,సిఐ రంగా కృష్ణ,ఎస్ఐ శివానందం నాయకులు సత్యనారాయణ గౌడ్, రమేష్, నవీన్ గౌడ్, యదగిరి,మన్నె యాదగిరి, స్వామి,సత్యనారాయణ,పాండు ఎ. రాములు,స్వామి గౌడ్,జనార్దన్,శివ గౌడ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.




# ఆపరేషన్ సిందూర్ విజయాన్ని సిందూరం కోల్పోయిన మహిళలకు అంకితమిస్తున్నా

## ఆపరేషన్ సిందూరం ద్వారా పహల్గాం దాడికి ప్రతికారం తీర్చుకున్నాం

## దృఢ సంకల్పానికి పిఎం కిసాన్ సమ్మాన్ నిధే నిదర్శనం: మోడీ



వారణాసి ఆగష్టు 2 : ఉగ్రదాడిలో మహిళలు తమ సిందూరం కోల్పోయారని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. ఆపరేషన్ సిందూరం ద్వారా పహల్గాం దాడికి ప్రతికారం తీర్చుకున్నామని అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, ఆపరేషన్ సిందూర్ విజయాన్ని సిందూరం కోల్పోయిన మహిళలకు అంకితమిస్తున్నానని అన్నారు. వారణాసిలో పర్యటించిన మోడీ రూ. 2200 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. 20వ విడత రూ.20 వేల కోట్లు పిఎం కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల చేశారు. ఈ సందర్భంగా పిఎం మోడీ ప్రసంగించారు. దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతులకు పిఎం కిసాన్ లబ్ధి చేకూరిందన్నారు. మహదేవ్ ఆశీర్వాదం వల్లే ఇదంతా సాధ్యమైందని కొనియాడారు.అసత్యాలతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ నేతలు పక్కదారి పట్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు. తమ పథకాలతో రైతులకు అత్యంత ప్రయోజనం చేకూరుస్తున్నామని, రైతుల కోసం రూ. 21 వేల కోట్లు నిధులు విడుదల చేశామని చెప్పారు. రైతులను ఆదుకునేలా ఎన్డీయే ప్రభుత్వం అనేక పథకాలు తీసుకొచ్చిందని, రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వాలు రైతులకు ఎన్నో హామీలు ఇచ్చి ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. తాము రైతులకు ఏ హామీలైతే ఇచ్చామో.. అంతకంటే ఎక్కువే ఇస్తున్నామని మోడీ పేర్కొన్నారు.ప్రభుత్వ దృఢ సంకల్పానికి పిఎం కిసాన్ సమ్మాన్ నిధే నిదర్శనం అని ప్రశంసించారు. సమాజ్ వాదీ పార్టీ, కాంగ్రెస్ నేతలు చేసే అసత్య ప్రచారాలు నమ్మొద్దు అని సూచించారు. ఎన్డీయే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని చూసి ఓర్వలేక దుష్ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటి వరకు ఆపకుండా రైతుల ఖాతాల్లో పిఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రూ. 3.75 లక్షల కోట్లు జమ చేశామన్నారు. ఒక్క కాశీలోని రైతుల ఖాతాల్లో రూ. 900 కోట్లు నిధులు విడుదల చేశామని మోడీ స్పష్టం చేశారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com